

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 270, పేజీలు : 12 వెల : 6.50


**కేరళలో పేలుళ్లు.. ఒకరి మృతి, హై అలర్ట్** 5లో

**31న 'మేరా యువభారత్': మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ**



ఆదివారం రాత్రి విజయనగరం జిల్లా కంటకాపల్లి సమీపంలో జరిగిన రైలు ప్రమాదం దృశ్యం

# రైలును ఢీకొన్న రైలు

## ప్రమాదంలో 8 మంది మృతి!

### విజయనగరం జిల్లా కంటికాపల్లి వద్ద దుర్ఘటన

### 40 మందికిపైగా తీవ్ర గాయాలు

### మృతుల సంఖ్య పెరిగే అవకాశం

### విద్యుత్ వైర్లు తెగిపోవడంతో అంధకారం

### సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

**విశాఖసిటీ, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కోరమండల్ రైలు ఘటన మరవకముందే మళ్లీ విజయనగరం జిల్లాలో మరో రైలు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అలమండకు కంటికాపల్లి మధ్యలో రెండు రైళ్లు ఢీ కొన్నాయి. (08504) విశాఖపట్నం- రాయగడ ప్యాసింజర్ సిగ్నల్ కోసం ఆగింది. అదే ట్రాక్‌లో వెనుక నుండి మారో పాసింజర్ రైలు (08532) పలాస నుండి విశాఖపట్నం వస్తూ రాయగడ పాసింజర్‌కు ఢీకొట్టింది. దీంతో చివరి మూడు రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రయాణికులు భయాందోళనకు గురైయ్యారు ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంకా ఎంతమందికి గాయాలు అయ్యాయి, ఎంత మంది మృతి చెందారో అనేది తెలియాల్సి ఉంది. చీకటి కారణంగా సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ఆప్రాంతమంతా చీకటి అలుముకుంది. ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నామని వాల్తేరు డీఆర్ఎం తెలిపారు. ఘటనా స్థలానికి రైల్వే సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక ≫2



## చంద్రబాబు హయాం నిర్మాణాల్లో భారీగా అవినీతి

### చేసిన నేరాలకే జైలుపాలయ్యారు..

### వ్యవస్థలో పారదర్శకత తెచ్చేలా వైఎస్సార్సీ 53 నెలల పాలన: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఒక నిర్దిష్టమైన విధానంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అమరావతిలో చంద్రబాబు హయంలో జరిగిన, నిర్మాణాల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. సిఎం జగన్ తరచు కార్యకర్తలను కార్యోన్మఖులుగా చేసేదిశలో క్షేత్రస్ధాయి నుంచి వారితో మార్గదర్శనం చేస్తున్నారు. వారికి పార్టీ స్టాండ్ ప్రజా సంక్షేమమేననే విషయాన్ని వివరిస్తున్నారు, వ్యవస్థలపై తమకు అత్యంత గౌరవం ఉందన్నారు. అటువంటి లక్షణం చంద్రబాబుకు ఉందనే విమర్శలున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు అక్రమాలకు పాల్పడినందునే జైలు పాలయ్యారన్నారు. ఆయనను ఓ గొప్ప నిజాయితీ పరుడని చిత్రీకరించేందుకు టిడిపి, జనసేన వారి అనుకూల పక్షాలు చేస్తున్న ప్రయత్నాలు ఆశ్చర్యం కలిగిస్తున్నట్లు సిఎం జగన్ వ్యాఖ్యానించారు. వ్యవస్దలను మేనేజ్‌చేస్తున్నారంటూ వ్యాఖ్యానించడం చిత్రంగా ఉందనానరు. ప్రజల సంక్షేమం తమ ప్రభుత్వం ఉందన్నారు. రాజకీయమే కీలకమని తమ ప్రభుత్వం భావించలేదన్నారు. రాజకీయాల కతీతంగా అందరికి సంక్షేమంఅందాలని ప్రభుత్వం ఆశించిందన్నారు. సుమారు 32లక్షలమందికి ఉచితంగా నివేశన స్థలాలు, వారికి రెండు దశలో ఇళ్ల నిర్మాణం చేసామన్నారు. ఈ సంవత్సరాంతానికి సుమారు ఆరు లక్షల మందికి ఇళ్ల నిర్మించి ఇస్తున్నామన్నారు ఇతర ఇళ్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయన్నారు.

ఏ నెల్లో ఏ సంక్షేమ కార్యక్రమం నిర్వహిస్తామో అవి ముందుగానే వెల్ఫేర్ క్యాలెండరు ద్వారా వెల్లడిస్తామన్నారు, రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో ఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు. ఈ పథకంకింద 18.77లక్షలమంది విద్యార్థులకు రూ.3,366 కోట్లు పంపిణీ చేసామన్నారు.

కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు లక్ష్యంలో భాగంగా అయిదు కళాశాలలు ≫2

## ఓటర్ల ముసాయిదా జాబితాపై దృష్టి

### ఎన్నికల పూర్వరంగ కసరత్తులో వైఎస్సార్సీ

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల పూర్వరంగ కసరత్తులో అధికార కాంగ్రెస్ వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. పొంతలేని ఫిర్యాదులతో, సాంకేతిక పొరపాట్లుకు బాధ్యులను చేస్తూ ముసాయిదా జాబితాలో ఓట్లు తొలిగించాలన్న విపక్షాలకు దీటుగా వైఎస్సార్సీ ప్రతిఘటన ఇవ్వనున్నది. ఆ దిశలో వైకాంగ్రెస్ పార్టీ అదికార పార్టీ కార్యకర్తల, నాయకుల చర్యలకు ప్రతి స్పందించి, ఓట్లు తొలిగింపును అడ్డుకునేందుకు సాంకేతికపరమై ఆధారాలతో చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం 4కోట్ల 2 లక్షల 21 వేల 450 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయన విడుదల చేశారు. ఇందుకు స్పందించి ముసాయిదా ఓటర్ల జాబితా అంశాలను ప్రస్తావించారు. అభ్యంతరాలు, మార్పులు, చేర్పుల కోసంఓటర్ల జాబితాపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తుందని, ఓటర్ల జాబితా అంశాలపై ప్రత్యేకంగా నియోజక వర్గానికి ఒక ఇంఛార్జిని నియామకం చేసేందుకు యోచిస్తోందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. అయితే ఈ నెల 31న వైఎస్సార్సీ ప్రత్యేకంగా వర్క్‌షాపును నిర్వహిస్తోంది. 175 నియోజక వర్గాల నుండి పార్టీ ఇన్‌ఛార్జిలు హాజరుకానున్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో వర్క్‌షాపుజరుగనుంది. ≫2

## చంద్రబాబు బయటకు రాగానే

# వైఎస్సార్సీకి సమాధి కడతాం

### 50 రోజులు దాటినా, 50 పైసల అవినీతినైనా నిరూపించలేక పోయారు

### 'నిజం గెలవాలి- కళ్లు తెరిపిద్దాం'లో అచ్చెన్నాయుడు



ఆదివారం రాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో కళ్లకు గంతలు కట్టుకుని కళ్లుతెరిపిద్దాం- నిజం గెలవాలి' అంటూ నినాదాలుచేస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ శ్రేణులు

**అమరావతి, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నిజం గెలవాలి- కళ్లు తెరిపిద్దాం అంటూ టిడిపి నాయకులు ఆదివారం రాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో నినాదాలు చేశారు.. టిడిపి పిలుపు మేరకు జగనాసురుడి కళ్లు తెరిపిద్దాం- నిజం గెలవాలి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పార్టీశ్రేణులు ప్రదర్శన చేసి నినాదాలుచేశారు. టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అచ్చెనాయుడు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థపై టిడిపికి నమ్మకం ఉందని, కడిగిన ముత్యంలా చంద్రబాబుకు న్యాయం జరిగి త్వరలోనే జైలు నుంచి బయటకు వస్తారని అన్నారు. ఏరోజున అయితే చంద్రబాబు బయటకు వస్తారో ఆరోజే వైఎస్సార్సీకి, ఈ ప్రభుత్వానికి సమాధి కట్టటం ఖాయమని అన్నారు.

తమ నాయకుడు చంద్రబాబు నాయుడుపై ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసు పెట్టి రాజమండ్రి జైలులో పెట్టిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దేశ చరిత్రను ఒకసారి గమనిస్తే, రాజకీయాల్లో ఎంతోమంది నాయకులు అవినీతి కేసుల్లో అరెస్టయ్యారని, ఏ నాయకుడు అయినా సరే అవినీతి కేసులో అరెస్టయితే ఆయన చేసిన అవినీతి అంతా బయపటడుతుందన్నారు. కానీ తొలిసారిగా చంద్రబాబుపై అక్రమంగా కేసుపెట్టి అరెస్టు చేస్తే, ఈ 51 రోజుల నుంచి ఆయన చేసినటువంటి అభివృద్ధి బయటపడిందన్నారు. ఆయన చేసిన సంక్షేమం బయటపడిందన్నారు. చంద్రబాబుపై ఉన్నటువంటిప్రేమ తెలుగు ≫2

## బిసి సంక్షేమానికి సర్కార్ చర్యలు

### సమగ్ర వివరాలను వెల్లడించిన సమాచార శాఖ

**విజయవాడ,అక్టోబరు29,ప్రభావార్తప్రతినిధి:** బిసి సంక్షేమానికి సిఎం జగన్ విప్లవాత్మక చర్యలు తీసుకున్నారు. పరిపాలనల సామాజిక సమతుల్యత కీలకంగా సిఎం బీసీలు. ఆ వృత్తి నిపుణుల సంక్షేమం చర్యలు తీసుకుంటూ. వారి కనీస ఆదాయ పరిమితి పెంచారు. వృత్తి నిపుణతలున్నా బిసి వర్గాలు అయిదేళ్ల లక్ష్యంగా వార్షిక ఆదాయాన్ని అందిస్తున్నారు. మార్పు కన్పిస్తే అది మన జగనన్న ప్రభుత్వం అనే స్దిరాభిప్రాయం కల్పిస్తున్నారు. "అన్న ఉండగా "మన సంక్షేమానికి డోకా లేదనే నమ్మకం కలిగించారు. ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ విడుదల చేసిన వివరాలను అనుసరించి 53 నెలల సిఎం జగన్ పాలనలో బిసి సంక్షేమానికి 1,62,357.86కోట్లు ఖర్చు చేసారు. సిఎం జగన్ ఆయా సందర్భాల్లో మన స్వేచ్ఛాను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్దలు నడుచుకోవాలన్నారు.. దేవాలయాల బోర్డుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో, నామినేటెడ్ కాంట్రాక్టుల్లో అని కులాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారుకాబట్టి వారికి ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి ఔట్ సోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింపచేయకుండా, అందులోను ఈ ఉద్యోగాలు పదవులన్నింటిలోను మహిళలకు సగం వాటా ఇవ్వకుండా, అభివృద్ధి ఫలాలను అందరికి అభివృద్ధి ఫలాలను అందరికి పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా, సామ్యవాదం ఏలా సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ ప్రశ్నించారు. సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేసి, రాజ్యాంగంలోని మొదటి పేజికే అర్ధం లేకుండా, మనం ఏ సమాజాన్ని నిర్మిస్తున్నట్లు అంటూ ముఖ్యమంత్రి ఉద్వేగంతో మాట్లాడారు. అందుకే మనం అభివృద్దిని కార్యచరణలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటి, ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 62శాతం ఉన్న రైతాంగానికి, 50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్ధిక విప్లవాలు రాకపోయినా మంచిమార్పులు ≫2

## చంద్రబాబు విడుదలకోసం

# హైదరాబాద్‌లో మహాప్రదర్శన

### నినాదాలతో మార్మోగిన గచ్చిబౌలి స్టేడియం



ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న ఐటి ఉద్యోగులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 29 ప్రభాతవార్త:** జై సిబిఎన్ అంటూ ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియం మారుమ్రోగింది. చంద్రబాబునాయుడుకు మద్దతుగా, హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ సిబిఎన్ గ్రాటిట్యూడ్ పేరిట గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడు అభిమానులు, ఐటి ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐ యామ్ విత్ సిబిఎన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాక్‌బ్యాండ్ మ్యూజిక్ సంగీత విభావరి ఆలరించింది. అంతకు ముందు ఐయామ్ విత్ సిబిఎన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తు గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియం ట్రాక్ మీద మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. హైటెక్‌సిటీ సైబర్ టవర్స్ నిర్మాణంచేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఐటిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్యక్రమానికి పార్లమెంటు సభ్యుడు రఘురామ కృష్ణంరాజు, మాజీ ఎంపి, నటుడు మురళీ మోహన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, మాజీ ఇంటలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, సినీ నిర్మాత బండ్ల గణేష్, టిడిపి నాయకులు మహాసేన రాజేష్, నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, కుమార్తె తేజస్విని, బాలకృష్ణ కుటుంబ సభ్యులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులు విజన్ 2020తో హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టినందుకు కృతజ్ఞత తెలు ≫2



## 900 మట్టికలశాలతో ఢిల్లీకి ప్రత్యేక రైలు

### 'అమృతవనం'కోసం ప్రతి ఇంటినుంచి మట్టి సేకరణ


### జెండాఊపి రైలును ప్రారంభించిన పురందేశ్వరి

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో అగ్రదేశాల సరసన భారత్‌ను ఉంచిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకి దక్కుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యానించారు. భారతీయ జనతపార్టీ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిర్మాణాత్మక పోరాటాన్ని కొనసాగిస్తోందన్నారు. ఢిల్లీలో నిర్మాణం చేపట్టబోయే అమృతవనంలో భాగస్వామ్యం అయ్యేలా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి మట్టిని సేకరించారు. ఇందుకు సంబంధించిన 900 మట్టి కలశాలను ఇవాళ ప్రత్యేక రైలులో విజయవాడ నుంచి ఢిల్లీకి పంపారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక రైలును పురందేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగ అమృతవనంలో ప్రజలు భాగస్వామ్యం అవుతుండటం సంతోషంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు విద్యా, ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో నరేంద్ర మోడీ కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి బలీయంగానే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తుల విషయంలో తమ జాతీయ నాయకత్వం నిర్ణయాన్ని అనుసరిస్తోందన్నారు.

చంద్రబాబునే కాదు, ఏ నాయకుడినైనా ఆధారాలు, నోటీసులు లేకుండా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఇదే అంశాన్ని తాము చంద్రబాబు విషయంలో ప్రశ్నించామన్నారు. తమ పార్టీ విధానాలపై వైకాంగ్రెస్‌పార్టీ నేతల విమర్శలు వారి విజ్ఞతకు సంబంధించినవన్నారు, ఆ పార్టీ తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. అంతకు ముందు రైల్వే స్టేషన్ వరకు అమృతవనం మట్టి కలశాలను శోభాయాత్రగా తీసుకుని వచ్చారు.

## తిరుమల నడకమార్గంలో మళ్లీ చిరుత, ఎలుగుబంటి!

### నిరంతరాయంగా భద్రతా సిబ్బంది గస్తీ



**తిరుమల, అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండకు భక్తులు ఎంతో విశ్వాసంతో, భక్తితో ఏడుకొండలవాడా గోవిందా.. గోవింద అనే నామంతో కాలినడకన వస్తున్న వారికి ఇప్పుడు ఒకే ఒక చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో ఆందోళన మొదలైంది. గత నెలరోజులుగా వీటి అలజడి లేని శేషాచలం అటవీప్రాంతంలో కాలినడక మార్గంలో మళ్లీ మూడురోజుల క్రిందట చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో టిటిడి, అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయి రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురం వద్ద నుండి ≫2



ఆత్మీయ కలయికలో మాట్లాడుతున్న నేతలు

## టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయం

### రెండు పార్టీల 'ఆత్మీయ కలయిక'లో నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అందించేందుకే టిడిపి జనసేన కలయిక జరిగిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్‌లు అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టిడిపి జనసేన పార్టీల ఆత్మీయకలయిక కాకినాడలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నుండి శివ శంకర్, ముత్తా శశిధర్, బత్తుల బలరామకృష్ణ, టిడిపినుండి యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, నిమ్మకాయల చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ హాజరై మాట్లాడుతూ సంయమనం సమన్వయంతో కూడిన రెండు పార్టీలు జత కలిసి సైకో ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు భవిష్యత్‌ప్రణాళికపై దిశా ≫2



ఆదివారం రాత్రి కంటకాపల్లి సమీపంలో జరిగిన రైలు ప్రమాదం దృశ్యం

# రైలును ఢీకొన్న రైలు

>> చర్యలు చేపట్టారు. అంబులెన్సులు ఏర్పాటు చేసి క్షతగాత్రులను విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రమాద స్థలంలో విద్యుత్ లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. భారీగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీం, బలగాలు అక్కడకు బయలు దేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలానికి విజయనగరంజిల్లా ఎస్పీ, వాల్తేరు డీఆర్ఎం , రైల్వే అధికార యంత్రాంగం చేరుకొని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికుల సమాచారం కోసం 83003,83004,83005, 0891-2746330, 2744619 ఏర్పాటు చేశారు.

**రైలుప్రమాదంపై లోకేష్ దిగ్భ్రాంతి**

విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కంటకాపల్లి వద్ద జరిగిన విశాఖ-రాయగడ ప్యాసింజర్ రైలు ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. ఈ ప్రమాదంలో క్షతగాత్రులైన వారికి ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు.. సమీపంలో తెలుగుదేశం పార్టీ కేడర్ తక్షణమే ప్రమాద స్థలానికి వెళ్లి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.. రాయగడ ప్యాసింజర్ రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడిన, మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం పెద్దమనసుతో ఆదుకోవాల్సిందిగా కోరుతున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మహాప్రదర్శన

>> పుతూ ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సైబరాబాద్ నిర్మాణంలో చంద్రబాబు నాయుడు పాత్రను వివరిస్తూ రాక్ బ్యాండ్‌లు ప్రదర్శించిన సంగీత విభావరీ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న నటుడు, మాజీ ఎంపి మురళీ మోహన్ మాట్లాడుతూ హైటెక్‌సిటీ నిర్మాణంతో ఎంతోమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడిదని అన్నారు. సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా చంద్రబాబుకు కృతజ్ఞత తెలపాల్సింది పోయి, ఆయనను ఎటువంటి ఆధారాలు లేకుండా జైలులో పెట్టడం హేయమన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడిని ఎటువంటి వసతులు లేకుండా జైలులో పెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తెలియజేస్తుందన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు ఎటువంటి మచ్చ లేకుండా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐటి ఉద్యోగులు మరోసారి ఇటువంటి కార్యక్రమం నిర్వహించుకోవాలని అభిలాషించారు. ఐటి ఉద్యోగులు మాట్లాడుతూ నేడు తాము చేస్తున్న ఐటి ఉద్యోగాలు చంద్రబాబు నాయుడు కారణంగానే వచ్చాయని, హైదరాబాద్‌ను ఐటి నగరంగా తీర్చిదిద్దిన ఘనత చం ద్రబాబుదని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫార్మా రంగం అభివ ృద్ధికి ఎంతో కృషి చేశారని, సిబిఎన్ కృషికారణంగానే హైదరాబాద్ కోవిడ్‌వ్యాక్సిన్‌ను తయారు చేసే విధంగా అభివృద్ధి చెందిందన్నారు.

# భారీగా అవినీతి

>> అందుబాటులోకి తెచ్చామన్నారు. వచ్చే ఏడాది మరో మూడు వైద్యకళాశాలలు అందుబాటులోకి వస్తాయన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేసామన్నారు. విజయనగరంలో జెఎన్టీయూ-గురజాడ. ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఏర్పాటు చేసామన్నారు. కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసామన్నారు.వైద్యశాల ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేసామన్నారు, వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజ్ క్లినిక్‌కు వస్తారన్నారు. పీహెచ్‌సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ల ఇస్తామన్నారు. మహిళకు పేరిట 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు,జగనన్న చేదోడు ద్వారా 3.36లక్షల మందికి రూ.927.49కోట్ల పంపిణీ చేసామన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, మహిళల భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు. చంద్రబాబు హయాంలో అమరావతి నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందన్నారు.మొదటిసారిగా ఐటి సోదాలు షాపూర్ జీ పల్లోంజి ప్రతినిధి మనోజ్ అనే వ్యక్తి మీద జరిగాయి. నవంబరు 2019 జరిగాయి.అక్కడి నుంచి ఐటి శాఖకు సమాచారం దొరికిందన్నారు.ఆ తరువాత చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌పై ఐటీ దాడులు చేసిందన్నారు.పీఏ శ్రీనివాస్,చంద్రబాబు మనోజ్‌వాసుదేవ్‌తో డీల్‌పై చర్చించారన్నారు.బోగస్ కంపెనీలతో పిధులు మళ్లించారన్నారు. ఎల్అండ్‌టీ నుంచి డబ్బులు ఇప్పించేందుకు మనోజ్ ప్రయత్నించాడన్నారు. మనోజ్ దుబాయ్‌లో సిబిఎన్‌కు రూ.15.14కోట్లు చెల్లించినట్లు తెలుస్తుందన్నారు. ఓ పత్రికాధిపతి కొడుకు వియ్యంకుడు రఘు కూడా దీంట్లో భాగస్వామి అని సిఎం జగన్ తెలిపారు. తప్పు చేసిన వారు ప్రజల దృష్టి నుంచి తప్పించుకోలేరన్నారు..దళిత క్రైస్తవులను ఎస్సీలు.బోయ/వాల్మీకి కులాలను ఎస్టీలు గుర్తించే విషయంలో తీర్మానం చేసామన్నారు.దీనిపై నియమించిన కమిషన్ రాయలసీమ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు. కులం, మతం, ప్రాంతం,పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామన్నారు. అందరికి మంచి చేసామన్నారు.విలువలు,విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామంల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుండే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశాలపై అవగాహన లభిస్తోందన్నారు.సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.



ఆదివారం ఛత్తీస్‌ఘడ్ ఎన్నికల ప్రచారంలో వరి కోస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# బిసి సంక్షేమానికి సర్కార్ చర్యలు

>> వస్తాయని నమ్మామన్నారు, ఆ దిశలోనే రైతు భరోసా,చేయూత,అమ్మఒడి,ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యరూపంలో పెట్టామన్నారు.ఇంటింటి అవసరాలు, ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నామన్నారు.పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకాలతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు.ఆర్థిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు.కేవలం 26నెలల పాలనలోనే వివిధ పథకాలద్వారా దాదాపు రూ.90 వేల కోట్లు ప్రజలకు నేరుగా అందించామని సీఎం జగన్ వివరించారు.చదువే నిజమైన ఆస్తి,సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది.ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు భరోసా, చేయూత,అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు.పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులేస్తున్నామన్నారు.ఎస్సీ, ఎస్టీలు,మైనార్టీలు మరింతగా అభివృద్ధి చెందాలన్నారు. నామినేడ్ పదవులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు కేటాయించామన్నారు.సమానత్వం అనే పదాన్ని పుస్తకాలకే పరిమితం చేయకూడ దన్నారు,రైతు భరోసాద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు.కులం,మతం,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు.వైద్య రంగంలోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రూ.ఐదు లక్షలలోపు ఆదాయం ఉన్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. నిత్యావసర వస్తువులు సెప్టెంబరు నుంచి పోర్టిఫైడ్ బియ్యం రాష్ట్రమంతటా డోర్‌డెలివరీ చేస్తామన్నారు.రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడం జరుగదన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పల్నాడు కరువు నివారణ పథకం, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ సంవత్సరం ఆరు ప్రధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2, వంశధార, నాగావళి అనుసంధానం చేస్తామన్నారు.వెలుగొండ ఫేజ్-1, అవుకు టన్నెల్-2,సంగంబ్యారేజీ,నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు.పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం అమలు మంచిఫలితాలు ఇస్తోందన్నారు. అనుక్షణం గ్రామీణప్రాంత స్వరూపం మారుతుందన్నారు.ప్రజల అవసరాల లకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.రాష్ట్రంలో ప్రాంతాల వారిగా జరుగుతున్న సామాజిక .సాధికారత బస్సు యాత్రలకు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.

# వైఎస్సార్సీకి సమాధి కడతాం

>> రాష్ట్రాలే కాకుండా దేశం, ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతిఒక్క తెలుగు పౌరుల ప్రేమ, అభిమానాలు బయటపడ్డాయని అన్నారు. స్కిల్ కేసులో సంబంధంలేనటువంటి చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. 51రోజులలైనావైఎస్సార్సీ మంత్రులు బొత్స, పనికిమాలిన అమర్నాద్, పెది రెడ్డి కుక్కల కంటే దారుణంగా మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు రూ370 కోట్లు అవినీతి చేశారు కాబట్టే జైలులో ఉన్నాయని అంటున్నారని అన్నారు. మీ ఎక్స్ చైర్మన్ అజయ్‌రెడ్డి ఈరాష్ట్రంలో స్కిల్ డెవలప్ కేంద్రాలున్నాయని స్వయానా ఆయన కూడ చెప్పారన్నారు. 370 కోట్ల అవినీతిచేశారని అంటున్నారు. 51 రోజులైనా యాభై పైసలైనా అవినీతి జరిగిందని ఎందుకు నిరూపించలేకపోయారని వారిని వైకాపా మంత్రులను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వ్యవస్థలను మ్యానేజ్ చేసి సంబంధంలేని వ్యక్తిని జైలులో పెట్టాంచారని దుయ్యబట్టారు. దానికి అనేక ఉదాహరణలు ఈ రాష్ట్రంలో మన కళ్లముందు కన్పిస్తున్నాయన్నారు. లక్షకోట్ల అవినీతి చేసి 16మాసాలు జైలులో ఉండి, బెయిల్‌పై బయట ఉన్న సిఎం జగన్ అయిదేళ్లలో ఒక్కరోజు కూడ కోర్టు మెట్లు ఎక్కకుండా తప్పించుకుంటున్నారంటే ఇవాళ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారో లేదో అని ప్రజలకు ఒకసారి గమనించాలని కోరుతున్నానని అన్నారు.

# ముసాయిదా జాబితాపై దృష్టి

>> పార్టీ సెంట్రల్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గానికి ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించనున్నారు. ఇక, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై ఫోకస్‌గా ఈ వ్యవస్థ పని చేయనుంది. డిసెంబర్ 9వ తేదీ వరకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కనిపిస్తుంది.ఇక ఏపీలో ప్రస్తుతం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నట్లు సిఇఒ ముఖేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయన విడుదల చేశారు. దీని ప్రకారం పురుషులు 1,97,66,013 మంది ఉండగా మహిళలు 2,03,83,471 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ 3,808 మంది ఓటర్లుగా నమోదు అయ్యిరు.

# టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయం

>> నిర్దేశం కావాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా అధికార పార్టీ జనసేన టిడిపిలను విభజించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటిని సంయమనంతో ఎదుర్కోవాలని సూచించారు. 2024లో అధికారమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి ప్రతీ ఒక్కరూ పనిచేయాలని ఇందుకు రెండు పార్టీలు కలిసి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని వర్గాలను అణిచివేస్తూ జగన్ సైకో పాలన సాగిస్తున్నారని టిడిపి యువనేత యువగళం పాదయాత్రలో జన ప్రభంజనం సృష్టిస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ ముందుకు వెళ్తుంటే మరోవైపు జనసేన పార్టీ అధినేత వారాహి యాత్రతో అధికార పార్టీని ఎండగడుతూ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటూ ప్రభంజనంతో అధికార పార్టీపై వ్యతిరేకత వస్తుంటే చేసేదిలేక వ్యవస్థలను మార్చు చేసి చంద్రబాబును నిర్బంధం చేసి జైలులో పెట్టారని జనసేన టిడిపిలు వైఎస్సార్ పార్టీకి శాశ్వత సమాధి కట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన తీర్మానాలు ప్రకారం జిల్లాలో మరో మూడు తీర్మానాలు టిడిపి జనసేన కలిసి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలి, ఇసుక, మద్యం, దోపిడిలపై విస్తృత ప్రచారం చేయాలి, టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుని వెళా ్లలి అనే తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి పార్టీల నియోజకవర్గ ఇంచార్జిలు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మళ్లీ చిరుత, ఎలుగుబంటి!

>> ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లకు ఇరువైపులా భద్రత సిబ్బంది అనుక్షణం భద్రతలో లీనమై ఉన్నారు.అంతేగాక దాదాపు 260వరకు సిసి కెమెరాలతో నిరంతరాయంగా ట్రాఫ్ చేస్తూ గమనిస్తున్నారు. మూడునాలుగురోజులుగా ఒకే చిరుత,ఎలుగుబంటి నడకమార్గంలో సంచరిస్తుండటాన్ని సిసి కెమెరాల్లో రికార్డయ్యింది. గతంలో భక్తులపై దాడిచేసిన నడకమార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలోనే ఈ రెండు సంచరిస్తున్నట్లు గుర్తించారు. గతంలో కర్నూలుకు చెందిన చిన్నారిపై దాడిచేసి హతమార్చడం, కర్నూలుకు చెందిన మరో నాలుగేళ్ల కౌశిక్‌పై దాడిచేసి గాయపరిచింది. ఈ ఘటనలను గుర్తుచేసుకుని గత రెండునెలలుగా టిటిడి భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నడకమార్గాల్లో భక్తులకు రక్షణగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేగాక భక్తులకు రక్షణగా చేతికర్రలు ఇస్తున్న సంగతి తెలిసిందే.ఈ కర్రలు రక్షణగా ఉంటాయని భావిస్తున్నారు. కాగా గత నెలన్నరరోజులుగా తిరుమల నడకమార్గాల్లో చిరుత పులులు, ఎలుగుబంట్లు సంచారం లేకపోవడం, శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన సమయంలో కనిపించకపోవడంతో అటు టిటిడి ఇటు భక్తులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ కాలినడక మార్గంలో వేకువజామున, రాత్రి సమయాల్లో ఈ రెండు జంతువులు కదలికలున్నట్లు గుర్తించారు. తిరుమలకొండకు చేరుకునే నడకమార్గాలు శేషాచలం అటవీప్రాంతంలో కొండలకు ఆనుకుని వుండటంతో ఏనుగులు,చిరుత పులుల సంచారంతో భక్తులు హడలిపోతున్నారు. తరచూ భక్తులపై దాడిచేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికే ఆరు చిరుతలను బంధించారు. వాటిలో రెండింటిని మళ్లీ అడవిలో వదలిపెట్టారు. ఇప్పుడు ఏకంగా మళ్లీ చిరుత సంచారం ఉండటంతో కాలి నడక మార్గంలో వీటి నుండి భక్తులను రక్షించడానికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తిరుపతినుంచి తిరుమలకు చేరుకునే అలిపిరి కాలినడక మార్గం సుమారు 8కిలోమీటర్లు ఉంది. ఈమార్గంలో గాలిగోపురంనుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఐదుకిలోమీటర్లు వరకు భక్తులకు కొంత క్లిష్టమైన ప్రాంతం.నడకమార్గాలకు సమీపంలో ఉన్న అడవిలో క్రూరమృగాల, వన్యప్రాణులు సంచారాన్ని గుర్తించేందుకు 300 ట్రాఫ్ కెమెరాలు పనిచేస్తున్నాయి. అడవిలో అలజడి రేగినా, వన్యప్రాణులు సంచరించినా క్షణాల్లో గుర్తించి అక్కడ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికీ గాలిగోపురంనుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు భక్తులను వందమంది వరకు గుంపులుగా అనుమతిస్తుండటం, నడక మార్గంలో అటవీప్రాంతంవైపు ఫోకస్‌లైట్లు ఏర్పాటు చేసి వన్యప్రాణులు ఇటు రాకుండా చూడటం వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ నడకమార్గంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, రక్షణకంచెలు నిర్మాణం శరణ్యమని చర్చ మొదలైంది.

**వారం - వర్జ్యం**

తేది : 30-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వియుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ రా.10.23, భరణి ఉ.7.43,
వ.సా.4.21-5.34,
దు.మ.12.14-1.00, 2) మ.2.32-3.18
శుభసమయం ఉ.6.00-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

**వార్తాఫలం**

**మేషం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. కాంట్రాక్టులు దక్కించుకొంటారు.

**వృషభం :** సోదరుల నుండి శుభఆహ్వానాలు అందుతాయి. వాహనయోగం. ఆహ్వానాలు.

**మిథునం :** ప్రయాణాలు రద్దు చేసుకొంటారు. శ్రమ ఫలిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వాహన కొనుగోలు. వాహన యోగం.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కన్య :** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**తుల :** వ్యాపారాలు అభివృద్ధి బాటలో సాగుతాయి. భూముల అమ్మకాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆదాయం మరింతగా పెరుగుతుంది.

**ధనుస్సు :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వస్తు లాభం.

**మకరం :** వృత్తి ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**కుంభం :** నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వాటిని ఉపయోగించుకుంటారు.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:29/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 459786
2nd Prize Rs.7000/- 93145
3rd Prize Rs.3500/-
20080 23712 39175 42129 59209
67072 73396 79830 83954 92004
4th Prize Rs.200/-
0845 2877 3079 4487 5404 5566 7596
7802 7968 8281
5th Prize Rs.100/-
1303 1380 4477 4568 5696 5826 7757
8069 9361 9658
6th Prize Rs.50/-
0012 1350 2753 4275 5497 7138 8604
0027 1414 2765 4321 5560 7488 8968
0154 1415 2832 4333 5707 7608 9319
0220 1533 2933 4380 6001 7639 9377
0241 1624 2945 4449 6088 7707 9409
0244 1667 2972 4559 6237 7866 9444
0345 1694 3233 4596 6413 7897 9459
0409 1741 3275 4690 6424 8053 9603
0563 1799 3320 4704 6450 8081 9933
0737 1945 3547 4708 6556 8158 9967
0757 2299 3889 4815 6838 8235
0759 2413 4108 5056 6920 8350
0786 2483 4142 5082 6944 8504
0799 2544 4195 5209 7021 8554
1168 2714 4239 5215 7032 8591

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 937421
2nd Prize Rs.7000/- 58882
3rd Prize Rs.3500/-
04273 12084 14644 27665 33252
46705 79601 93369 95628 96420
4th Prize Rs.200/-
2473 3080 4097 4821 6224 7647 8428
8559 9220 9515
5th Prize Rs.100/-
0895 2261 2450 3282 3520 3524 4289
8216 8727 9217
6th Prize Rs.50/-
0009 1644 3823 5203 6704 7836 9492
0066 1649 3937 5317 6713 7913 9542
0137 1987 3971 5604 6846 8005 9764
0682 2040 3973 5701 6895 8199 9794
0707 2101 4031 5710 6939 8238 9817
0801 2521 4058 6003 7123 8448 9838
0834 2993 4073 6062 7377 8534 9890
0923 3126 4109 6083 7438 8651 9898
1067 3475 4165 6135 7464 8672 9936
1157 3481 4166 6243 7510 8822 9995
1235 3544 4592 6255 7514 8897
1297 3607 4960 6288 7577 8922
1352 3608 4963 6440 7744 9168
1448 3641 4974 6596 7758 9184
1546 3784 5183 6663 7827 9399

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:29/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 676590
2nd Prize Rs.7000/- 79415
3rd Prize Rs.3500/-
04718 12738 29097 32125 33515
44780 54352 58206 75220 76655
4th Prize Rs.200/-
0587 1568 1786 2458 2850 4436 5233
6597 9430 9495
5th Prize Rs.100/-
1098 1833 4242 6571 6761 7164 7476
7960 8024 9409
6th Prize Rs.50/-
0024 2024 2860 4309 6444 7729 9002
0048 2081 2911 4345 6475 7745 9194
0435 2144 2919 4382 6497 7770 9313
0625 2162 2969 4417 6570 7813 9339
0649 2217 3201 4516 6706 8089 9388
0668 2314 3211 4835 6816 8317 9449
0879 2343 3223 5061 6899 8353 9589
0959 2345 3453 5435 6975 8422 9803
1207 2479 3732 5647 6999 8513 9870
1244 2542 3776 5654 7093 8641 9872
1510 2620 3802 5923 7103 8773
1706 2732 3812 6215 7276 8811
1760 2801 3869 6239 7487 8820
1966 2826 4095 6398 7595 8898
1972 2857 4112 6426 7639 9000

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 863775
2nd Prize Rs.7000/- 25228
3rd Prize Rs.3500/-
00945 11907 13877 26199 54928
58482 58572 61954 88384 92082
4th Prize Rs.200/-
1247 1921 4139 4226 4507 5045 5135
5430 5593 7420
5th Prize Rs.100/-
0499 0685 1155 2062 2679 3804 4738
4993 5887 8082
6th Prize Rs.50/-
0024 1805 2981 4632 6027 7531 9155
0178 1908 3208 4666 6063 7548 9156
0234 1920 3304 4674 6341 7601 9214
0295 1962 3425 4783 6379 7688 9336
0316 2099 3541 5017 6411 7727 9386
0363 2108 3592 5126 6586 7729 9542
0534 2187 3904 5290 6753 7871 9728
0711 2227 3943 5418 6809 8295 9801
0737 2266 4154 5443 6859 8312 9879
0799 2412 4269 5446 6915 8413 9958
0856 2523 4397 5482 6982 8584
1052 2671 4413 5737 7029 8670
1329 2793 4444 5929 7150 8837
1371 2881 4454 5950 7319 9069
1401 2968 4506 6002 7409 9070

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:29/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 111921
2nd Prize Rs.7000/- 19943
3rd Prize Rs.3500/-
10165 17194 21753 24139 47854
51096 62630 65308 70980 83756
4th Prize Rs.200/-
1216 1294 1347 2503 2575 2952 5110
6165 6226 8347
5th Prize Rs.100/-
0301 0325 0400 1167 3922 5251 5784
6389 6714 8526
6th Prize Rs.50/-
0187 1593 2949 4693 5796 6908 8649
0230 1641 3071 4750 5841 6934 8778
0422 1731 3093 4852 5876 7035 8798
0483 1951 3187 4985 5953 7073 8883
0752 2001 3327 5003 5956 7101 9106
0814 2069 3466 5115 6101 7156 9137
0903 2107 3484 5161 6120 7318 9553
1061 2211 3508 5259 6200 7836 9610
1155 2286 3699 5269 6276 7995 9666
1157 2331 3707 5351 6420 8162 9801
1274 2351 3863 5387 6693 8214
1440 2567 3944 5467 6735 8500
1508 2700 4350 5641 6744 8515
1548 2852 4450 5716 6827 8594
1570 2931 4587 5782 6832 8635

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 351253
2nd Prize Rs.7000/- 33578
3rd Prize Rs.3500/-
00293 07916 15300 26681 26799
68046 69051 85865 90455 92924
4th Prize Rs.200/-
0441 0667 1433 1960 2096 2583 4046
4530 5497 8636
5th Prize Rs.100/-
0382 1697 2618 5037 5271 6174 6887
8203 9159 9842
6th Prize Rs.50/-
0017 1943 2878 4352 5521 6697 8455
0036 2037 2884 4411 5653 6733 8559
0229 2118 2888 4700 5694 6747 8596
0331 2182 2891 4748 5734 6832 8691
0333 2202 2957 4756 5882 7073 8918
0514 2282 3097 4873 5968 7099 9135
0798 2352 3302 4891 5983 7176 9352
1022 2425 3594 5028 6002 7274 9648
1042 2502 3675 5047 6052 7289 9756
1240 2511 3920 5060 6151 7369 9872
1369 2534 4047 5126 6173 7697
1445 2701 4170 5144 6277 8148
1556 2731 4188 5216 6512 8260
1600 2745 4251 5274 6555 8333
1662 2763 4257 5444 6660 8359

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:29/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 166854
2nd Prize Rs.7000/- 00881
3rd Prize Rs.3500/-
00039 08212 10994 12648 21615
23042 23735 26813 30997 63552
4th Prize Rs.200/-
1302 2140 2810 4790 6025 6590 6846
6954 7447 9668
5th Prize Rs.100/-
3708 4416 4945 5381 6777 6970 8740
9109 9409 9762
6th Prize Rs.50/-
0169 2048 3655 4961 6098 8021 9430
0477 2145 3674 4972 6216 8031 9491
0567 2280 3785 5105 6301 8381 9543
0911 2328 3847 5188 6791 8446 9565
0941 2388 4036 5362 6798 8747 9609
1068 2594 4049 5373 6841 8849 9621
1329 2734 4066 5498 7156 8939 9709
1401 2786 4228 5518 7211 9004 9778
1480 2981 4265 5755 7376 9061 9847
1507 3109 4295 5903 7629 9175 9913
1649 3202 4532 5907 7632 9186
1681 3231 4598 6019 7660 9210
1693 3470 4622 6023 7774 9222
1953 3541 4769 6024 7851 9319
2027 3555 4941 6027 7945 9407

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 173398
2nd Prize Rs.7000/- 42428
3rd Prize Rs.3500/-
01688 11293 29166 31764 31867
37638 55747 59153 75261 89245
4th Prize Rs.200/-
0184 0195 0835 2110 4999 5251 7072
9168 9367 9580
5th Prize Rs.100/-
0826 1239 1302 3260 3679 4855 5900
7195 7985 9725
6th Prize Rs.50/-
0191 2576 3495 5089 6249 7956 8985
0608 2712 3533 5138 6358 8033 9022
0870 2824 3981 5163 6441 8057 9085
0973 2832 4201 5176 6545 8181 9131
1096 2938 4279 5226 6564 8350 9149
1360 3008 4365 5441 6966 8379 9172
1403 3046 4381 5667 7231 8430 9296
1430 3061 4406 5736 7336 8443 9636
1789 3071 4422 5767 7603 8483 9712
1801 3097 4446 5824 7652 8564 9722
1846 3108 4515 5919 7739 8566
1884 3150 4559 6025 7751 8607
2197 3273 4734 6094 7819 8616
2337 3330 4810 6189 7822 8796
2439 3369 4879 6235 7850 8936

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:29/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 154800
2nd Prize Rs.7000/- 69901
3rd Prize Rs.3500/-
13784 20449 21703 23052 41544
46468 66812 68461 81542 86054
4th Prize Rs.200/-
1689 3117 3734 3769 5536 6358 6488
6685 6856 9076
5th Prize Rs.100/-
0979 2573 3242 4881 5360 5388 8193
9201 9522 9603
6th Prize Rs.50/-
0011 1174 2777 4291 6040 7496 9151
0079 1191 2785 4495 6136 7539 9157
0089 1193 2846 4537 6153 7587 9333
0098 1354 2870 4633 6285 7596 9551
0219 1579 2887 4761 6394 7628 9557
0264 1580 2997 4956 6436 7694 9586
0301 1606 3252 5028 6439 7814 9746
0316 1688 3341 5108 6622 7966 9783
0327 1733 3353 5236 6677 7973 9914
0388 1775 3506 5332 6729 8290 9975
0439 1818 3601 5376 6766 8306
0505 2121 3653 5688 6790 8436
0612 2215 3717 5862 7044 8639
0681 2347 4198 5880 7390 8810
0998 2672 4289 5933 7454 8827

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 376773
2nd Prize Rs.7000/- 84800
3rd Prize Rs.3500/-
09989 21279 25575 28735 35959
38562 53209 65518 83156 94189
4th Prize Rs.200/-
1685 1906 3639 3854 6031 6778 7939
8009 8417 8533
5th Prize Rs.100/-
2993 2996 3266 3795 5599 5967 7841
7849 8490 8697
6th Prize Rs.50/-
0130 2294 3069 4118 5882 7562 8977
0612 2311 3127 4291 5897 7742 9021
0694 2373 3225 4409 5924 7872 9138
0755 2379 3235 4489 6113 7901 9145
0803 2464 3491 4578 6205 8014 9430
1192 2611 3536 4583 6360 8114 9463
1284 2612 3548 4920 6373 8124 9597
1511 2621 3589 4949 6647 8156 9729
1516 2735 3748 5098 6674 8204 9740
1567 2767 3834 5157 6797 8287 9830
1805 2801 3849 5193 6804 8328
1832 2869 3879 5422 6904 8432
1856 2909 3912 5476 7000 8465
1970 2918 3996 5661 7460 8711
2159 3060 4047 5687 7537 8784

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:29/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 728805
2nd Prize Rs.7000/- 52381
3rd Prize Rs.3500/-
17508 28152 28322 39543 41366
52963 63934 74596 85338 96950
4th Prize Rs.200/-
1587 1913 3481 3600 3689 4133 5498
7767 8739 8835
5th Prize Rs.100/-
1153 1192 2179 2240 5314 5845 7747
8590 9081 9869
6th Prize Rs.50/-
0120 1226 2879 4442 6522 8182 9022
0152 1259 2987 4713 6683 8202 9186
0420 1348 3261 4954 6689 8382 9197
0580 1539 3303 5102 6858 8436 9466
0649 1834 3382 5122 6990 8445 9570
0861 1861 3395 5130 7097 8596 9699
0884 1920 3450 5280 7104 8674 9727
0994 1959 3474 5441 7349 8701 9838
1029 1969 3819 5702 7439 8708 9923
1044 2136 3930 5984 7561 8758 9990
1052 2268 3977 6065 7619 8780
1075 2375 4072 6067 7743 8817
1130 2567 4155 6097 7796 8837
1151 2623 4250 6176 8058 8900
1223 2725 4259 6296 8125 9004

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 638506
2nd Prize Rs.7000/- 51135
3rd Prize Rs.3500/-
16401 27847 38711 49376 51691
62504 73228 73816 84151 95434
4th Prize Rs.200/-
0850 3724 4950 6240 6717 6759 7361
7844 7855 8888
5th Prize Rs.100/-
0202 1858 1906 2198 7536 7539 7624
9150 9636 9860
6th Prize Rs.50/-
0030 1785 3249 4757 6499 8045 9034
0040 1875 3284 4813 6505 8091 9095
0179 1887 3569 5217 6732 8160 9157
0227 1957 3697 5320 6771 8266 9209
0370 1962 3820 5378 6786 8277 9237
0470 2117 3869 5457 7026 8352 9472
0673 2219 3931 5534 7349 8364 9844
0764 2320 4159 5627 7376 8381 9877
0863 2421 4206 5637 7436 8383 9882
0881 2441 4241 5703 7511 8458 9953
0901 2654 4475 5785 7574 8497
0924 2730 4554 5931 7616 8611
0978 2773 4556 5946 7628 8728
1132 2920 4597 5970 7676 8777
1347 3011 4643 6248 7944 8829

# భీమిలిలో రూ. 900 కోట్లతో 'సంక్షేమం'

## సామాజిక సాధికార బస్సుయాత్రలో మాజీ మంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న సామాజిక బస్సు యాత్ర ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయవంతంగా సాగుతోంది. ఈనెల 26 నుంచి ప్రారంభం కాగా, శనివారం భీమిలి నియోజకవర్గంలో జరిగినయాత్రకు వేలాది మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ యాత్రకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. బస్సు యా త్ర జరుగుతున్న సేపు అభిమానులు, సిఎం జగన్‌కు జేజేలు పలికారు. మాజీమంత్రి. మాజీ శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బస్సు యాత్రను ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, అవంతి శ్రీనివాసరావు జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ బస్సు యాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని,భారీ ర్యాలీ నిర్వహించారు.తగరపు వలస బైపాస్ రోడ్డు వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ప్రజా ప్రతినిధులు సుమాంజలి ఘట్టించారు. మధురవాడ జోన్‌లో చంద్రం పాలెం ప్రభుత్వఉన్నత పాఠశాలను సందర్శిం చారు. ఆ పాఠశాలలో మౌళిక సదుపా యాలు, విద్యా బోధనపై విద్యార్థుల నుంచి పలు విష యాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమం అనంతరం భీమిలి ఎమ్మెల్యే, మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇదీ సామాజిక సాధికారక బస్సు యాత్ర కాదు, సామాజిక సమానత్వంతో కూడిన న్యాయ విప్లవం అని, ఈ సామాజిక విప్లవంలో బడుగు వర్గాల వారిని అభివృద్ధి పథకంలో నడిపించే ఉద్దేశంతోనే పాలన జరుగుతోందని వివరించారు. ఈ నాలుగున్న రేళ్లలో సిఎం జగన్, బడుగు, పేదవర్గాలకు చేసినట్టు లబ్ధి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు. గత ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేవలం ఓటు బ్యాంకు గానూ, పార్టీకి సేవలు చేసే కూలీలుగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఏనాడూ సముచిత స్థానం కల్పించలేదని, అన్ని వర్గాల వారితో పాటు బడుగు బలహీన వర్గాల వారికి నిజమైన సమానత్వ న్యాయం జగనన్న పాలనలో జరిగిందని వివరించారు. భీమిలిలో 900 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కింద ఖర్చు చేశామన్నారు.

అంతేకాకుండా మంత్రివర్గం లోనూ, నామినేటెడ్ పదవుల్లో బడుగు వర్గాల వారికీ సముచిత స్థానంకల్పించి పెద్దపీట వేసిన గొప్ప మనసున్న నాయకుడు జగన్‌ని అన్నారు. ప్రజలంతా జగన్‌వైపే ఉన్నారని, ఆయన పాల నకు జైకొడుతున్నారని, రాబోయేది మళ్లీ వైఎ స్సార్సీ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో, మూడుజిల్లాల పార్టీ కోఆర్డినేటర్ వైవి. సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మంత్రి సీదిరి అప్పల రాజు, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, మంత్రి ఎం.నాగార్జున, తదితర్లు పాల్గొన్నారు.

---

### చంద్రబాబు అక్రమ కేసులో

## 'నిజం గెలవాలి'

### తిరుపతిలో టిడిపి నేతల వినూత్ననిరసన

**తిరుపతి,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత,మాజీ సిఎం చంద్రబాబు నాయుడుపై రాష్ట్రప్రభుత్వం కుట్ర,కక్షతో నమోదు చేసిన అక్రమ కేసులు దారుణమని, 51రోజులుగా జైల్లో పెట్టి ముఖ్యమంత్రి జగన్ ఆనందపడుతున్నాడని, ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని, నిజం గెలవాలని టిడిపి నేతలు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. చంద్రబాబుకు అన్యాయం జరుగుతోందంటూ, కేంద్రంలోని కొందరు పెద్దల సహకారంతో వ్యవస్థలన్నీటినీ వైఎస్ జగన్ మేనేజ్‌చేసి ఇబ్బందిపెడుతున్నారని వాపోయారు. చంద్రబాబుకు న్యాయం జరగాలని, నిజం గెలవాలని నినదిస్తూ తిరుపతిలో టిడిపి నాయకులు నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, మధు, మహేశ్‌యాదవ్, కంకణాల రజినీకాంత్,కరాటే చంద్ర, శ్రీధర్ తదితరులు కళ్లకు గంతలు కట్టుకుని నిజం గెలవాలని గట్టిగా అరసి నినదించారు.

---

# ఉపాధిని సృష్టించే విధంగా పాలిటెక్నిక్ కోర్సులు

## రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి సృష్టించేలా పాలిటెక్నిక్ విద్య రూపాంతరం చెందాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. ఉపాధి కోసం విద్య అన్న నానుడిని తిరగరాసే దిశలో ఈ మార్పు జరగాలన్నారు.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ,సాంకేతిక విద్య శిక్షణా మండలి సంయుక్త అధ్వర్యంలో విజయవాడలో "ప్రపంచ వ్యాప్త పోటీతత్వం దిశగా పాలిటెక్నిక్ విద్యా విధానంలో మార్పు" అనే అంశంపై ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్‌తో ప్రత్యేక సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ సాంకేతిక విద్యామండలి కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజానికి పాలిటెక్నిక్ విద్యార్ధుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.

పాలిటెక్నిక్ అంటే ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం అనే ధోరణిని విడనాటి స్వతంత్ర పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన కెరీర్‌ను అద్భుతంగా మలచుకునేందుకు ఆన్‌లైన్ అప్ డేటెల్ కోర్సులు నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చివరి సంవత్సరం పాలిటెక్నిక్ నాటికి ఒక ఆర్టికల్ రాయగలిగిన స్థాయిలో తీర్చిదిద్దబడా లన్నారు. తప్పుదారి ప్రయాణంలో ఎంతదూరం వెళ్లినా విజయం సమకూరదన్న విషయాన్ని విద్యార్థులు మరువరాదన్నారు. యురోపియన్ దేశాల్లో జనాభా తగ్గుతోందని, ఇండియా వంటి దేశాలలో మానవ వనరుల కొరత లేదన్నారు. ఇది రానున్న కాలంలో మనకు మరింతగా అంతర్జాతీయ ఉపాధిని అందిస్తుందని, అయితే నైపుణ్యం కలిగి ఉంటేనే అవకాశాలు దక్కుతాయన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాంకేతిక విద్యాశాఖ కమీషనర్,సాంకేతిక విద్యా శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్ధులు ప్రపంచ పారిశ్రామిక రంగంలో అత్యుత్తమ ఉద్యోగులుగా నిలిచేలా జాతీయ విద్యా విధానం-2020 రూపుదిద్దుకుంటుందన్నారు. ఎస్ఎస్‌క్యూఎఫ్ మార్గదర్శకాల కనుగు ణంగా యాడ్ ఆన్ కోర్సులను రూపొందిస్తున్నామని,పాలిటెక్నిక్ విద్యార్ధులకు ఆ కోర్సులో ఇంటెన్సివ్ ట్రైనింగ్ పొందే అవకాశం కల్పి స్తామని తెలిపారు.

నేషనల్ క్రెడిట్ ఫ్రేం వర్క్ సూచించిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ డాక్టర్ ఎంఎవీ రామకృష్ణ 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్ధు.ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ అదనపు సంచాలకులు వి.పద్మారావు,ఎస్‌బీటీఈటీ కార్యదర్శి కెవి రమణబాబు,ఏయూ రీజియన్ ఆర్జెడీ సత్యన్నారాయణమూర్తి,ఎస్వీయూ రీజియన్ ఆర్జెడీ నిర్మల్‌కుమార్ ప్రియ,కేంద్ర కార్యాలయ ఉన్నతాధికారులు విజయభాస్కర్, జానకిరాం, కళ్యాణ్,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

### సొంతసైన్యంపై నెతన్యాహు

## వివాదాస్పద వ్యాఖ్యలు, ఆపై క్షమాపణలు

**టెల్అవీవ్, అక్టోబరు 29:** హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతిదాడులతో విరుచుకుపడుతోంది. ఇప్పటికే హమాస్ కీలక కమాండర్లను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ దళాలు ప్రకటించాయి. మరోవైపు తాము రెండో దశ యుద్ధంలోకి అడుగుపెట్టినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన భద్రతా బలగాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అక్టోబర్ 7న హమాస్ దాడిని గుర్తించడంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైందని, భద్రతాధికారులు దాడి గురించి ఎలాంటి ముందస్తు హెచ్చరికలు జారీ చేయలేదని నెతన్యాహు ట్వీట్ చేశారు. దీనిపై కేబినెట్ సహచరులు, రాజకీయ వర్గాల నుంచి విమర్శలు రావడంతో ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. భద్రతా బలగాలకు క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్న ఆయన, వారికితన పూర్తిమద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భద్రతా బలగాలపై నింద మోపుతూ ప్రధాని బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. హమాస్, హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌రక్షణ దళాలు పోరాడుతున్నాయి. వాళ్లకు మద్దతుగా ఉండాల్సిసమయంలో, సైనిక బలగాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు అని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నేత యైర్ లాపిడ్ అన్నారు. మరోవైపు గాజాలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అల్‌షిఫాకు అతి సమీపంలో ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసింది.

---

# డ్రైవర్‌ను కొట్టిన ముద్దాయిలు అరెస్టు

### మిగిలిన ముద్దాయిల కోసం గాలిస్తున్న పోలీసులు

### మోసపూరిత మాటలు, బెదరింపులే ముద్దాయిల నైజం

### ఇద్దరు ముద్దాయిలపై గతంలోనే సస్పెక్ట్ షీట్ నమోదు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

**నెల్లూరు క్రైమ్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై తీవ్రంగా దాడి చేసిన ఏడుగురు ముద్దాయిలను కావలి పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల 26వ తేదీన కృష్ణాజిల్లా విజయవాడ డిపోకు చెందిన ఏపీ 16జెడ్ 0702 అనే నెంబరు గల బస్సును విజయవాడకు కృష్ణా జిల్లాకు చెందిన బొందిలి రామ్‌సింగ్(52) అనే వ్యక్తి డ్రైవర్‌గా బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న సమయంలో కావలి పట్టణంలో మార్కెట్ దగ్గర ఆగి ఉన్న కార్లు చూసి హారన్‌మోగించడంతో ఉన్నటువంటి ముద్దాయిలు నలుగురు దిగివచ్చి డ్రైవర్ రామ్‌సింగ్‌తో గొడవ పెట్టుకుని రోడ్డు మీద వాహనం నిలబడితే హార్న్ కొడతావా అంటూ డ్రైవర్ రామ్‌సింగ్‌ను చేతితో కొట్టడంతో అక్కడే ఉన్నటువంటి ప్రయాణికులు మరికొందరు స్థానికులు సర్దుబాటు చేయగా అక్కడ నుంచి ముద్దాయిలు నలుగురు తమ కారును తీసుకొని వెళ్లిపోయారు.

అనంతరం డ్రైవర్ రామ్‌సింగ్ కావలి డిపో నుండి బయలుదేరి నేషనల్ హైవే వైపు వెళ్తుండగా మద్దూరుపాడు సర్వీసు రోడ్డులో రెండు కారులో వచ్చి ముద్దాయిలు బస్సును ఆపి రామ్‌సింగ్‌ను అడ్డగించి గుండెలపైన, కడుపులో, మెడమీద అతికిరాతకంగా కాలితో తన్నడంతో పాటు అతను మరో డ్రైవర్ శ్రీనివాసరావును కూడా కొట్టడం జరిగిందని తెలిపారు. దృశ్యాలను తమ సెల్‌ఫోన్‌లో తీస్తున్న ప్రయాణికుల సెల్‌ఫోన్‌లను కూడా నేలకేసి కొట్టారని తెలిపారు.

అనంతరం డ్రైవర్ రామ్‌సింగ్, శ్రీనివాసరావులు రూరల్ పోలీసు స్టేషన్‌లో తమ మీద జరిగిన దాడికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘటన జరిగిన 48 గంటల్లోగా దాడికి పాల్పడిన నేరస్తులు ఏడుగురిని అరెస్టు చేసి మిగతా వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనలో తీవ్రంగా దాడి చేసిన ముద్దాయిలను బడి విల్సన్(42), ఇతను నాలుగు కేసుల్లో నిందితుడిగా అనేక పోలీసు స్టేషన్‌లో ముద్దాయిగా నమోదైనట్లు, పుట్టా శివకుమార్‌రెడ్డి అలియాస్ మహేందర్‌రెడ్డి(24)ఇతను 8 కేసుల్లో ముద్దాయిగా ఉంటూ కావలి పోలీసు స్టేషన్ నందు సస్పెక్ట్ షీట్ కూడా నమోదు అయిందని, షేక్ ఖాజావలి అలియాస్ మల్లి(53), కుప్పాల వంశీ(18), షేక్ కరీ అలియాస్ చోటు(29), షేక్ ఇలియాజ్(35), షేక్ బాజీ(31) వీరందరిని వీడియోల ఆధారంగా గాలిస్తున్నప్పుడు నెంబరు లేని కారును తుమ్మలపెంట రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు కావలి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా జరిగిన నేరం వెల్లడైందని ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు.

పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు కోసం కూడా పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు డీఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్, బిట్రగుంట ఎస్సై శేఖర్‌బాబు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకున్నందుకు వారిని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

---

# టీచర్లపై కక్షసాధింపు జగన్ అరాచకానికి పరాకాష్ట

### మద్యం షాపుల ముందు కాపలా ఉంచి మద్యం అమ్మించిన వైఎస్సార్సీ సర్కార్

### ఉపాధ్యాయులపై పరిమితికి మించి యాప్‌ల భారం

### దొడ్డిదారి బదలీలు, జీఒ 117, అధిక పని ఒత్తిడితో టీచర్ల తీవ్ర ఇబ్బందులు

### టిడిపి సీనియర్ నేత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజం



**అమరావతి, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో జగన్‌రెడ్డి టీచర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారిపై కక్షసాధింపు చర్యలకుపాల్పడటం దుర్మార్గమని, టిడిపి సీనియర్‌నేత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. టీచర్లను మద్యం షాపుల ముందు కాపలా ఉంచి, మద్యం అమ్మించారని దుయ్యబట్టారు.. టీచర్లచే బాత్‌రూమ్‌లు కడిగించారని, బదిలీల విషయంలో న్యాయం చేయమని అడిగినందుకు ఉపాధ్యాయులపై లాఠీ ఝుళిపించారన్నారు.. పిఆర్‌సిపై ఆందోళన చేస్తుంటే పోలీసులతో కొట్టించారన్నారు. సిపిఎస్ రద్దు హామీని అమలు చేయమంటే భౌతికంగా దాడులు చేశారని విమర్శించారు.. మూడేళ్లుగా అమలు చేయని బయోమెట్రిక్ విధానాన్ని ఉపాధ్యాయులపై కక్షపూరితంగా అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కరోనా సమయంలో దాదాపు 1500 మంది ఉపాధ్యాయులు చనిపోతే వాళ్లకుటుంబాలను ఆదుకోలేదన్నారు. టీచర్లకు అదనంగా ముఖహాజరు, అనంతరం విద్యార్థుల హాజరు, బాత్‌రూమ్ ఫొటోలు,మధ్యాహ్న భోజనం ఫొటోలు, నాడు-నేడు ఫొటోలు, గుడ్లు, చిక్కీల ఫొటోలు అంటూ టీచర్లపై పరిమితికి మించి యాప్‌ల భారం మోపారన్నారు.

సిపిఎస్ ఉద్యమం చేశారని, అనేక మందిపై బైండోవర్ కేసులు, వంటివి పెట్టారన్నారు.. టీచర్లు, ఉద్యోగులు సిపిఎస్ మీద ఉద్యమం చేశారని బయోమెట్రిక్ విధానం తీసేసి ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ పెట్టారన్నారు. ఫేస్ రికగ్నేషన్‌కు నెట్‌వర్క్ కావాలని, అందుకు వారి ఫోన్లలోనే డేటాను వాడి అప్‌లోడ్ చేయాలనటం దుర్మార్గ మని అన్నారు.

ఆశా వర్కర్లకి, అంగన్‌వాడీ వాళ్లకుతక్కువ జీతం కాబట్టి టాబ్‌లను ఇచ్చామంటున్నారని, టీచర్లకు ఎక్కువ జీతం కాబట్టి వారి ఫోన్లలోనే అటెండెన్స్‌ను ఇవ్వండని ప్రభుత్వం వింత వాదనను తీసుకురావటం సిగ్గుచేటన్నారు. బైజూస్ ట్యాబ్‌ల్లో విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారో అప్‌లోడ్ చేయలేదని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పక్షానికి వ్యతిరేకంగా ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వటం సిగ్గుచేటన్నారు.. ఒకరోజు ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల విధులు నిర్వహిస్తే వారిబాధలేంటో ఆయనకు తెలుస్తాయన్నారు.. పాఠ్యపుస్తకాల పంపిణీ, నాడు-నేడులో పనుల్లో ప్రభుత్వ లోపాలను టీచర్లపైనెట్టి ఏదో ఒకసాకును బూచీగా చూపించి సస్పెన్షన్లు చేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రవీణ్ ప్రకాష్ పర్యవేక్షిస్తూ, కుంటి సాకులతో డిఇఒ, నలుగురు పర్యవేక్షణాధికారులను సస్పెండ్ చేశారన్నారు.. దొడ్డిదారి బదిలీలు, జీఒ 117, అధిక పని ఒత్తిడితో టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఉపాధాయుల్ని ఉక్కుపాదంతో అణచివేస్తున్న ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

---

# తిరుమల సమాచారం



## నవంబరు 12న దీపావళి ఆస్థానం

### 17న నాగుల చవితి

**తిరుమల,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై దేవదేవుడు వేంకటేశ్వర స్వామి ఆలయంలో నవంబరు 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరు 12వతేదీ ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయం లోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు (మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**17న నాగులచవితి,పెద్దశేషవాహనం:**

దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా 17వ తేదీ శుక్రవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవాహన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

---

## 'పేలింక్ ఎస్ఎంఎస్' చెల్లింపులతో సామాన్యభక్తులకు సులభతర సేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల్లోని సామాన్యభక్తులు కూడా తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరుడ్ని మరింత దగ్గరగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానమ్ తీసుకువచ్చిన ఆఫ్‌లైన్ లక్కీడిప్ విధానంలో సేవాటిక్కెట్ పొందిన భక్తులు ఆన్‌లైన్‌లో "పేలింక్"ఎస్ఎంఎస్ ద్వారా నగదు చెల్లిస్తుండటంతో వెసలుబాటు లభించింది. ఆఫ్‌లైన్‌లోతిరుమలలో లక్కీడిప్‌లో ప్రతిరోజూ ఆయారోజులకు సంబంధించి కేటాయించే సేవాటిక్కెట్లను పొందిన భక్తులు అదేరోజు రాత్రి 8గంటల లోపు సిఆర్ఒ వద్ద కౌంటర్‌లోనే నగదు చెల్లించి టిక్కెట్ పొందాల్సి ఉంది. దీనివల్ల అదృష్టం కొద్దీ సేవా టిక్కెట్ పొందిన భక్తులు సకాలంలో టిక్కెట్ తీసుకోకపోతే రద్దయ్యేవి. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సామాన్యభక్తులకు మరింతసులభతరంగా లక్కీడిప్ సేవా టిక్కెట్లు పొందడానికి నూతన విధానం అమలుచేస్తూ ఆన్‌లైన్‌లోనే ఆ సేవాటిక్కెట్ ధరను చెల్లించి టిక్కెట్ ప్రింట్ తీసుకుని మరుసటిరోజు ఉదయం సంబంధిత సేవకు హాజరయ్యేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానం సామాన్యభక్తులకు మరింత సులభతర సేవగా మారింది. తిరుమలలోని సిఆర్ఒ కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ సుప్రభాతం, కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకారసేవ,డోలోత్సవం సేవలకు పరిమితంగా ఆయా రోజుల్లో లభ్యతను బట్టి టిక్కెట్లు విడుదల చేస్తారు. ఇక వారాంతపుసేవలైన మంగళవారం అష్టదళపాదపద్మారాధన, గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, మేల్‌ఛాట్ వస్త్రం సేవా టిక్కెట్లు కూడా 2,3వరకు అందుబాటులో ఉంటాయి. ఇలా ఈ టిక్కెట్లు పొందేందుకు భక్తులు ఉదయం 10గంటల నుంచే సిఆర్ఒ ప్రాంగణంలో కౌంటర్‌వద్ద బారులుతీరి నిలబడుతారు. సాయంత్రం సేవాటిక్కెట్లు మంజూరైన భక్తులు పేలింక్‌ద్వారా నగదు చెల్లించి సేవా టిక్కెట్ ఆన్‌లైన్‌లోనే అందుకునే సులభమార్గం సంతృప్తికలిగిస్తోంది.

---


CSB Bank
Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 226 | DOWLESWARAM | VATTIKUTI VARALAKSHMI | 7674825 | 3 | 784739.78 | 169.1 |
| 227 | DOWLESWARAM | VINAY KUMAR JAIN | 7618261 | 4 | 672171.36 | 144.5 |
| 228 | KADIYAM | CHADDA SATISH KUMAR | 4589753 | 1 | 22346.24 | 5.5 |
| 229 | KADIYAM | CHALABOYINA PRABHAKAR | 4482266 | 1 | 7938.94 | 1.8 |
| 230 | KADIYAM | DANGETI DURGA HARINATH | 4494007 | 1 | 14921.54 | 4.16 |
| 231 | KADIYAM | ELURI PADMAVATHI | 7668417 | 1 | 220376.5 | 47.85 |
| 232 | KADIYAM | ERETI POSIBABU | 4595222 | 1 | 17074.2 | 3.7 |
| 233 | KADIYAM | KALIDINDI SRINIVSARAO | 4594859 | 1 | 26116.78 | 5.7 |
| 234 | KADIYAM | KARRI NAGESWARAO | 7673726 | 1 | 266410.6 | 58 |
| 235 | KADIYAM | LOKKOJU MUTYAM JAYUDU | 4554028 | 2 | 88860.93 | 19.78 |
| 236 | KADIYAM | MANDAPALLI TRIMURTHULU | 4591861 | 1 | 68799.51 | 15.05 |
| 237 | KADIYAM | RAVIPATI CHANDRA SEKHAR | 4537934 | 1 | 14169.36 | 3.7 |
| 238 | KADIYAM | UPPALA DURGA PRASAD | 4591859 | 1 | 123647.1 | 26.8 |
| 239 | RAZOLE | MATTAPARTHI SURESH | 7582632 | 1 | 87641.1 | 19.2 |
| 240 | RAZOLE | SALADI NARESH KUMAR | 7677009 | 1 | 2175681.6 | 474.9 |
| 241 | RAZOLE | SAMSANI DIVYA BHARATHI | 7585577 | 1 | 220198.33 | 48.1 |
| 242 | RAZOLE | YERUBANDI VENKATA SUDHAKAR | 7651822 | 1 | 16798 | 3.6 |
| 243 | RAYAVARAM | CHALABOYINA PRABHAKAR | 4482266 | 1 | 12492.69 | 2.7 |
| 244 | RAYAVARAM | GADIGATLA BALAJI | 4554286 | 1 | 61053.88 | 14.2 |
| 245 | RAYAVARAM | GOLUGURI SATYA NARAYANA REDDY | 7671379 | 1 | 2193973.2 | 480 |
| 246 | RAYAVARAM | KARRI RAMA KANTHA REDDY | 7664365 | 1 | 116749.97 | 26.8 |
| 247 | RAYAVARAM | KUKKALA VENKATESHWARAO | 4576465 | 4 | 226818.46 | 49.5 |
| 248 | RAYAVARAM | MALLIDI VENKATA REDDY | 7669891 | 2 | 294942.9 | 63 |
| 249 | RAYAVARAM | SIRAPARAPU SURESH KUMAR | 7665834 | 1 | 805764.21 | 173.1 |
| 250 | UPPADA | DOKUBURRA PRASAD | 7634303 | 1 | 146212.42 | 31.5 |
| 251 | UPPADA | KAMBALA GOVINDU | 4587559 | 2 | 175468.56 | 39.5 |
| 252 | UPPADA | NAKKAA VIJAY | 7588872 | 1 | 169307.19 | 36.6 |
| 253 | MUMMIDIVARAM | ADABALA RAMESH | 7676754 | 1 | 293313 | 63.2 |
| 254 | MUMMIDIVARAM | BALLA VENKATASATYANARAYANA | 7656609 | 4 | 499588.27 | 108.2 |
| 255 | MUMMIDIVARAM | DIVI KANAKA DURGARAO | 4502930 | 1 | 214889.71 | 46.5 |
| 256 | MUMMIDIVARAM | GEDDAM TATA KUMAR | 7647747 | 1 | 105232.71 | 22.7 |
| 257 | MUMMIDIVARAM | GUTTULA NAGA GANESH KUMAR | 7579747 | 1 | 134136.04 | 28.9 |
| 258 | MUMMIDIVARAM | KONDETI CHANDRA SEKHAR GOWD | 4593526 | 2 | 188587.55 | 40.7 |
| 259 | MUMMIDIVARAM | KOTIKALAPUDI SURYA BALA GANESH | 7662304 | 6 | 1261378.6 | 279.7 |
| 260 | MUMMIDIVARAM | MATTAPARTHI SURESH | 4593358 | 1 | 20071.15 | 4.3 |
| 261 | MUMMIDIVARAM | MUMMIDIVARAPU SUBRAHMANYAM | 4536329 | 1 | 30036.83 | 6.5 |
| 262 | MUMMIDIVARAM | NALAMATI LANKA RAJU | 7672006 | 1 | 154305.43 | 40.5 |
| 263 | MUMMIDIVARAM | PAPPULA SRI KIRAN NAIDU | 7644307 | 1 | 85273.37 | 18.4 |
| 264 | MUMMIDIVARAM | PATCHAMATLA VENKATA SOMA RAJU | 7667296 | 5 | 1071662.9 | 233.7 |
| 265 | MUMMIDIVARAM | PATSAMATLA VEERA VENKATA SUBRAHMANYA VARM | 4576674 | 5 | 733859.51 | 161 |
| 266 | MUMMIDIVARAM | RACHA SRINIVASA RAO | 4594983 | 1 | 55380.26 | 12 |
| 267 | MUMMIDIVARAM | SUDARSHNAM KRISHNA NARASIMHACHARYULU | 7380494 | 4 | 212925.57 | 46.1 |
| 268 | MUMMIDIVARAM | VADAGANA KRISHNA | 7676247 | 1 | 94036.24 | 20.3 |
| 269 | MUMMIDIVARAM | VANACHARLA KALYANI | 7588666 | 1 | 44118.64 | 9.5 |
| 270 | MUMMIDIVARAM | VEEDHI SURESH KUMAR | 7670123 | 1 | 69733.17 | 15 |
| 271 | MUMMIDIVARAM | VELISETTI VENKATA DURGA KRISHNA CHYTANYA | 7655612 | 1 | 90214.44 | 19.8 |
| 272 | MUMMIDIVARAM | YEDIDA MADHU CHAKRAPANI | 4609253 | 1 | 171798 | 45.2 |
| 273 | MALIKIPURAM | VUNDAPALLI NAGESWARA RAO | 7630784 | 1 | 75428.02 | 16.2 |
| 274 | PERURU | BULA SURESH KUMAR | 4591410 | 1 | 220906.34 | 47.5 |
| 275 | PERURU | BYRISETTY VENKATA RAMESH | 4579275 | 4 | 360973.97 | 78.7 |
| 276 | PERURU | GOLLAPALLI SANTHI KUMARI | 4577594 | 1 | 99315.6 | 21.4 |
| 277 | PERURU | KASARI DORABABU | 4594766 | 1 | 132755.72 | 28.6 |
| 278 | PERURU | KOLLA RAMA MOHANA RAO | 4527499 | 4 | 654126.9 | 141 |
| 279 | PERURU | KUNA SOMESWARA RAO | 4586131 | 3 | 396891.73 | 86.5 |
| 280 | PERURU | NAREDLA PAPARAO | 4594464 | 1 | 182452.09 | 39.34 |
| 281 | PERURU | ROKKALA SRINIVASARAO | 4574410 | 3 | 265918.46 | 57.9 |
| 282 | PERURU | SOMIREDDI LAKSHMI NARAYANA | 4503759 | 3 | 303786.89 | 71.6 |
| 283 | PERURU | THOLAPU ASIRAYYA | 7605378 | 1 | 21929.34 | 4.9 |
| 284 | AMBAJIPETA | ADABALA SHANKAR BANGARU | 7658908 | 1 | 1023289.9 | 220.3 |
| 285 | AMBAJIPETA | ADABALA VISWAVEER CHIRANJEEVI NAIDU | 7651852 | 1 | 74208.67 | 16 |
| 286 | AMBAJIPETA | ADAPA VENKATA PATTABIRAMAYYA | 7664995 | 3 | 322157.65 | 70.7 |
| 287 | AMBAJIPETA | BOKKA NAGA SIVA KRISHNA | 4592138 | 1 | 132866.85 | 28.6 |
| 288 | AMBAJIPETA | DOMMETI PHANEEDRA | 4593788 | 1 | 92990.44 | 20.1 |
| 289 | AMBAJIPETA | GUTTULA NIRMALA | 4586433 | 3 | 310205.84 | 68.8 |
| 290 | AMBAJIPETA | KAREM DURGA SEKHAR | 4587072 | 1 | 63491.44 | 13.7 |
| 291 | AMBAJIPETA | KOTA SAMPATHA KUMARI | 4592266 | 1 | 57685.26 | 12.4 |
| 292 | AMBAJIPETA | MAHIPALA VENKATRAO | 4572673 | 1 | 88914.86 | 19.4 |
| 293 | AMBAJIPETA | MALLAVARAPU RAVI KUMAR | 4592573 | 1 | 49945.18 | 10.8 |
| 294 | AMBAJIPETA | MATTAPARTHI BHASKARA VENKATA RAMACHANDRA | 4592641 | 1 | 42204.61 | 9.1 |
| 295 | AMBAJIPETA | MATTAPARTHI TRIMURTHULU | 4594067 | 1 | 66474.2 | 15 |
| 296 | AMBAJIPETA | NELAPUDI RAVI KRISHNA | 4592673 | 1 | 93070.12 | 20.8 |
| 297 | AMBAJIPETA | NUKALA GOWRISH | 4583689 | 1 | 102400.17 | 22.5 |
| 298 | AMBAJIPETA | PITANI BALA SRINIVAS | 4586868 | 3 | 255877.28 | 54.8 |
| 299 | AMBAJIPETA | RAVANAM SATYA SARATH | 4594632 | 1 | 92931.72 | 20.1 |
| 300 | AMBAJIPETA | SUNKARA CHINNA RAJARAO | 7668448 | 1 | 885958.17 | 190.5 |
| 301 | AMBAJIPETA | TATIKAYALA NAGARAJU | 7675485 | 1 | 390260.52 | 84.1 |
| 302 | AMBAJIPETA | VAKAPALLI DURGA PRASAD | 4592633 | 1 | 106185.22 | 23 |
| 303 | AMBAJIPETA | VANKA NAGESWARA RAO | 7675068 | 5 | 888792.95 | 191.9 |
| 304 | AMBAJIPETA | YANAMADALA RAGHU KISHORE | 7673000 | 1 | 396448.41 | 85.4 |
| 305 | KOVVURU | GOWTHAM KUMAR JAIN | 7670595 | 1 | 120202.11 | 25.86 |
| 306 | CHAGALLU | GIRIGI LAKSHMAN | 7614853 | 1 | 23103.61 | 5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

EAST GODAVARI 30 October 2023

వార్త

మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.

-గ్రేషియన్

## వీరిది పోరాటం.. వారిది ఆరాటం!


కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లుగా సాకుతానన్నట్లు కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి ఉంది. శిక్షణా తరగతులంటారు, ధర్నాలంటారు, రాస్తారోకోలంటారు, ఛలో కార్యక్రమాలంటారు, నేతల సమావేశాలకు జనాన్ని తీసుకురావాలంటారు ఇలా ఒక్కటేమిటి ఏదోఒక కార్యక్రమంతో పనిభారం పెడుతూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా జీతభత్యం లేని ఈసేవలు ఎన్నాళ్లనుకునే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. అందుకే అన్ని పార్టీల్లోనూ కార్యకర్తలు దిగువ స్థాయికి తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఒక పదవి రాకుండాపోతుందా?అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు నాయకులు కరవై కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్ద పెద్ద పదవులకు ఎదిగారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ మరెందరో కార్యకర్తలు నాయకులుగా ఉద్భవించారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందినవారు ఎందరో కీలకమైన మంత్రిపదవులను చేపట్టి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ఎంతో పేరు తెచ్చుకున్నారు. అంతెందుకు తెలంగాణ పోరులో అలుపెరగని పోరాటం చేసి ఎందరో సామాన్య కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత శాసనసభ్యులుగా, మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ రాను రాను పరిస్థితులు మారిపోతున్నాయి. ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానాలతో పదవులకు ఎంపిక చేసే కాలం చెల్లిపోయింది. ఆర్థికస్తోమత ఉందా? ఖర్చుపెట్టగల శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడి తోకగా, బాకాగా వ్యవహరిస్తున్నారని చూస్తున్నారే తప్ప ప్రజలకు అంకితభావంతో పార్టీ ప్రతిష్టకు కృషి చేసేవారిని పట్టించుకునే రోజులుపోయాయి. రాజకీయం ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడిపెట్టడం, ఆ పెట్టుబడిని రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా విషవలయంగా ఏర్పడింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ వలయంలో నెగ్గుకురాగలుగుతున్నారు. కార్యకర్తలు ఆవైపు కన్నెత్తి చూసే ధైర్యంకూడా చేయలేకపోతున్నారు. దీనికి తోడు ఇప్పుడు మరొక సంప్రదాయం వికృత రూపం దాలుస్తున్నది. వారసులను దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక కుటుంబంలోనే ఇద్దరికి సీట్లు ఇచ్చే సంప్రదాయానికి మంగళం పాడాలని కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్‌లో జరిగిన సమావేశంలో తీర్మానించింది. కానీ ఆ తీర్మానాన్ని కొంతమేరకు పాటించినా పూర్తిగా ఆచరించలేకపోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరగబోతున్న ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన వారికి సీట్లు ఇవ్వని పరిస్థితుల నుంచి తప్పించుకోలేకపోయారు. అంతేకాదు ఇతర పార్టీల్లో ఉన్నవారిని రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానించి ఇద్దరికి టిక్కెట్లు ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీయే కాదు. దాదాపు అన్ని పార్టీలు ఇదే సంప్రదాయంలోనే కొనసాగుతున్నాయి. గెలుపే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. వారసుల రాజకీయం పెరగడంతో కార్యకర్తల్లో నిరాశా నిస్పృహలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో వారసుల ప్రవేశాన్ని చూస్తే ఇక సామాన్య కార్యకర్తలకు శాశ్వతంగా అవకాశాలు ఉండవేమోనన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీనికితోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. ఇది కార్యకర్తలకే కాదు కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా సవాల్‌గా పరిణమిస్తున్నది. కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది పరిస్థితి. మింగలేక, కక్కలేక మానసికంగా నలిగిపోతున్నారు. సినిమా గ్లామర్‌ముందు తమ రాజకీయ అనుభవం, సేవ, ప్రజాసంబంధాలన్నీ దిగదుడుపుగా తయారవుతున్నాయనే ఆందోళన చాలామంది నేతల్లో కన్పిస్తున్నది. మారిన కాలానుగుణంగా రాజకీయాల అర్థం కూడా మారిపోయింది. రాజకీయ పదవుల పరమార్థం, లక్ష్యం, రూటు మారింది. ఎంత సంపాదించారనే చూస్తున్నారు తప్ప ఎలా సంపాదించారనే విషయం పట్టించుకునే పరిస్థితులు కన్పించడంలేదు. లక్ష్మీపుత్రులు పార్టీలోకి వస్తుంటే రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానం పలికి కోరిన టిక్కెట్లు ఇచ్చి అందలమెక్కించే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాల్లో సినిమా గ్లామర్ ఈ రోజు కొత్తగా ప్రారంభమైందని చెప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారపార్టీగా ఉన్న వ్యతిరేకతను తన సినిమా గ్లామర్‌తో కలిపి ప్రజాభిమానాన్ని సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు. అంతకుముందు చాలా మంది సినిమా ప్రముఖులు రాజకీయాల్లోకి ప్రవేశించినా ఒంగోలు పార్లమెంటు స్థానానికి 1967లో కొంగరజగ్గయ్య పోటీ చేసి ఎంపికయ్యారు. అయితే సినిమా గ్లామర్ ఉపయోగించుకొని రాజకీయ రంగంలోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలిని ఆయన పద్యరూపంలో తెనుగీకరించారు. సాహితీ రంగంలో ఆయనకున్న ప్రావీణ్యతను విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటికాంగ్రెస్ నాయకులు కొత్తరఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యంతో టిక్కెట్ కేటాయించారు. ఆయన రాజకీయ ప్రవేశంపట్ల ఆనాడు ఎలాంటి హంగామా, ఆర్భాటాలు లేవు. అలాగే పదవీ అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తమ వారసుడిగా తన కుటుంబ సభ్యులను ఎవ్వరిని ఆ ప్రాంత ప్రజలపై రుద్దేందుకు జగ్గయ్య ప్రయత్నించలేదు. అంతేకాదు తన ఎన్నికల్లో ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌ను రమ్మని కోరలేదు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఎవరిని ఎలా, ఎక్కడ ఉపయోగించుకోవాలనేదే లక్ష్యంగా పార్టీలు అడుగులు వేయడమే దురదృష్టకరం. ఏదిఏమైనా ఎంత కాలమీ కంచిగరుడసేవ అంటూ కార్యకర్తలు నిరాశా నిస్పృహల్లోనే మునిగితేలుతున్నారు.

ఒక్క శత్రువు కూడా లేని వాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.



ఆల్ఫ్రెడ్ టెనిసన్

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### విద్యార్థుల పేర్ల తొలగింపు వివాదం

బీహార్ రాష్ట్రంలో పాఠశాలకు హాజరుకాని లక్షలాది మంది విద్యార్థుల పేర్లను పాఠశాల నుంచి తొలగించాలని తీసుకున్న నిర్ణయంపై వివాదం కొనసాగుతుంది. బీహార్‌లో ఉన్న 75వేలపైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్ని నెలలుగా హాజరు శాతంతగ్గుతుంది. దీంతో పాఠశాలలను తనిఖీచేసిన విద్యాశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి వరుసగా 15రోజులపాటు పాఠశాలకు హాజరు కాలేకపోయినా, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకున్నా, సంక్షేమ పథకాల లబ్ధికోసం చేరి పాఠశాలకు రాకపోయిన విద్యార్థుల పేర్లను గుర్తించి తొలగించాలని సూచించారు. సర్వే చేసిన అధికారులు దాదాపు 20.6లక్షలమంది పేర్లను తొలగించారు. వీరిలో వచ్చేయేడాది బోర్డు పరీక్షలు రాయాల్సిఉన్న 2.66 లక్షల మందికూడా ఉన్నారు. ఈచర్యను విద్యార్థులు, తల్లి దండ్రులు తప్పుపడుతున్నారు. ఈ విషయంపై పునరాలోచన జరగాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్ల నిర్మాణం వెంటనే జరగాలి

చాలా చోట్ల బిటి రోడ్లనిర్మాణం కోసం కంకర వేసి పెట్టారు. కంకర అలాగే ఉండటంవల్ల ఆరోడ్లపై తిరిగే వాహనాలు దెబ్బతింటున్నాయి. బిటి రోడ్ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి అవి పూర్తిఅయ్యే విధంగాచూడాలి. ప్రజలకు ఎదురవుతున్న అవస్థతలను ప్రభుత్వ యంత్రాంగం గమనించి సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేసి మట్టి రోడ్లు, బిటి రోడ్లుగా అయ్యేవిధంగా చూడాలి. అలాగే చాలాప్రాంతాలలో బిటి రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేస్తే ప్రజలు పడుతున్న అవస్థలుతొలగిపోతాయి. నిత్యంప్రజలు ప్రయాణించేసేరోడ్లను బాగుచేయాల్సిన బాధ్యతప్రభుత్వంపై ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఫార్మసీ రంగంలో లొసుగులు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గతకొన్నేళ్లుగా 1094 నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-ఎన్.రాములు, తిరుపతి

### మూడేళ్లు అయినా మారని ధరణి

సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో అన్ని రాజకీయ పార్టీలు దాన్ని రద్దు చేస్తామని ప్రకటిస్తుంటే, దాన్ని సృష్టించి ఆర్థిక వనరుగా వాడుకుంటున్న అధికార బిఆర్ఎస్ మాత్రం దాని టాపిక్ తీయకుండానే ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం, ప్రచారంచేయడం ఆశ్చర్యంకలిగిస్తోంది. ధరణి ప్రారంభించి మూడేళ్లు అయినా ఇప్పటివరకు ఇంకా 30 సమస్యలతో వెబ్ సైట్ కొట్టుమిట్టాడుతోంది. ధరణిసమస్యలతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ధరణిని ప్రభుత్వం ఆధునీకరించి దానిలోని మాడ్యూల్ తప్పుల్ని సరిదిద్దాలి. లేదంటే పూర్తిగారద్దుచేసి పాతపద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### అప్పు చేసి పప్పు కూడు

తెలంగాణలోఉచితాలు మరీఎక్కువగా ఉన్నాయి. దళితబంధు, రైతుబంధు, ఆ బంధు, ఈబంధు అంటూ రకరకాల బంధుల పేరుతో కెసిఆర్ అందరికి డబ్బులు ఇచ్చేస్తున్నారు. ఇదీకాక సంక్షేమపథకాల కోసం చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. తాము ఉచితాలకు వ్యతిరేకం అని చెబుతూనే బిజెపి కూడా ప్రజలకు తాయిలాలు అందించే ప్రయత్నాలు చేస్తోంది. కెసిఆర్ లానే ఆ పార్టీ కూడా ప్రజలకు డబ్బులను ఇస్తోంది. రైతులకు, మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులువేస్తోంది. సంక్షేమ పథకాలు అందిస్తోంది. ఓట్లకోసమో, అధికారంకోసమో ప్రజలపై ప్రేమ ఉన్నట్టు నటిస్తోంది. ఎన్నికల ముందు ఇబ్బడిముబ్బడిగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. కెసిఆర్ అందరికి అన్ని చిటికెలో అందచేస్తున్నారు. అయితే తమ సొంత డబ్బుతో కాదు. అప్పు చేసి లెక్కలేనన్ని ఉచిత సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం ఇన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఏంటి?

-మిథునం, హైదరాబాద్

### నాయకుల తీరు మారాలి!

నాయకులు అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈ రోజు మీరు అనుభవించే పదవులు శాశ్వతం కాదు. వాటిని అడ్డం పెట్టుకొని, మీ సొంత సొత్తుగా భావించి సామాన్య, పేద ప్రజానీకంపై ఎవరైనా నాయకులు అరాచకాలు చేస్తే అయిన దానికి కానిదానికి వేధింపులకు గురిచేస్తే మాత్రం మీరు ప్రజల దృష్టిలోఒక దౌర్జన్యకారులుగా, అప్రజాస్వామిక శక్తులుగా, అభివృద్ధి నిరోధకులుగా మిగిలిపోతారు అనేది ఎవరు కాదనలేని అక్షర సత్యం. కాబట్టి అలాంటి దయనీయమైన పరిస్థితి రాకుండా ప్రజల ఆధారాభిమానాలు ఎల్లవేళలా లభించాలి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాలక విధానాలతో దిగజారుతున్న వైద్యవిద్య ప్రతిష్ట

*ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి. ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది.*



తండ సదానందం

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఆరోగ్యవంతులుగా ఉన్నా వారితోనే ఆరోగ్యవంతమైన సమాజం, తద్వారా దేశాభివృద్ధి పెంపొందించబడుతుంది. అనారోగ్యవంతమైన సమాజంతో దేశాభివృద్ధి మందగిస్తుంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అత్యుత్తమ వైద్యవిద్య విధానం పటిష్టంగా, పక్కాప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినదిగా ఉండాలి. మనదేశంలో వైద్యవిద్య విధానాన్ని చక్కదిద్దేందుకు విధి విధానాలను నియంత్రించేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను 1933లో స్థాపించారు. నీతి ఆయోగ్ సిఫారసుల మేరకు సెప్టెంబర్ 2020లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి జాతీయ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిషన్ ఏర్పాటు నుండి గత విధానాలను సాఫీగా నడుస్తున్న పద్ధతిని తలకిందులు చేసేవిధంగా అనేక అసంబద్ధ విధి విధానాలు ప్రకటించడం, అభాసుపాలవుతూ వెనక్కి తీసుకోవడం తరచుగా జరుగుతుంది. ఈ అసంబద్ధ విధానాలను భరించలేక వైద్య విద్యార్థులు కోర్టుమెట్లు ఎక్కుతున్నారు. దీంతో ప్రతి ప్రక్రియలో జాప్యంపెరిగింది. కొన్నిసార్లు విలువైన విద్యాసంవత్సరాలు కోల్పోవడం జరుగుతుంది. మనదేశంలో 29 రాష్ట్రాలు 8 కేంద్రపాలిత ప్రాంతాలు కలవు. వైద్యవిద్య ప్రవేశాల కోసం గతంలో ఏ రాష్ట్రంవారు, ఆ రాష్ట్ర పరిధిలోనే వారు అనుసరిస్తున్న విద్యా విధానం ప్రకారం సొంతంగా ప్రవేశపరీక్షలు నిర్వహించి, ఆ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రపరిధిలోని రిజర్వేషన్ల ప్రకారం ప్రవేశం కల్పించే వారు. ప్రవేశపరీక్ష స్థానిక భాషలో విద్యార్థులు చదివిన మాధ్యమం ప్రకారం ఉండేది. ఈ విధానంలో గ్రామీణ ప్రాంతాల వారుకూడా పోటీపడే అవకాశం ఉండేది. ప్రస్తుతం దేశమంతా ఒకేస్థాయి పరీక్ష నిర్వహించుటకు నీట్ యూజి, నీట్ పిజి పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. నీట్ యూజి పరీక్షలలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వారు రాణించలేకపోతున్నారు. నీట్ కేవలం పట్టణ ప్రాంతాలవారికి అనుకూలంగా ఉందనే విమర్శలు కూడా తలెత్తుతున్నాయి. దీంతోతమిళనాడు రాష్ట్రం నీట్ పరీక్ష నుండి తమను మినహాయించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఆది నుంచి కూడా నీట్ ప్రవేశ పరీక్షను వ్యతిరేకిస్తూ వస్తుంది. ఈ యేడాది నీట్ దరఖాస్తులపరంగా తమిళనాడు మూడో స్థానంలో నిలిచినా ఉత్తీర్ణులైన వారిలో ముఖ్యంగా ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్నవారిలో 30 శాతం మాత్రమే ఉన్నారని, 99 శాతం మంది కోచింగ్ సెంటర్లలో ఫీజులు చెల్లించి శిక్షణ తీసుకున్న వారికే సంవత్సరాల తరబడి కూర్చొని చదివిన వారే ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉందని పరిశీలనలు చెబుతున్నాయి. కనుక నీట్ గ్రామీణ విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేసే విధంగా ప్రతిబంధకంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నీట్ అర్హత సాధించలేక ఎందరో విద్యార్థులు దేశవ్యాప్తంగా బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత విషాదకరం. ఒక తమిళనాడు రాష్ట్రంలోనే నీట్ అర్హత సాధించలేదని ఆందోళనతో తీవ్రఒత్తిడితో 16 మంది ప్రాణాలు తీసుకున్నారని ఆ రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అందువల్ల తమిళనాడు రాష్ట్రాన్ని నీట్ నుండి మినహాయించాలని తీవ్ర ఉద్యమంకొనసాగుతుంది. డిఎంకె ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీట్ ఎగ్జాంపై మద్రాస్‌హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఏకేరాజన్ ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నీట్‌ప్రవేశ పరీక్ష వైద్య విద్యలో ప్రవేశించేందుకు ఒక గుదిబండగా మారిందని తేల్చివేసింది. నీట్ పాఠ్యాంశాలకు రాష్ట్రబోర్డు ప్రణాళికలకు చాలా వ్యత్యాసం ఉందని, ఇలా వేర్వేరు విధానాల్లో చదవడం కష్టతరమని నీట్ ప్రవేశపరీక్ష సామాజిక న్యాయానికి విరుద్ధంగా నిర్వహిస్తున్నారని, భారతదేశానికి పనికిరాదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నీట్ ప్రవేశపరీక్షను వ్యతిరేకిస్తున్న తరుణంలో నీట్ 2024 పరీక్షకు ఒత్తిడి తగ్గించేందుకని సిలబస్ కుదింపు చేయడం కోస



మెరుపు. నీట్‌పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి కౌన్సిలింగ్ దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉంటుంది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో ప్రభుత్వ కళాశాలలోని సీట్లలో 15 శాతం సీట్లను ఆల్ ఇండియా కోటాలో భర్తీ చేస్తారు. ఈ భర్తీ చేసే విధానం అయోమయంగా, పారదర్శకంగా ఉండడం లేదు. రిజర్వేషన్ల నిబంధనలు సరిగ్గా పాటించడం లేదు. సీట్ల భర్తీకోసం దేశవ్యాప్తంగా వెబ్‌ఆప్షన్స్ పెట్టుకోవడం పెద్ద ప్రహసనం. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. ఏమైనా సందేహాలు ఉంటే వాటిని తీర్చుకునే మార్గం ఏమీ లేదు. కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు వెబ్‌సైట్లుసరిగా పనిచేయకపోయినా విలువైనసమయం, డబ్బు, సీటు అన్ని కోల్పోవల్సివస్తుంది. గత సంవత్సరం ఒబిసిలకు 27శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని, ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పలుమార్లు ప్రధానమంత్రి చెప్పినను పాటించినట్లు కనబడడంలేదు. ఢిల్లీ కేంద్రంగా ఈ కౌన్సిలింగ్ నిర్వహించడంతో ప్రతిభ కలిగిన వారు మంచి ర్యాంక్‌వచ్చినవారు రిజర్వేషన్ ఫలాలను పొందాలనుకున్నవారు సాధ్యపడక ఆల్ ఇండియా కోటాలో మంచి కాలేజీలో సీటు పొందలేకపోతున్నారు. గతంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాలేజీల అనుమతి శాస్త్రీయంగా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే ఆ కాలేజీకి అనుమతినిచ్చి అడ్మిషన్ల ప్రక్రియలో చోటుకల్పించేది. కానీ ప్రస్తుతం జాతీయ వైద్యకమిటీ కాలేజీలకు అనుమతి ఇచ్చే నియనిబంధనలలో పలు సడలింపునిచ్చింది. గత విధానం ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియకు ముందే తనిఖీచేపట్టి తగిన ప్రమాణాలు నియమనిబంధనలు అనుసరించి అన్ని వసతులు కలిగిన కాలేజీలకే అడ్మిషన్లు చేసుకునే అవకాశంకల్పించేది. కానీ గత విద్యాసంత్సరం నుండి కాలేజీల నుండి అడ్మిషన్ల ప్రక్రియకు ముందుగా హామీపత్రాలు తీసుకొని అనుమతిస్తారు. అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఆ హామీ పత్రాల మేరకు కాలేజీలో వసతులు ఉన్నాయో లేవో తగినంత మంది ప్రొఫెసర్లు ఉన్నారో లేదో అని పరిశీలించి సరిగ్గా లేనట్లయితే అనుమతి నిరాకరించడం జరుగుతుంది. వాటిలో చేరిన వారిని వేరే కళాశాలలో సర్దుబాటు చేయవలసిందిగాజాతీయ వైద్య కమిషన్ ఆదేశాలు ఇస్తుంది. ఇది చాలా ఇబ్బందికరమైన అంశం. కాలేజీ యాజమాన్యాలు కోర్టుకెక్కుతున్నాయి. మిగతా కళాశాలలో సర్దుబాటు చేయడానికి ఆరోగ్య విశ్వవిద్యాలయాలు తత్సారం చేస్తున్నాయి. కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు చెల్లించిన ఫీజులను చెల్లించడానికి నిరాకరిస్తున్నాయి. పిజి వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా వైద్యవిద్య ప్రతిష్టను దిగజార్చేదిగా ఉండడం ఆశ్చర్యకరం. అన్ని విభాగాల్లోనూ సీట్లు భర్తీ కావడం లేదని 100 శాతం సీట్ల భర్తీ లక్ష్యంగా నీట్ పిజి 2023 కౌన్సిలింగ్ అర్హత సున్నా కటాఫ్‌గా చేయడం జరిగింది. దీంతో 800 మార్కులకు నిర్వహించిన పరీక్షలో ఎటువంటిమార్కులు సంపాదించకపోయినా సీట్ల కోసం కౌన్సిలింగ్‌లో పోటీ పడగలిగే అవకాశం అభ్యర్థికి దక్కింది. దేశంలో కొత్త కాలేజీల ఏర్పాటుకు జనాభాతో లింకు పెట్టడం విడ్డూరం. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 100 సీట్లతో మాత్రమే నూతన మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని నిర్ణయం. దేశవ్యాప్తంగా ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో తీవ్ర కలకలం చెలరేగింది. తెలంగాణలో 3.5 కోట్ల జనాభాకు 3500 సీట్లుమాత్రమే ఉండాలి. కానీ ప్రస్తుతం మనరాష్ట్రంలో 56 ప్రభుత్వ ప్రైవేట్ కాలేజీలలో మొత్తం 8515 ఎంబిబిఎస్‌సీట్లు ఉన్నాయి. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా 74 కాలేజీలు, కర్ణాటకలో70, ఉత్తరప్రదేశ్‌లో 68, మహారాష్ట్రలో 67 కాలేజీలున్నాయి. కనుక ఇక ముందు ఈ రాష్ట్రాలలో కాలేజీలు నెలకొల్పడానికి అనుమతి లభించదు. ఎన్ఎంసి తాజా నిబంధనల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలుగచేస్తుంది. అదనపు మెడిసిన్ సీట్ల అవసరం ఉన్నప్పుడు దానిని తీర్చేందుకు స్తోమత కలిగిన రాష్ట్రాలు ముందుకు వస్తున్నప్పుడు తాజా నిబంధనతో ప్రతిబంధకాలు సృష్టించడం ఎందుకు? ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి. ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది. ●

# నిరుద్యోగులకు భరోసా కల్పించేదెవరు?

ఫిరోజ్ ఖాన్

భయంతోనో, ఒత్తిడితోనో, ఆందోళనతోనో చేసుకునే ఆత్మహత్యలన్నీ సామాజిక హత్యలే అంటాడు ఫ్రెడరిక్ ఎంగెల్స్. దేశంలో, రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు చూస్తుంటే ఇవి నిజమేననిపిస్తున్నది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదు. సరైన సొల్యూషన్స్ చూపించాల్సిన విపక్షాలు, దీన్ని రాజకీయ అంశంగా వాడుకుంటున్నాయి. దీంతో యువతలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. అయితే ఈ సూసైడ్స్‌ను ఆపడానికి, నిరుద్యోగుల్లో భరోసా కల్పించడానికి చేపట్టాల్సిన చర్యలపై మాత్రం సరైన చర్చలు జరగడం లేదు. దేశంలో ప్రతియేడు నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. దీనిపై పార్లమెంట్ స్థాయి సంఘం సైతం ఆందోళన వ్యక్తంచేసింది. రైతుల ఆత్మహత్యలను జాతీయ సంక్షోభంగా అభివర్ణిస్తున్నప్పటికీ విద్యార్థుల మరణాలు మాత్రం ఎవ్వరిదృష్టినీ ఆకర్షించడం లేదని పేర్కొంది. కాగా 1995 తర్వాత నిరుద్యోగుల ఆత్మహత్యలు రెట్టింపయ్యాయి. నేషనల్ రికార్డుబ్యూరో విడుదలచేసిన డేటా ప్రకారం 2019లో దేశవ్యాప్తంగా 1,39,123 మంది ఆత్మహ్యాలు చేసుకోగా, వీటిలో 14,019 మంది నిరుద్యోగులే ఉన్నారు. 2018లో 1,34,516 మంది ఆత్మహత్య చేసుకోగా, వీటిలో 12,936 (9.6శాతం) నిరుద్యోగులు ఉన్నారు. 2017లో 1,29,788 మంది ఆత్మహత్య చేసుకున్న వారిలో నిరుద్యోగుల శాతం 8.2 కాగా, 2014లో 7.5 శాతముంది కాగా, 2021లో రైతుల ఆత్మహత్యల సంఖ్య 10,881ఉంటే ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య 13089 ఉందని పార్లమెంట్ స్థాయి సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో 80,039 పోస్టులు ఖాళీలున్నాయని సిఎం ప్రకటించారు. 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించారు. మొత్తంగా ఈ రెండు కలుపుకుని 91,142 పోస్టులు భర్తీ అవుతాయని చెప్పారు. ఆ తర్వాత వరుసగా గ్రూప్స్, టీఆర్టీ, ఎస్ఐ, కానిస్టేబుల్‌సహా వివిధ పోస్టులకు నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ మొదలైంది. పరీక్ష నిర్వహించిన తర్వాత పేపర్‌లీకేజీ కారణంగా గ్రూప్ -1 రద్దయింది. ఆ తర్వాత మరోసారి పరీక్ష నిర్వహించగా, బయోమెట్రిక్ తీసుకోలేదన్న వివాదంతో మరోసారి పరీక్షను రద్దుచేయాలని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-2 పరీక్ష ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడింది. నవంబర్‌లో జరగాల్సిన డిఎస్సీని కూడా వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అన్ని రకాల పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న సుమారు 30 లక్షల మంది నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నది. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి ఆ తర్వాత పట్టించుకోవడం మానేస్తున్నాయి. గత ఎలక్షన్ టైమ్‌లో నిరుద్యోగ యువతకు రూ.3,016 భృతి ఇస్తామని బిఆర్ఎస్ హామీ ఇచ్చింది. 2019-20 బడ్జెట్‌లోరూ.1,810 కోట్లుకేటాయించినా ఆ తర్వాత ఆ హామీని నెరవేర్చలేకపోయింది. దీంతో యువతను ఓటు బ్యాంకుగా చూస్తున్న వివిధ పార్టీలు, ఈ ఎన్నికల సమయంలోనూ అనేక హామీలు ఇస్తున్నా, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అనే మీమాంసలో యువత ఉన్నది. పార్లమెంట్ స్థాయి సంఘం సూచించిన విధంగా పోటీ పరీక్షల్లో విఫలమైనవారికి ప్రభుత్వాలు ప్రత్యేకకౌన్సెలింగ్ సెంటర్ల అందుబాటులో ఉంచితేమంచిది. అలాగే మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేకఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరమున్నది. మరోవైపు ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలు, ధోరణులను కనిపెట్టడానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఏ సమస్యకైనా ఆత్మహత్య అనేది పరిష్కారం కాదని యువతలో నమ్మకం నింపగలిగేది సమాజం మాత్రమే. ●

# త్రిముఖ పోటీలో ఎవరికి ఎవరు బి టీం?

డాక్టర్ తిరునావరి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో రాజకీయ పార్టీల విమర్శలలో బి టీం అనే విమర్శ ప్రధానంగా విస్తృతంగా వినపడుతుంది. ఈసారి ఎన్నికలలో బి టీం అనే ప్రధాన విమర్శనాస్త్రం ఏ పార్టీకి నష్టం చేయబోతుంది, ఏ పార్టీ లాభపడుతుందనే చర్చ కూడా రాజకీయ వర్గాలలో జరుగుతుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ద్విముఖ పోరుజరగడం వలన పెద్దగా ఇలాంటి ఆరోపణలు రాలేదు. కానీ మూడోసారి జరగబోతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖపోరు జరగబోతున్న నేపథ్యంలో గతంలో వినపడిన కోవర్టులు అనే విమర్శస్థానంలో బి టీం అనే విమర్శ గేమ్‌చేంజర్‌గా మారబోతుందా అనే విశ్లేషణలుకూడా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధాన పోటీదారులైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలు ఇప్పటికే ప్రారంభమైన ప్రచారంలో బి టీం అనే విమర్శను పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళుతున్నాయి. మూడు పార్టీలు ఒకరిపై ఒకరు బి టీం అనే ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలలో కూడా ఈ విషయంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. బిఆర్ఎస్‌కి బిజెపికి మధ్య అంతర్గత ఒప్పందం ఉంది. బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపికి బి టీంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లగలిగింది. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ఆరోపణలుఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కుమార్తె కల్వకుంట్ల కవితను అరెస్టు చేయకపోవడానికి ప్రధాన కారణం రెండు పార్టీల మధ్యఉన్న అవగాహన అని కాంగ్రెస్‌పార్టీ ప్రధానంగా ఆరోపిస్తుంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అవగాహనతో పనిచేస్తున్న బిఆర్ఎస్, ఎంఐఎంల బంధాన్ని కూడా చూపెడుతూ బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలో కాంగ్రెస్‌ని ఓడించడానికి ఎంఐఎం భారతీయ జనతాపార్టీకి సహకరించిందనే ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రెండుబిజెపికి బి టీంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు బిఆర్ఎస్, ఎంఐఎంలు బిజెపికి బి టీంగా వ్యవహరిస్తున్నాయి అని బలంగా ప్రచారంచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న బి టీం ఆరోపణలను బిజెపి తిప్పి కొట్టలేకపోతుందనే అభిప్రాయం రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులైన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, వినయ్ నాయర్, సంజయ్ సింగ్‌లను అరెస్టు చేసి కవితను అరెస్టు చేయకపోవడంతో బిజెపిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. అయితే బి టీం ఆరోపణలను తిప్పి కొట్టడానికి గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రాష్ట్రస్థాయిలో పొత్తుపెట్టుకుని ప్రభుత్వాలలో భాగస్వాములైన విషయాలను బయటకు తీస్తూ కాంగ్రెస్ బిఆర్ఎస్, ఎంఐఎం డిఎన్ఏ ఒక్కటే అని బిజెపి విమర్శిస్తుంది. బిఆర్ఎస్‌తో బిజెపి ఎప్పుడు కలిసే అవకాశంలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా పదేపదే ప్రస్తావించాల్సి వస్తుందంటే బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే ఆరోపణ బిజెపిని ఎంత ఉక్కిరిబిక్కిరి చేస్తుందో అర్థంచేసుకోవచ్చు. తెలంగాణ నుండి వచ్చిన డబ్బులతోటే కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలుపులో బిఆర్ఎస్‌సహకరించింది అనే విమర్శలను సాక్షాత్తు ప్రధానమంత్రి చేస్తుండటం విశేషం. బిఆర్ఎస్ బిజెపికి బి టీం అని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు బిఆర్ఎస్ కాంగ్రెస్‌కి బి టీం అని బిజెపి చేస్తున్న ఆరోపణల మధ్య బిఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది. కాబట్టే మేము ఎవరికీ బి టీం కాదు. మేము ప్రజలకి ఏటీం అనే సమాధానాన్ని చెప్పే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తుంది. తెలంగాణలో మేమే బలమైన పార్టీ కాబట్టి బిజెపితో కానీ కాంగ్రెస్‌తో కానీ అవగాహనకి రావలసిన అవసరం మాకు లేదని బిఆర్ఎస్ వాదిస్తుంది. రెండు పార్టీలకు సమదూరం పాటిస్తున్నాం కాబట్టే అటు ఎన్డీయే కూటమికి ఇటు ఇండియా కూటమికి దూరంగా ఉంటున్నామని చెబుతూ బి టీం ఆరోపణల నుండి బయటపడటానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. రాహుల్ బి టీం ఆరోపణలను తిప్పి కొట్టే క్రమంలో కాంగ్రెస్ పార్టీకి దేశానికి సి టీం అని బిఆర్ఎస్ విమర్శిస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖ పోరు జరగబోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు బిజెపి, కాంగ్రెస్ మధ్య చేలకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే బలమైన విమర్శని తన రాజకీయ అస్త్రంగా పదేపదే ఉపయోగిస్తుంది. వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలకుపైగా అధికారంలో ఉన్న పాలక బిఆర్ఎస్‌పై సహజంగా ప్రజలలో కొంత వ్యతిరేకత ఏర్పడుతుంది. ఆ వ్యతిరేక ఓట్లలో చీలిక ఏర్పడితే మళ్లీ అధికార పార్టీకి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. కాబట్టి కాంగ్రెస్ వేస్తున్న ఎత్తుగడలలో బిటీం కీలకమైంది. ఓటు బిఆర్ఎస్‌కి వేసినా బిజెపికి వేసినా ఒకటే. రెండుపార్టీలు కలిసి పని చేస్తున్నాయి అని ప్రజలలోకి తీసుకుపోగలిగితే మెజార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు తన సొంతం చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందుకే బి టీంని ప్రచారాస్త్రంగా వాడుకుంటుంది. అయితే ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే కర్ణాటక ఎన్నికలలో జనతాదళ్ సెక్యులర్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని చీల్చలేకపోయింది. కాబట్టి కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాలు పనిచేయలేదని ప్రజలు భావించిన పక్షంలో ఎన్ని పార్టీలు పోటీ చేస్తున్నా ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఓడించడానికి ఎవరైతే బలంగా పనిచేస్తారోవాళ్లకు ఓటు వేసినటువంటి ఉదంతాలను చూశాం. ఇదే విధానం అన్ని సార్లు నిజమవుతుందని కూడా చెప్పలేం. గుజరాత్ ఎన్నికలలో ఆమ్‌ఆద్మీ పార్టీ చీల్చిన ఓట్లతో కాంగ్రెస్‌పార్టీ ఘోరమైన పరాజయాన్ని పొందింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండటానికి వేస్తున్న బి టీం ఎత్తుగడ కూడా ఎంత వరకు ఫలిస్తుందో ఎన్నికల ఫలితాలు వరకు వేచి చూడాల్సిందే. ఎవరు ఎవరికి బి టీం అనే గందరగోళ విషయాన్ని ఏపార్టీ ఏ విధంగా ప్రజలను నమ్మిస్తుంది. కానీ బలమైన త్రిముఖ పోరు జరిగి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ రెండు పార్టీలు కలిసి ముందుకు వస్తాయనేది ఆసక్తికరమైన అంశమే. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిపార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకి కలిసే అవకాశమే లేదు. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనే విషయం కూడా ఆసక్తి రేపుతుంది. బి టీం ఆరోపణలలో కేంద్రంగా మారిన బిఆర్ఎస్ పార్టీ రేపు ప్రభుత్వ ఏర్పాటులో కూడా కీలకంగా మారే అవకాశం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలు పుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సందర్భంలో ఈసారి గెలిచే పార్టీకి రాజకీయంగా అటు రాష్ట్రంలోనూ ఇటు దేశంలోనూ కలిసి వచ్చే అంశమే. ●

# కేరళలో పేలుళ్లు.. ఢిల్లీ, ముంబాయి నగరాలలో హై అలర్ట్

## హైదరాబాద్‌లో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కేరళలో ఒక వర్గాన్ని టార్గెట్ చేసి ఆదివారం ఉదయం జరిగిన వరుస పేలుళ్ల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఆర్థిక రాజధాని ముంబాయిలో హైఅలర్ట్ ప్రకటించారు. ఇజ్రాయిల్‌పై దాడిచేసిన హమాస్ ఉగ్రవాద సంస్థకు అనుకూలంగా కేరళలో శనివారం నాడు ర్యాలీ జరగడం, ఈ ర్యాలీలో గాజా స్ట్రిప్ నుంచి హమాస్ నేత ఒకరు వర్చువల్‌గా మాట్లాడిన మరుసటి రోజే కేరళలో మూడు వరుస పేలుళ్లు సంభవించడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపిం ది. హమాస్‌కు అనుకూలంగా కేరళలో ర్యాలీ జరగడంపై బిజెపితో సహా పలు పార్టీలు విమర్శలు చేయగా దీనిపై కేంద్ర హోం శాఖ ఆరాతీస్తున్న తరుణంలోనే ఈ పే లుళ్లు జరిగాయి. కేరళలోని కొచ్చి నగరానికి పది కిలోమీటర్ల దూరంలో గల కలమస్సెరీ పట్ట ణంలో జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్, ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఒకవర్గంవారు శుక్రవారం నుంచి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమం ఆదివారంతో ముగియనుండగా చివరి రోజు ప్రార్థనలు ఉదయం తొమ్మిది గంటలకు మొదలు కాగా ఆ సమయంలో రెండువేల మంది వరకు అక్కడ వున్నారు. టిఫిన్ బాక్స్‌లో అమర్చిన ఐఈడీబాంబు ఉదయం తొమ్మిది గంటల 40 నిమిషాల సమయంలో పేలింది. ఈ సమయంలో ఈ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు వేల మంది కళ్లు మూసుకుని ప్రార్థనలు చేస్తున్నారు. ఒకదాని తరువాత ఒకటి వరుసగా మూడు సార్లు పేలుళ్లు సంభవించినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ పేలుళ్లలో మొదటిది తీవ్రంగా వుండగా మిగతా రెండు స్వల్పంగానే వున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా 36 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి తీవ్రంగా వుంది. కాగా ఈ పేలుళ్ల తరువాత కేంద్ర హోంశాఖ ఒక్కసారిగా అప్రమత్తమై జాతీయ దర్యాప్తుసంస్థ అధికారులతో పాటు నేషనల్ సెక్యూరిటీ గార్డులను రంగంలో దింపి విచారణకు ఆదేశించింది. ఈ పేలుడు ఇజ్రాయిల్ దేశస్తులకు వ్యతిరేకంగా జరిగినట్లు కేంద్ర హోంశాఖ అనుమానిస్తోంది. దీంతో ఢిల్లీతో పాటు ముంబాయిలో ఇజ్రాయిల్ దేశస్తులు వుండే ప్రాంతాలలో భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ రెండు నగరాలలో ఇజ్రాయిల్ వాసులు వుండే ప్రాంతాలలో భద్రతను పెంచడంతో పాటు ఆదేశానికి చెందిన వారు ఒంటరిగా బయటకు రావద్దని హెచ్చరించారు. గతంలో గణతంత్ర దినోత్సవం సమయంలో ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం అధికారుల కారువద్ద పేలుడు జరగడం తెలిసిందే. హై సెక్యూరిటీ జోన్‌గా పిలువబడే ఢిల్లీలోని ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు వుండే ప్రాంతంలో జరిగిన ఈ పేలుడు అప్పట్లో సంచలనం రేపింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకున్నా భద్రతా వైఫల్యం వెలుగు చూసింది.

### నిందితుడి లొంగుబాటు

కేరళలో వరుస పేలుళ్ల ఘటనలో నిందితుడు డోమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు. త్రిసూర్ రూరల్‌లోని కొడకరా పోలీసు స్టేషన్‌లో మార్టిన్ ఆదివారం సాయంత్రం లొంగిపోయినట్లు కేరళ శాంతిభద్రతల అదనపు డిజి అజిత్ కుమార్ మీడియాకు తెలిపారు. మార్టిన్ ఇదే ప్రాంతానికి చెందినవాడుగా ఆయన వెల్లడించారు. పేలుళ్లకు తానే బాధ్యుడినని అతను చెప్పాడని అదనపు డిజిపి తెలిపారు.

# గాజాలో రెండో దశకు చేరిన యుద్ధం

## ఇజ్రాయెల్ ఉనికికే ఇది పరీక్ష : ప్రధాని బెంజిమన్ నెతన్యాహు





**జెరూసలేం, అక్టోబరు 29:** గాజాలోని హమాస్ ఉగ్రవాదులపై యుద్ధం రెండో దశకు చేరిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు శనివారం సాయంత్రంప్రకటించారు. భూతల పోరాటం విస్తరణతో హమాస్ స్థావరాలను ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి గాల్లార్ ఆయన వెంట ఉన్నారు. ఈ ఆపరేషన్‌ను ఇజ్రాయెల్ వార్ కేబినెట్, సెక్యూరిటీ కెబినెట్‌ల ఏకాభిప్రాయంతో చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాదు.. బందీలను వెనక్కి తీసుకురావాలన్న తమ లక్ష్యానికి భిన్నంగా భూతల దాడుల ఉండవని చెప్పారు. మా కమాండర్లు, సైనికులు శత్రు భూభాగంలో ఉండి పోరాడుతున్నారు. వారికి దేశం, దేశ నాయకత్వం అండగాఉన్నాయి. మన ఉనికిని కాపాడుకొనేందుకు, ఈ ప్రపంచం నుంచి చెడును తొలగించేందుకు వారు పోరాడుతున్నారు. మానవజాతి కోసం అని కూడా నేను అంటాను. పౌరులను బందీలుగా చేసుకోవడం మానవజాతి పట్ల నేరం. మా సైనికులు యుద్ధ నేరాలకు పాల్పడ్డారనడాన్ని ఆత్మవంచనగా చెబుతాను' అని ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యానించారు. ఇటీవల హమాస్ నాయకులు పిలుపునిచ్చిన ఆల్ ఫర్ ఆల్' డీల్‌పై కూడా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఈ డీల్ ప్రకారం ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలంటే పాలస్తీనా బందీలను విడుదల చేయాలి. దీనిపై నెతన్యాహు మాట్లాడుతూ ఈ విషయమై మేం చర్చిస్తున్నాం' అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. కేబినెట్‌లో చర్చించే ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన అంశాలను ఇక్కడ చెప్పడం భావ్యం కాదన్నారు. అంతేకాదు ఇది ఏ రకంగా ప్రయోజనకరం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ రక్షణమంత్రి గాల్లాంట్ మాట్లాడుతూ తమ ఆపరేషన్ దెబ్బకు గాజాలో భూమి కంపిస్తోందన్నారు. బందీలను వెనక్కి తీసుకురావడానికి ఇజ్రాయెల్ తన ప్రయత్నాలు మొత్తం చేస్తుందన్నారు. అది తమకు తక్కువ ప్రాధాన్యమున్న అంశం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల తీవ్రతకు హమాస్ దిగొచ్చి బందీలను విడుదల చేస్తుందన్నారు. శుక్రవారం రాత్రి భూతలదాడుల్లో భాగంగా ఇజ్రాయెల్ ట్యాంకు, కాంబాట్ ఇంజినీరింగ్ ఫోర్స్, ట్యాంకులు గాజాలోకి ప్రవేశించాయి. శనివారం కూడా అక్కడే ఉన్నాయి. హమాస్ కార్యకలాపాలు జరిపే ప్రాంతాల్లో ఇవి దాడులు చేపట్టాయి.

### గాజాలో ఆకలి కేకలు.. గోదాముల్లో చొరబడుతోన్న వేల మంది నిస్సహాయులు

**గాజా, అక్టోబరు 29:** గాజాను నిర్భంధించిన ఇజ్రాయెల్ దళాలు భూతల దాడులను ఉధృతం చేశాయి. దీంతో దేశం విడిచి బయటకు వెళ్లలేక అక్కడ సురక్షితంగా తలదాచుకోలేక 23 లక్షల మంది గాజా ప్రజలు మూడు వారాలుగా నలిగిపోతున్నారు. ముఖ్యంగా అన్నపానీయాలతోపాటు ఇతర అత్యవసర సామగ్రి లేక అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వీరికి సాయం చేసేందుకు అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు చేసిన గోదాంలలోకి వేల మంది నిస్సహాయులు చొరబడి ఆహార పదార్థాలను తీసుకెళుతున్నారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరు మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న వేల మంది గాజావాసులకు అత్యవసర వస్తువులను పాలస్తీనాలోని ఐక్యరాజ్యసమితికి చెందిన సహాయ, మానవతా విభాగం అందిస్తోంది. దాని ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలను వసతి గృహాలుగా మార్చింది. వీటిల్లో వేల సంఖ్యలో పునరావాసం పొందుతున్నారు. అయితే ఇరువైపుల దాడులతో దిక్కుతోచని స్థితిలో ఉన్న గాజావాసుల కోసం ఈజిప్టు నుంచి పరిమిత స్థాయిలో సాయం అందుతోంది. ఈ క్రమంలో దీనస్థితిని ఎదుర్కొంటున్న వేలాది మంది నిస్సహాయులు గోదాంలలోకి చొరబడి గోధుమలు, పిండి, ఇతర నిత్యావసర వస్తువులు తీసుకెళ్లినట్లు యూఎన్ఆర్‌డబ్ల్యుఎ వెల్లడించింది. ఇలా గోదాముల్లోకి చొరబడటం ఆందోళనకర అంశమని, స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందనడానికి ఇది సంకేతమని యూఎన్ఆర్‌డబ్ల్యుఎ గాజా డైరెక్టర్ థామస్ వైట్ పేర్కొన్నారు. భయం, ఆందోళన, నిరాశతో ఉన్న గాజావాసుల్లో ఓపిక నశిస్తుందనడానికి ఇది అద్దం పడుతోందన్నారు. ఈజిప్టు నుంచి ట్రక్కుల్లో వస్తోన్న మానవతాసాయం సరిపడ స్థాయిలో లేదని, మార్కెట్లో వీటి నిల్వలు నిండుకుంటున్నాయని అన్నారు. మరోవైపు ప్రత్యేక షెల్టర్లు కిక్కిరిసిపోతున్నాయని, ఒక్కో షెల్టర్లో సాధారణం కంటే 12 రెట్లు ఎక్కువ జనం తలదాచుకుంటున్నారని అన్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య జరుగుతోన్న యుద్ధంలో భారీ స్థాయిలో ప్రాణనష్టం జరుగుతోంది. ఈ రక్తపాతానికి ముగింపు పలకాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ మరోసారి విజప్తి చేశారు. గాజాలో పరిస్థితులు గంట గంటకు క్షీణిస్తున్నాయని అంతర్జాతీయ మానవతా సాయం అవసరమైన వేళ ఇజ్రాయెల్ సైనిక దాడులు పెరగడం పట్ల చింతిస్తున్నానని అన్నారు.

# పశ్చిమాసియాలో తాజా స్థితిగతులపై ప్రధాని మోడీ వాకబు

## ఈజిప్టు అధ్యక్షుడితో చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ఇజ్రాయెల్ హమాస్ ఉద్రిక్తతలపై ఉన్న ఆందోళనలను ఈజిప్టు అధ్యక్షుడితో ప్రధానమంత్రి మోడీ పంచుకున్నారు. వీలైనంత త్వరగా శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించాలని ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో రోజురోజుకు దిగజారుతున్న పరిస్థితులు మానవతా సంక్షోభంపై ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసితో ఫోన్‌లో చర్చించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉగ్రవాదం, హింస, సామాన్య పౌరుల మరణాలపై ఇరువురు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో వారు ఈ మేరకు శుక్రవారం చర్చలు జరిపారు. పశ్చిమాసియాలో వెంటనే శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించి స్థిరత్వాన్ని సాధించాల్సిన అవసరం ఉందని మోడీ, ఎల్-సిసి పిలుపునిచ్చారు. తాజా ఉద్రిక్తతల వల్ల ప్రభావితమైన బాధితులకు మానవతా సాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. గాజాలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు ఈజిప్టు అధ్యక్ష కార్యాలయ అధికార ప్రతినిధి తెలిపారు. పరిస్థితులు మరింత దిగజారితే వచ్చే ముప్పుపైనా చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. సామాన్య పౌరుల జీవితాలు, ప్రాంతీయ భద్రతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండనుందో చర్చించినట్లు తెలిపారు. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఆకస్మికంగాదాడి చేసిన విషయం విదితమే. ఈ దాడిలో 1,400మంది మరణించారు. వీరిలో సామాన్యులే అధికమని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ప్రతీకాంగా ఇజ్రాయెల్ సైన్యం కూడా హమాస్ నియంత్రణలో ఉన్న గాజాపై దాడి చేస్తోంది. ఇటీవలి వరకు వైమానిక దాడులు చేసిన ఇజ్రాయెల్ తాజాగా భూతలదాడులనూ ప్రారంభించింది. దీంతో నగర వీధుల్లో ఇరుపక్షాలు ప్రత్యక్షంగా పోరాటం చేస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో తమపౌరులు వేలాది మంది మరణించినట్లు హమాస్ చెబుతోంది. మరోవైపు గాజాకు మానవతా సాయంపై ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. తీర్మానంలో హమాస్ దాడిని ఖండిస్తూ ఎలాంటి ప్రస్తావనలేదని అందుకే ఓటింగ్‌కు గైర్హాజరయ్యామని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గాజాలో మరణాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నాయి. ప్రత్యేకించి పిల్లలు, మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశాయి. మానవతా సంక్షోభాన్ని తప్పనిసరిగా పరిష్కరించాలని పిలుపునిచ్చాయి. మానవతా సాయం కోసం, ఘర్షణలను తగ్గించేందుకు అంతర్జాతీయ సమాజం చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశాయి.

# గాజాకు ఇంటర్నెట్ పునరుద్ధరించవద్దు





## ఎలాన్ మస్క్‌ని హెచ్చరించిన ఇజ్రాయెల్

**జెరూసలెం, అక్టోబర్ 29:** గాజా ఇంటర్నెట్ కనెక్టివిటీ తెగిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. ఇలాంటి సమయంలో ఇజ్రాయెల్ స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కి వార్నింగ్ ఇచ్చింది. గాజాకు స్పేస్‌ఎక్స్ శాటిలైట్‌ల ద్వారా ఇంటర్నెట్ సదుపాయం కల్పించకూడదని లేదంటే స్టార్ లింక్‌తో ఇజ్రాయెల్ ప్రభుత్వం సంబంధాలు తెంచుకుంటుందని హెచ్చరించింది. ఇందుకు సంబంధించిన కామెంట్స్ ఇప్పుడు ఎక్స్‌లో హాట్ టాపిక్ అయ్యాయి. కమ్యూనికేషన్ లింకులను ఉపయోగించుకుని హమాస్ మిలిటెంట్లు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడవచ్చని ఆ దేశ కమ్యూనికేషన్ శాఖ మంత్రి ష్లోమో కర్హి ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ గాజా కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీయడంతో దాదాపు 2.3 మిలియన్ల ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గాజాలో ఇప్పటికే పరిస్థితి దయనీయంగా మారిందని, పరిస్థితి మరింత దిగజార్చకుండ కమ్యూనికేషన్‌ని పురుద్ధరించాలని అంతర్జాతీయ మానవతా సంస్థలు కోరుతున్నాయి. కమ్యూనికేషన్ కట్ అవడం మెడికల్ ఎమర్జెన్సీ నంబర్ 101 పై ప్రభావం చూపుతుందని అన్నారు. తద్వారా వైమానిక దాడులలో గాయపడిన వారికి సహాయం చేయడానికి అంబులెన్స్‌ల రాక ఆలస్యానికి కారణమయ్యి క్షతగాత్రుల ప్రాణాలు పోయే ఛాన్స్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఇజ్రాయెల్ వార్నింగ్ పై ఎలాన్ మస్క్ స్పందించలేదు. గాజా పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ జరిపిన వైమానిక దాడుల్లో గాజా వ్యాప్తంగా ఉన్న కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్నాళ్లుగా కరెంటులేక నీటికి కటకటలాడుతున్న గాజా వాసులకు ఇప్పుడు ఇంటర్నెట్ సదుపాయం నిలిచిపోయింది. సెల్‌ఫోన్లు, ల్యాండ్‌లైన్ ఫోన్లు మూగబోయాయి. ప్రపంచంతో గాజాకు సమాచార వ్యవస్థ కట్ అయింది. గాజాలో శాటిలైట్ ఫోన్లు తప్ప ఎలాంటి కమ్యూనికేషన్ వ్యవస్థ లేదు. ప్రపంచంతో గాజాకు సమాచార సంబంధాలు కట్ అయ్యాయి అని పాలస్తీనా టెలికాం కంపెనీ జవ్వాల్, వెస్ట్‌ఎండ్, గాజాలో అతిపెద్ద సెల్ ఆపరేటర్ పాల్‌టెల్ పేర్కొన్నట్లు సిఎన్ఎస్ ఓ కథనాన్ని ప్రసారం చేసింది. మరోవైపు గాజాలోని కీలక నగరాలు తుడిచిపెట్టుకుపోయాయని, ఆకాశహర్మ్యాలు నేలకూలాయని, అక్కడక్కడా మొండిగోడలే కనిపిస్తున్నాయని పేర్కొంటూ అమెరికాకు చెందిన మ్యాక్సర్ టెక్నాలజీస్ పలు ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది. గాజాలో గ్రౌండ్ వార్‌ను సూత్రప్రాయంగా ప్రారంభించిన ఐడిఎఫ్ పూర్తిస్థాయిలో గాజాలోకి చొచ్చుకువెళ్లేందుకు అనుగుణంగా కమ్యూనికేషన్ వ్యవస్థపై దాడి చేసినట్లు స్పష్టమవుతోంది. 250 టార్గెట్లపై దాడి చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఈ దాడుల్లో హమాస్ ఎయిర్ చీఫ్ ఇసాం అబూ రుక్బే హతమైనట్లు తెలిపింది. హమాస్‌కు చెందిన 150 సొరంగాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి అల్ షిఫాలో హమాస్ కీలక స్థావరం ఉన్నట్లు ఐడిఎఫ్ చెప్పింది. అందుకు సంబంధించిన ఆధారాలను మీడియాకు ఇచ్చింది. ఇజ్రాయెల్‌ను దీటుగా ఎదుర్కొంటామని హమాస్ ప్రకటించింది. తామూ సిద్ధమని అల్ ఖాసమ్ బ్రిగేడ్, పాలస్తీనా రెసిస్టెన్స్ ఫోర్సెస్ ప్రకటించాయి. మరోవైపు హమాస్ కీలకనేత గాజీ అహ్మద్ మాట్లాడుతూ కేవలం ఇజ్రాయెల్ సైన్యాన్ని లక్ష్యంగా చేసుకోవాలనుకున్నామని చెప్పారు. ఇజ్రాయెల్ సైనికులను మాత్రమే కిడ్నాప్ చేయాలనుకున్నట్లు తెలిపారు. ఈ దాడితో తాము పాలస్తీనా అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చామని వ్యాఖ్యానించారు. కాగా ఇజ్రాయెల్ తన చెరలోని ఖైదీలందరినీ వదిలిపెడితే, తమ వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని హాస్ సాయుధ దళం ప్రకటించింది. హమాస్ ఇలాంటి షరతులు విధించడం ఇదే తొలిసారి కాదు. ఇజ్రాయెల్ జైళ్లలో ప్రస్తుతం 10 వేల మంది పాలస్తీనియన్లు ఉన్నట్లు అంచనా.

# 31న మేరా యువభారత్

## దేశవ్యాప్తంగా ప్రారంభం: మన్‌కిబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా యువత కోసం అక్టోబరు 31న దేశవ్యాప్తంగా మేరా యువభారత్ వేదికను ప్రారంభించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిచేందుకు ఇది అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో మాట్లాడారు. గత నెలలో ఢిల్లీలో ఖాదీ దుస్తుల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయని, ఈ నెల పండుగ సీజన్‌లో కూడా దేశవ్యాప్తంగా ప్రజలు అధికసంఖ్యలో ఖాదీ దుస్తులు, స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేశారని ప్రధాని అన్నారు. రాబోయే పండుగలకు కూడా ఇదే స్పూర్తితో స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేయాలని దేశ ప్రజలనుకోరారు. లోకల్ ఫర్ వోకల్ నినాదానికి ఇది ఎంతో బలాన్నిస్తుందని మోడీ అభిప్రాయపడ్డారు. దేశంలోని యువత మై భారత్ జిఓవి.ఇన్‌లో తమ పేర్లను తప్పక రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. అక్టోబరు 31న దేశంలో అతిపెద్దసంస్థను ప్రారంభించబోతున్నాం.దాని పేరే మై యంగ్ ఇండియా. దేశాభివృద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాల్లో యువత కీలక పాత్ర పోషించేందుకు మై భారత్ అవకాశాలను కల్పిస్తుంది. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించేందుకు దేశంలోని యువశక్తిని ఏకీకృతం చేయడానికి ఇదో వినూత్న ప్రయత్నం అని ప్రధాని తెలిపారు. అమృత్ కలశ్ యాత్ర పేరుతో ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృత్ వాటిక నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలోని వివిధ గ్రామాల నుంచి ప్రారంభమైన అమృత్‌కలశ్ యాత్ర త్వరలో ఢిల్లీకి చేరుకుంటుందన్నారు. అక్టోబరు 31 మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించాలని దేశ ప్రజలను కోరారు. ఇకపై ప్రతి భారతీయుడు దేశంలోని పర్యాటక స్థలాలకు వెళ్లిన ప్రతిసారి స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు చనిపోతున్నారు, చర్చలు జరపండి : బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో



**మిన్స్క్, అక్టోబరు 29:** రష్యా ప్రత్యేక సైనిక చర్య పేరిట కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌పై భీకర దాడులు చేస్తోంది. అదే తీరులో ఉక్రెయిన్ కూడా స్పందిస్తోంది. ఈ యుద్ధంతో ఏ దేశానికి విజయం దక్కదని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా మధ్య కొన్ని నెలలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో ఫలితం తేలని పరిస్థితి నెలకొందని లుకషెంకో అభిప్రాయపడ్డారు. యుద్ధం కారణంగా ఇరుదేశాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. కొన్ని నెలలుగా సాగుతున్న ఈ పోరు ఫలితంగా ఎన్నో సమస్యలు తలెత్తాయి. అయినప్పటికీ, రెండుదేశాలు కూడా హోరాహోరీగా తలపడుతూనే ఉన్నాయి. దీని వల్ల ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ యుద్ధ ఫలితంపై ప్రతిష్టంభన నెలకొంది. ఎవరూ పూర్తిస్థాయిలో పుంజుకోలేరు. కాబట్టి, రెండు దేశాలు కూడా చర్చల ద్వారా రాజీ ఒప్పందం కుదుర్చుకోవాలి అంటూ లుకషెంకో పిలుపునిచ్చారు. యుద్ధం ప్రారంభ సమయంలో బెలారస్ మీదుగా కూడా రష్యా దళాలు ఉక్రెయిన్ వైపు వెళ్లాయి. ఆ సమయంలో తమ సరిహద్దుల నుంచి రష్యా బలగాలను వెనక్కి పంపించేయాలని ఉక్రెయిన్ కోరిందని లుకషెంకో వెల్లడించారు. ఈ అంశంపై కూడా చర్చిస్తామని అన్నారు. ఈ చర్చలకు ఎలాంటి ముందస్తు షరతులు అవసరం లేదన్నారు.



# శ్రీనగర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం: ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు

**శ్రీనగర్, అక్టోబరు 29:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ తెగబడ్డారు. శ్రీనగర్‌లోని ఈద్గా సమీపంలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు జరిపారు. కాగా, ఈ కాల్పుల్లో గాయపడిన ఇన్‌స్పెక్టర్ మస్రూర్ అహ్మద్‌వనిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈద్గా మైదానంలో పిల్లలతో కలిసి క్రికెట్ ఆడుతుండగా అహ్మద్ వనిపై టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. సమాచారం తెలిసిన వెంటనే ఘటనాస్థలాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈద్గా పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఉగ్రవాదులు కాల్పులకు ఒక పిస్తోల్ వాడినట్లు తెలుస్తోందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కశ్మీర్ జోన్ పోలీసులు ఒక ట్వీట్‌లో తెలిపారు.

# అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాల అభివృద్ధి!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** అంతరిక్ష అన్వేషణలో భాగంగా శాస్త్రవేత్తలు మరో సరికొత్త విషయాన్ని కను గొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాలను అభివృద్ధి చేసి ఔరా అనిపించారు. అంత రిక్షంలో మానవుల పునరుత్పత్తి సాధ్యపడుతుందా అనే కోణంలో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టామని జపనీస్ శాస్త్రవేత్తల బృందం వెల్లడించింది. 2021 ఆగస్టులో ఓ రాకెట్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి గడ్డకట్టిన స్థితిలో ఉన్న ఎలుక పిండాలను పంపించారు. జపాన్ ఏరోస్పేస్ ఏజెన్సీ బృందం, యమనాశి అడ్వాన్స్‌డ్ బయో టెక్నాలజీ సెంటర్‌కు చెందిన ప్రొఫెసర్ తెరుహికో వకయమా ఆ క్రతువులో పాలు పంచుకున్నారు. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు ప్రత్యేకంగా రూపొందించిన పరికరం సాయంతో ప్రారంభదశలో ఉన్న పిండాలపై మంచును కరిగించి, వాటిని నాలుగు రోజులపాటు అంత రిక్షంలో పెంచారు. మైక్రోగ్రావిటీ పెరిగిన పరి స్థితుల్లోనూ పిండాలు అభివృద్ధి చెందాయి అని శాస్త్ర వేత్తలు తెలిపారు. గురుత్వాకర్షణశక్తి సంతానోత్పత్తిపై గణనీయమైన ప్రభావం చూపబోదని ఈ ప్రయోగం ద్వారా తెలుస్తోందనే అభిప్రాయాన్ని పరిశోధకులు వ్యక్తం చేశారు. వారు విశ్లేషించిన పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌జర్నల్ ఐసైన్సెస్‌లో ప్రచురించారు. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాల డిఎన్ఎ, జన్యువుల పరిస్థితిలో ఎలాంటి గణనీయమైన మార్పులు చోటు చేసుకోలేదని పరిశోధకులు తమ పరిశో ధనా పత్రంలో పేర్కొన్నారు. భూమిపై ఉన్న ప్రయో గశాలలో బ్లాస్టోసిస్ట్‌లను విశ్లేషించిన తరువాత ఈ విషయం నిర్ధారణ అయిందని తెలిపారు. క్షీరదాలు అంతరిక్షంలోనూ అభివృద్ధి చెందగలవని నిరూపించే మొట్టమొదటి అధ్యయనం ఇదేనని యమనాశి యూనివర్సిటీ, నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రికెన్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాలను తిరిగి ఎలుకల్లో ప్రవేశపెడితే పుట్టుక సాధ్యమవుతుందా? లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించాయి. భవిష్య త్తులో చేపట్టబోయే అంతరిక్ష అన్వేషణ యాత్రలకు, కాలనైజేషన్ మిషన్లకు ఈ పరిశోధన ఫలితాలు ఉపయోగపడతాయని తెలిపాయి.

# ఇంటి నుంచే ఓటేసిన 102 యేళ్ల బామ్మ



**ఛత్తీస్‌గఢ్, అక్టోబరు 29:** కాంకేర్ జిల్లాలో 102 యేళ్ల బామ్మ బుధియారి కౌడస్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుని ఇంటి నుంచే ఓటేశారు. ఈ జిల్లాలోని కాంకేర్, అంతాగఢ్, భానుప్రతాప్‌పుర్ నియోజకవర్గాల్లో 306 మంది ఓటర్లు 80ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులు ఉన్నట్లు పోలింగ్ అధికారి శిఖర్ సోనీ తెలిపారు. వీరిలో బుధియారితోపాటు మరో 57 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఛత్తీస్‌గఢ్‌లో నవంబరు 7,17 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. వృద్ధులు, వికలాంగులు ముందుగా తమ ప్రాంత బూత్ లెవర్ అధికారికి సమాచారమిస్తే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయం కల్పిస్తారు. అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఫారం 12డీని అందచేస్తారు. ఓటరు దీన్ని పూరించి తిరిగి బిఎల్‌వోకు అందచేస్తారు. బిఎల్‌వో ఈ దరఖాస్తును ఆర్‌వోకు పంపుతారు. దరఖాస్తు ఆధారంగా వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే పోస్టల్ బ్యాలెట్ పంపిస్తారు. ఇలా ఇంటి వద్దనే ఓటు వేయాలని దరఖాస్తు చేసుకునేవారి ఇంటికి ఎన్నికలసిబ్బంది మొబైల్‌వ్యానులో చేరుకుంటారు. ఇందులో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఓ వీడియోగ్రాఫర్, మరో రక్షణ అధికారి ఉంటారు. ఓటరుకు పోస్టల్ బ్యాలెట్ అందచేశాక అధికారులు నిర్దేశించిన పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటరు రహస్యంగా ఓటువేసి బ్యాలెట్ బాక్సులో వేస్తారు. ఈ వ్యవహారం మొత్తాన్ని వీడియో తీస్తారు. సాధారణ ఎన్నికలకు ఒకరోజుముందుగానే ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# సురక్షకు సమాచారం లేదంటూ ఆవేదన...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)**



తమ గ్రామంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి గ్రామ ప్రథమ పౌరుడు నైనా తనకు సరియైన సమాచారం లేదంటూ ఆ గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధమయ్యారన్నారు. అయితే తమ గ్రామంలో జరిగే సురక్ష గురించి కనీసం తనను అధికారులు ఎవ్వరు సంప్రదించలేదని సర్పంచ్ రామచంద్రరావు మండిపడ్డారు. అసలు గ్రామ ప్రథమ పౌరుడైన గ్రామ సర్పంచ్ కు చెప్పవలసిన అవసరం లేదా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. గ్రామంలో జరిగే కార్యక్రమాల గురించి గ్రామ సర్పంచ్ కే చెప్పకపోతే ఎలా అంటూ ఆవేదన వెల్లబుచ్చారు. తమ గ్రామ అభివృద్ధి విషయంలో కార్యదర్శులు వంటెద్దు పోకడలకు వెళుతున్నారంటూ ఆరోపించారు. తనకు కనీస సమాచారం ఇవ్వనప్పుడు తాను ఎందుకు సురక్షకు వస్తానంటూ చెప్పుకొస్తున్నారు.

# వైభవంగా షిర్డిసాయి నవరాత్ర ఉత్సవాలు

**యానాం అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానాంలోని కనకాలపేట గ్రామంలో కొలువైన శ్రీ షిర్డిసాయిబాబా వారి నవరాత్ర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 24న ప్రారంభమైన ఉత్సవాలు నవంబర్ 1 వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం సాయిబాబా వారికి అభిషేకములు, విశేషపూజలు నిర్వహించారు. కాటంశెట్టి కుటుంబసభ్యుల సహకారంతో భజన కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ఆలయ అర్చకులు కోనంభట్ల శ్రీరామచంద్రమూర్తి శర్మ, సాయియూత్ ఆద్వర్యంలో జరిగిన పూజాకార్యక్రమాలకు యానాం,కనకలపేట పరిసర ప్రాంతాల భక్తులు తరలివచ్చారు.

# వైభవంగా శ్రీ విజయ బేతాళస్వామి వాహన మహెూత్సవం,తీర్థం..

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ ఆర్కెస్ట్రాలు..

**అంబాజీపేట, అక్టోబరు 29, ప్రభాతవార్త..**

దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని అంబాజీపేటలో అంబాజీపేట,మాచవరం శ్రీ శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విజయ భేతాళస్వామి వారి 57వ వాహన మహెూత్సవం,తీర్థం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పెద్దవీధి శివారు శ్రీనివాసానగర్లో ఉన్న శ్రీ విజయ భేతాళస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసారు. స్వామివారిని అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ, పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు,వివిధ పార్టీల నాయకులు, ప్రజలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే స్వామివారి ఆలయం నుండి స్థానిక నాలుగురోడ్ల సెంటర్ వరకు వివిధ రకాల దుకాణాలతో ఏర్పాటు చేసిన తీర్థం ఘనంగా జరిగింది. 13 పాలాలకు సంబందించిన వాహనాలను (దేవతామూర్తులు) ఆయా గ్రామ వీధుల్లో ఊరేగించుకుంటూ శ్రీనివాస నగర్లోని శ్రీ బేతాళ స్వామివారి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం వాహనాలు తిరిగి వెళ్లే సమయంలో స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో వాహనాల నిర్వాహకులచే ఏర్పాటు చేసిన మిరిమిట్లు గొలిపే బాణా సంచా కాల్పులు అలరించాయి. అలాగే బస్ స్టేషన్ రోడ్డు, పి.గన్నవరం రోడ్డు, పెద్దవీధి, శ్రీ బేతాళ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు సినీ ఆర్కెస్ట్రాలు, వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాహనాలతో పాటు ఊరేగింపులో యువకులచే నిర్వహించిన చెడీ తాలింఖానా విన్యాసాలు, అగ్గి బరాటాలు, కత్తి యుద్ధాలు, గగుర్పాటుకు గురిచేసాయి. కొత్తపేట డిఎస్పి కె.వెంకటరమణ ఆధ్వర్యంలో పి.గన్నవరం సిఐ డి.ప్రశాంత్ కుమార్ పర్యవేక్షణలో భాజీపేట ఎస్సై ఎ. చైతన్యకుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు. కొలువుదీరిన వాహనాలు: శ్రీనివాస నగర్, పెచ్చెట్టివారిపాలెం- గరుత్మంతుడు, మాచవరం శ్రీ రామ్ నగర్, గుత్తులవారిపాలెం- సింహ వాహనం, దొమ్మేటివారి పాలెం- శ్రీకృష్ణుడు, స్త్రీల ఆసపత్రి దొమ్మేటివారిపాలెం- శ్రీ భక్తాంజనేయ, పోతాయి లంక -శ్రీ ఆంజనేయ, గంగలకుర్రు మలుపు- శ్రీ విజయ గణపతి, మాచవరం ఇటుకలమ్మ గుడి వద్ద నుండి, కొత్తపాలెం-హంస వాహనం, చప్పిడి వారి పాలెం-శ్రీ షిరిడి సాయిబాబా, నందంపూడి- శ్రీ రాజరాజేశ్వరిదేవి, శ్రీరామ నగర్ -ఏనుగు వాహనాలు ఒకే చోట కొలువుదీరి భక్తులకు కనివిందు చేశాయి.



# వైభవంగా గాయత్రీ హెూమం

**అమలాపురం,అక్టోబరు29,ప్రభాతవార్త**

అమలాపురం విద్యుత్‌నగర్‌లో అదిశేష నిలయంలో గౌతమి మహర్ష అక్షయపాత్ర అధ్వర్యంలో ఆదివారం గాయత్రీ హెూమం, మహాలక్ష్మీ హెూమం ఘనంగా నిర్వహించారు.నూకల కుమారి ప్రసాద్ దంపతులచే మహాలక్ష్మి సాధన,హెూమాలు నిర్వహించారు. మహిళలు సామూహిక గాయత్రీ మంత్రోచ్చరణ చేశారు.నూకల కాళభైరవకు జన్మదిన సమస్కారం నిర్వహించారు. ఆనంతరం నిర్వహించిన అన్న సమ్యారాధనలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గోసాల వ్యవస్థాపకులు పోతురాజు రామకృష్ణారావు,మహాలక్ష్మి సాధకులు పోతురాజు కనకదుర్గ,లింగోలు శిరీష,తూము దొరబాబు,లింగోలు విస్సు తదితరులుపాల్గొన్నారు.



## ధరల పెరుగుదలతో వైయస్సార్ ప్రభుత్వం మీద

# తీవ్ర అసంతృప్తి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి**

**కాకినాడ అక్టోబర్ 29 (ప్రభాతవార్త):**



నానాటికి పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధర మీద అన్ని వర్గాల ప్రజల్లోనూ ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మీద తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరు రామ కుమార్ అన్నారు.ఆయన అధ్యక్షతన పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నేతలతో అత్యవసర సమావేశంలో ఏర్పాటు చేసి ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధర పెరుగుదలపై చర్చించారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మీద నగరంలో ఉద్యమించాల్సిన అవసరాన్ని కూడా బిజెపి సమావేశం కూలంకషంగా చర్చించారు. నేడు ఉద్యోగులు నిరుద్యోగులు కార్మికులు కర్షకులు విద్యార్థులు గృహిణులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మీద తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు లేవని నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని కర్షకులకు పంట పండించేందుకు చేనుకు నీరు లేదని విద్యార్థులకు నాణ్యమైన విద్య లేదని గృహిణులు కు నిత్యవసర వస్తువులు ధరలు అందుబాటులో లేవని ఆయన తీవ్రంగా ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. సమావేశంలో మాట్లాడిన గట్టి సత్యనారాయణ వాలంటీర్ల ద్వారా కొంతమంది వైఎస్ఆర్సిపి కార్యకర్తలను సానుభూతిపరులను గుర్తించి కొంత సొమ్మును వారి బ్యాంకు ఖాతాలో వేయడం ద్వారా రానున్న ఎన్నికల్లో తాము గెలవగలమని వైయస్సార్ పార్టీ భావిస్తే అంతకన్నా అమాయకత్వం మరొకటి ఉండదని పెరుగుతను నిత్యవసర వస్తువుల ధరల మీద భారతీయ జనతా పార్టీ ప్రజలను ఉద్యమం ద్వారా చైతన్య పరుస్తుందన్నారు.వైయస్సార్ పార్టీ నాయకులకు తాము ఇక గెలవము అనే విషయం అర్థం అయిపోయిందని దీంతో దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే రీతిలో వారు జేబులు ఎలా నింపుకోవాలని వారి సమయాన్నంతా వెచ్చించి సంపాదించుకుంటున్నారని నిత్యవసర వస్తువుల ధరలు వంటి ప్రజా సమస్యల మీద స్పందించే సమయం వారికి లేదని ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ యార్లగడ్డ రాంకుమార్ అన్నారు.

# నిజం గెలవాలి.చంద్రబాబుకి వేసిన సంకెళ్లు బద్దలు కావాలి.

## జగనాసురునికి కనువిప్పు కావాలి -జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి అక్టోబర్ 29, (ప్రభాతవార్త):**

చంద్రబాబుగారికి మద్దతుగా "నిజం గెలవాలి" అని జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేస్తూ మెయిన్ రోడ్డు గోకవరం రోడ్డు నిజం గెలవాలి బాబు రావాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు కోసం భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణులతో పాటు రాష్ట్ర ప్రజలందరూ పోరాడుతున్నారని కానీ ఈ మంత్రులు ఎమ్మెల్యేలు తమ పరిపాలనను గాలి వదిలేసి ప్రతిపక్షాలను తిట్టే పనే మా పని అన్నట్టుగా దారుణంగా ప్రవర్తిస్తున్నారని ఆఖరికి ఒక మహిళల అని చూడకుండా దారుణంగా విమర్శిస్తున్నారని ఒకవైపు రాష్ట్రం తీవ్ర ఎండ తీవ్రతల వల్ల కరువు విలయతాండవం చేస్తుంటే పంటలు ఎండిపోతుంటే ఈ ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబుకి కళ్ళు కనిపించడం లేదా అని ఆయన యద్దేవా చేశారు.ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఎంపీగా ఉండి గోరంట్ల మాధవ్ చంద్రబాబు నాయుడు పై దారుణంగా చచ్చిపోవాలి చంపేస్తా అంటూ మాట్లాడటంపై డిజిపి స్పందించి వెంటనే సుమోటో గా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాంద్రంగి రాంబాబు, కుంచే రామకృష్ణ, వేములకొండ జోగారావు, జగ్గంపేట సీతానగరం గ్రామల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే పర్వతకు తగిన బుద్ధి చెప్పాలనే

## ఆత్మీయ సమావేశం ఏర్పాటు మాజీ ఎమ్మెల్యే వరుపుల

**శంఖవరం అక్టోబర్ 29 ప్రభాత వార్త**

ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వతకు తగిన గుణపాఠం చెప్పినందుకే పర్వత బాధితులంతా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. శంఖవరం మండలం జి. కొత్తపల్లి లో ఆత్మీయ సమావేశా ఏర్పాటు చేశారు వై.ఎస్.ఆర్ పార్టీ గెలుపునకు కృషి చేసిన పాత కార్యకర్తలను ప్రస్తుత శాసన సభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ నిర్వీర్యం చేసేందుకు పూనుకోవడం వల్లేనని ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు వివరించారు. శంఖవరం మండలం గొందు కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బాధిత వర్గం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వరుపుల ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్వత చేస్తున్న అకృత్యాలపై ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యుడుని జగన్మోహన్ రెడ్డిపై ఉన్న ప్రేమతో గత ఎన్నికల్లో గెలిపించికుంటే గెలిచిన తర్వాత సొంతపార్టీ నాయకులపై అక్రమ కేసులను బనాయించి ప్రత్యర్థి పార్టీకి చెందిన నాయకులను అందలాలు ఎక్కించడాన్ని చూస్తే పర్వత దృష్టిలో పార్టీ సిద్ధాంతాలు ఏమైనా ఉన్నాయా అని అనిపిస్తుందని ఆయన ఎద్దేవాచేశారు. అలాగే తాను పేకాట ఆడుతున్నట్లుగా ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలపై వరుపుల తీవ్రంగా స్పందించారు. తాను కాలక్షేపం గురించి పేకాడుతాను గాని ఎవరు జేబులు మట్టి, ఇసుక మాపియాలు కొట్టేయాలేదని వరుపుల ఆక్షేపించారు. తమని ఇంత కించపరుస్తున్న ఎమ్మెల్యే పర్వతకు తగిన విధంగా బుద్ధి చెప్పాలన్న ఆలోచనతోనే ఎమ్మెల్యే బాధిత క్యాడర్ అంతా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వరుపుల అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి ని మరోమారు ముఖ్యమంత్రిగా చేసేందుకు కంకణబద్ధులై ఉంటామని పేర్కొన్నారు. అనంతరం ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జ వాసిరెడ్డి జమీల్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో రౌతులపూడి ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి ఈగల రాజబాబు వరుపుల సూరిబాబు, ఎంపిటిసి అలమండ నాగు, కొప్పుల బాబ్జి, కర్రి మురళి, కేదారిశెట్టి నాగేశ్వరావు, గాడి నూకరాజు, పోలుపర్తి తాతాజీ, ఉరదాల సూర్యనారాయణ, ఆచంట వెంకటేశ్వరావు, బలుపు రాంబాబు, తదితర కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం అందించేందుకే టిడిపి జనసేన కలయిక

-వైయస్సార్ పార్టీని భూస్థాపితం చేయాలి
-జిల్లాలో సమస్యలపై ఉమ్మడి పోరాటం చేస్తాం
-2024లో టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యం
-జనసేన టిడిపి నేతలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అందించేందుకే టిడిపి జనసేన కలయిక జరిగిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ లు అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టిడిపి జనసేన పార్టీల ఆత్మీయ కలయిక కాకినాడ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నుండి శివ శంకర్, ముత్తా శశిధర్, బత్తుల బలరామకృష్ణ,టిడిపి నుండి యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ హాజరై మాట్లాడుతూ సంయమనం సమన్వయంతో కూడిన రెండు పార్టీలు జతకలిసి సైకో ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు భవిష్యత్ ప్రణాళికపై దిశా నిర్దేశం కావాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా అధికార పార్టీ జనసేన టిడిపిలను విభజించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటిని సంయమనంతో ఎదుర్కోవాలని సూచించారు. 2024లో అధికారమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఇందుకు రెండు పార్టీలు కలిసి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అన్ని వర్గాలను అణిచివేస్తూ జగన్ సైకో పాలన సాగిస్తున్నారని టిడిపి యువనేత యువగళం పాదయాత్రతో జన ప్రభంజనం సృష్టిస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ ముందుకు వెళుతుంటే మరో వైపు జనసేన పార్టీ అధినేత వారాహి యాత్రతో అధికార పార్టీని ఎండగడుతూ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటూ ప్రభంజనం తో అధికార పార్టీపై వ్యతిరేకత వస్తుంటే చేసేదిలేక వ్యవస్థలను మార్పు చేసి చంద్రబాబును నిర్బంధం చేసి జైలులో పెట్టారని జనసేన టిడిపిలు వైయస్సార్ పార్టీకి శాశ్వత సమాధి కట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన తీర్మానాలు




ప్రకారం జిల్లాలో మరో మూడు తీర్మానాలు టిడిపి జనసేన కలిసి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలి, ఇసుక, మద్యం దోపిడీలపై విస్తృత ప్రచారం చేయాలి, టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోనికి తీసుకుని వెళ్లాలి అనే తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి పార్టీల నియోజకవర్గ ఇన్చార్జిలు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# నాణ్యమైన కొబ్బరి మొక్కలను నాటుకోవాలి..

## కొబ్బరి రైతులకు సూచించిన రావేప్ విద్యార్థులు..

**అంబాజీపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త..**

నాణ్యమైన కొబ్బరి మొక్కలను నాటుకోవాలని, ఈస్ట్ కోస్టాల్ కొబ్బరి చెట్ల నుండి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని రావేప్ విద్యార్థులు రైతులకు వివరించారు. అంబాజీపేట, వానపల్లిలలో ఈస్ట్ కోస్టాల్ కొబ్బరి మొక్కలపై రైతులకు అవగాహణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావేప్ విద్యార్థులు మాట్లాడుతూ నాణ్యమైన కొబ్బరి మొక్కను ఎంచుకుని సకాలంలో నాటితే తెగుళ్లు, పురుగుల భారీన పడకుండా కొబ్బరి పొత్తులు త్వరగా వస్తాయన్నారు. కొబ్బరి మొక్కలు నాటే సమయంలో శాస్త్రవేత్తల సలహాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. 10 నెలల ఈస్ కోస్టాల్ మొక్కలు అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు కొడగోలు చేసుకుని నాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థులు చెన్ను హేమంత్, సీహెచ్.ప్రదీప్, డి.సోమేష్, డి.మహేష్, సీహెచ్. శ్రీరామ్, ఇ.ఫాతీయో, దేవీప్రసాద్, ఎ. ప్రశాంత్, సీహెచ్. సుబ్రహ్మణ్యం, జీవన్ కుమార్, వెంకటసాయి, రైతులు పాల్గొన్నారు.



# ఆజాది కా అమృత్ మహోత్సవం విజయవంతం చేయండి

## - అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పొనుగుపాటి

**రావులపాలెం, అక్టోబరు 29 (ప్రభాతవార్త) :**

ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమానికి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షుడు పొనుగుపాటి శ్రీనివాస్ హస్తినకు బయలుదేరి వెళ్లారు. ఆదివారం కొత్తపేట నియోజకవర్గ నేతలతో నియోజకవర్గం నుండి సేకరించిన మట్టి కలశాన్ని హస్తిన (ఢిల్లీ)లో స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులు త్యాగానికి ప్రతీకగా అమృత స్మృతి వనంలో పవిత్ర మట్టిని నిక్షిప్తం చేయడానికి అమృత్ కలశాలతో బయలుదేరి వెళ్లారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. పొనుగుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజక వర్గం నుండి హస్తినకు బయలుదేరిన నేతలలో నందం శ్రీలక్ష్మి,సత్తి అనంత లక్ష్మి,అల్లు భాస్కరరావు, అల్లూ శివరామ కృష్ణ, మేడపాటి వెంకట కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత..

## - ఎమ్మెల్యే చిట్టిబాబు..

**అంబాజీపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త..**

గ్రామాల్లో అవసరమైన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని పసుపల్లిలో సర్పంచ్ మట్టపర్తి నాగరాజు ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ గడపగడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామానికి సంబంధించి రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు. వీటితో గ్రామానికి అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, నాయకులు గంటి శ్రీను,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# హస్తినకు బయల్దేరిన బీజేపి నేతలు.

**మామిడికుదురు.అక్టోబర్29 ప్రభాతవార్త.**

ఆజాది కా అమృత్ మహోత్సవం లో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా మామిడికుదురు మండల అధ్యక్షుడు మెండా ఆదినారాయణ మండలం లోని 18గ్రామాలనుండి సేకరించిన మట్టి కలశాన్ని హస్తిన (ఢిల్లీ)లో స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగానికి ప్రతీకగా అమృత స్మృతి వనంలో పవిత్ర మట్టిని నిక్షిప్తం చేయడానికి అమృత్ కలశాలతో ఢిల్లీ యాత్ర కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేగి వెంకటేశ్వర రావు,యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాష్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి,యువమోర్చా సీనియర్ నాయకులు యనమదల వెంకటరమణ,పి.నానాజీ ఆదివారం విజయవాడ నుండి హస్తిన కు(ఢిల్లీ)పయనమయ్యారు. ఈ సందర్భంగా చీకురుమెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత నెల రోజులుగా నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో ప్రతి గ్రామం నుండి మట్టిని సేకరించి కలశం లో పెట్టి ఆ మట్టిని డిల్లీ లో ప్రధాని మోడీ నిర్వహించే అమరవీరుల స్మృతి వనంలో వేసేందుకు డిల్లీ బయలుదేరామన్నారు.



# సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం...

## ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్..

**అమలాపురం రూరల్, అక్టోబర్ 29, (ప్రభాతవార్త):**

విద్యా వ్యవస్థలో సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ తేల్చి చెప్పారు. రాష్ట్ర సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఆందోళనలు చేపట్టేందుకు ఉపాధ్యాయులంతా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అమలాపురం ఎస్టీయూ కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు నేరేడుమిల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యావ్యవస్థలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ఉపాధ్యాయులంతా ఒక్కటే పోరాటాలకు దిగాల్సిందేనని స్పష్టం చేశారు. ధర్నాలు, నిరసనల ద్వారానే ప్రభుత్వం దిగివస్తుందన్నారు. అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన కరెంట్ బిల్లులను ప్రధానోపాధ్యాయులు ఎవ్వరు చెల్లించనవసరం లేదన్నారు. పాఠశాలలకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వమే నేరుగా చెల్లిస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ గుర్తు చేశారు. జిల్లా ఉపాధ్యాయ సంఘాల చైర్మన్ నాగిరెడ్డి శివ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దాచిపెట్టుకున్న పీఎఫ్, ఏపీ జిఎల్ఐ లోన్లు ఫైనల్ పేమెంట్ సొమ్ము ప్రభుత్వం విడుదల చేయకపోవడం విచారకరమన్నారు. ఆలమూరు మండలంలో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన ఉపాధ్యాయుడు చింతా సత్యనారాయణ కుటుంబానికి ఎస్టీయూ అభయ్ ద్వారా రూ2 లక్షల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉండవల్లి సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి సుదర్శన చక్రవర్తి, అభయ్ కన్వీనర్ ఎస్ఎస్ పళ్ళంవరాజు, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ చిక్కం మైనర్ బాబు, సీపీఎస్ కన్వీనర్ బందారు నారాయణ, హెడ్ క్వార్టర్ సెక్రటరీ వివివి సత్యనారాయణ, రాష్ట్ర బాధ్యులు పోతంశెట్టి దొరబాబు, నెల్లి ప్రసాద్, మలిశెట్టి మూర్తి, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు రాజగోపాల్, కెవి శేఖర్, జివివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న వాహనాలు

## అదుపు తప్పితే ఘోర ప్రమాదం, మి పిల్లల బాధ్యత తల్లిదండ్రులదే

**గోకవరం అక్టోబర్ 29ప్రభాత వార్త**

మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న వాహనాలు .కొంతమంది యువకులు బైక్స్ దారుణంగా డ్రైవ్ చేస్తున్నారు.. కొన్ని కార్లు కూడా వేగంతో దూసుకు పోతున్నాయి..దీనివల్ల ప్రమాదాలు జరిగి ఇబ్బందులు పడుతున్నారు.. ఇటువంటి వాటికి అధికారులు అవకాశం ఇవ్వకుండా, వేగంగా వెళ్తున్న వాహనాలను అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఆదివారం వచ్చిందంటే ఎక్కడనుండో వారందరూ సరదాగా కోసం గోకవరం మీదుగా చోడవరం మారేడుమిల్లి వాటర్ పోల్స్ చూడడానికి అధిక సంఖ్యలో కార్లు బైక్ మీద వెళ్తారు అక్కడికి వెళ్లి కొంతమంది యువకులు మద్యం సేవించి వాహనాలు నడుపుతారు అలాంటి సమయంలో ప్రమాదానికి గురవుతారు. ఇలాంటి జరగకుండా గోకవరం నుండి మారేడుమిల్లి వరకు ప్రతి గ్రామంలో తనిఖీలు నిర్వహించి, వాహన వేగాన్ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.. గోకవరం మెయిన్ రోడ్డులో కార్లు, బైక్స్ మితిమీరిన వేగంతో వెళ్తున్నాయి.ప్రధాన రహదారిలో సీసీ కెమెరాలు కూడా ఉన్నాయి.. అయిన వాహనదారులు లెక్కచేయడం లేదు.ముఖ్యంగా కొంతమంది యువకులు కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని,స్థానికులు చెపుతున్నారు. మెయిన్ రోడ్డులోనే కాకుండా వీధుల్లో కూడా ఇలాగే నడుపుతున్నారని తెలిపారు.. గోకవరం ప్రాంతంలో కొన్ని ప్రధాన సెంటర్లో పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి వేగంగా వెళ్తున్న వాహనాలకు, ముగ్గురేసి బైక్ పై వెళు న్న వారికి, రికార్డులు లేని బైక్స్ తనిఖీలు చేయాలని స్థానిక నాయకులు కోరుతున్నారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తే ప్రమాదాలు తగ్గుతాయని ప్రజలు చెపుతున్నారు.. గోకవరం మండల రంపచోడవరం మారేడుమిల్లి మండలంలో ఈ మూడు స్టేషన్ పోలీసు వారు ఆదివారం తప్పనిసరిగా ప్రతి వాహనాన్ని చెక్ చేసి మద్యం సేవించిన యెడల వారిని అదుపులోకి తీసుకుని వాళ్ల కుటుంబ సభ్యులకు ఫిర్యాదు చేయాలని ప్రమాదాల బారి నుండి ప్రజలను రక్షించాలని పోలీసు వారు ఈ విషయం సీరియస్ గా తీసుకుని ప్రజలు ఇంటికెళ్లే వరకు ఏటువంటి ప్రమాదం జరగకుండా రక్షణ కల్పించాలని పోలీసు వారిని ప్రజలు కోరుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల కొద్ది రోజుల్లో వాహనాల ప్రమాదాలు తగ్గడంతో పాటు ప్రజలు సంతోషంగా ప్రయాణిస్తారని ప్రజలకు కోరుతున్నారు.



# సత్యనారాయణ ను కలిసిన పలువురు జన సైనికులు.

**మామిడికుదురు.అక్టోబర్29 ప్రభాతవార్త.**

పి గన్నవరం నియోజకవర్గం జనసేన నాయకుడు గిడ్డి సత్యనారాయణ ను బెల్లంపూడి గ్రామ జనసైనికులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ కార్యక్రమాల్లో భాగంగా అనేకమంది జనసైనికులకు, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా అండగా నిలుస్తున్నందుకు గాను తమ వంతు కృతజ్ఞతలు తెలియజేస్తూ మీ వెంటే మేము నడుస్తామని గ్రామ యువకులు తెలిపారు. పలువురిని కలిసిన జి.ఎస్.... జనసేన పార్టీ నాయకుడు గిడ్డి సత్యనారాయణ పి.గన్నవరం మండలం లోని పలువురు నాయకులను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.లంకల గన్నవరం గ్రామ సర్పంచ్ పసలపూడి రామకృష్ణ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.లంకల గన్నవరం గ్రామానికి చెందిన చిట్టాల జోగేశ్వరరావు,నాగుల్లంక కు చెందిన భీమాల వెంకటేశ్వరరావు లను మర్యాద పూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయ,సామాజిక పరిస్థితులపై చర్చించారు.



# భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా చేపట్టాలి..

## పుల్లేటికుర్రు క్లస్టర్ ఇన్చార్జి దాసరి..

**అంబాజీపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త..**

భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ..కార్యక్రమాన్ని పుల్లేటికుర్రు క్లస్టర్ పరిధిలో ప్రతిష్టాత్మంగా చేపట్టాలని క్లస్టర్ ఇన్చార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ సూచించారు. పుల్లేటికుర్రులోని దాసరి స్వగృహం వద్ద పుల్లేటికుర్రు క్లస్టర్ పరిధిలోని కె.పెదపూడి, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, వక్కలంక,పసుపల్లి, ముక్కామల, కముజువారిలంక గ్రామాలలోని 19 మంది బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, పార్టీ శ్రేణులతో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి దాసరి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం సెప్టెంబర్ 9న అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు గత 50 రోజులుగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ లో ఉంచడంతో పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయన్నారు. నవంబర్ 1 నుండి తిరిగి చేపట్టనున్న భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ.. కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి సకాలంలో పూర్తి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ రూపొందించిన మినీ మేనిఫెస్టో 'సూపర్ సిక్స్' ను ప్రజలకు వివరించాలన్నారు. మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి నుండి 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.15 వందలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం, ఇంటింటికి సురక్షిత మంచినీరు పథకం ద్వారా ప్రతి ఇంటికి రక్షిత త్రాగునీటి కులాయి కలెక్షన్,యువ గళం పథకం ద్వారా 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువగళం నిధి నుండి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులను చేసే పి-4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం, బీసీలకు రక్షణ చట్టం పథకం ద్వారా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిందన్నారు. అలాగే పుల్లేటికుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీల పేరిట2020లో పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలకు ఇప్పటి వరకు స్థలాలను చూపించలేదన్నారు. రాష్ట్రంలోఎన్నికల సమీపిస్తున్న సమయంలో లబ్ధిదారులకు స్థలాలు చూపించేందుకు అధికారులు, వైసిపి నాయకులు కంగారు పడుతున్నారని, కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసిన తర్వాతే స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కనీస వసతులైన తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలన్నారు. లబ్ధిదారులకు ఇస్తున్న సెంటున్నర స్థలం సరిపోదని, కనీసం రెండు సెంట్లు స్థలమైనా కల్పించాలన్నారు.టిడిపి అధికారం చేపట్టిన తర్వాత రెండు సెంట్లు స్థలానికి పైగానే ఇచ్చేందుకు కృషి చేస్తామని క్లస్టర్ ఇన్చార్జి దాసరి తెలిపారు. పుల్లేటికుర్రు లంకతోటలో సుమారు పదిమంది లబ్ధిదారులకు శాశ్వత గృహాలు నిర్మిస్తామని చెప్పి, వారు అప్పటివరకు వేసుకున్న రేకుల షెడ్డులను నేలమట్టం చేశారని, ఇప్పటివరకు వారికి ఇండ్లు కట్టివ్వలేదని గ్రామ సర్పంచి జల్లి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్చార్జిలు జల్లి బాలరాజు, దాసరి శ్రీనివాస్, నాయకులు తిరుమనాధం హనుమంతరావు, పెదపూడి శ్రీనివాసరావు, దొమ్మేటి సురేష్, దొమ్మేటి ప్రభాకర్, కాసా నాగమల్లేశ్వరరావు, యనమదల రాజబాబు, నేదునూరి వెంకటరమణ, గూడాల మధు తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**యు.కొత్తపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని ఉప్పాడ నాయకర్ కోలనీ - 1 మైలపల్లి అప్పారావుకు చెందిన షెడ్డు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిప్రమాదం సంభవించి 6 పెద్ద వలలు, 3 మోటారు సైకిళ్లు దగ్ధం అయ్యాయి. ఆదివారం ఎమ్మెల్యే అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి 2 బియ్యం మూటలు, రూ. 15 వేలు అర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. సమాచారం అందుకున్న పిఠాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. బాధితులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మైలపల్లి అప్పారావు, గంటా పోలరావు, రామిశెట్టి జగన్నాధం, చొల్లంగి నాగేశ్వరరావు లకు చెందిన వలలు, రామిశెట్టి జగన్నాధం, చొల్లంగి ప్రసాద్, చొల్లంగి దుర్గలకు చెందిన 3 మోటారు సైకిళ్లు దగ్ధం అవడంతో సుమారు రూ. 5 లక్షలు ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా వేసినట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్, వైయస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, ఎంపీటీసీ సభ్యుడు మేరుగు యల్లాజీ తదితరులు ఉన్నారు.




# జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం టిడిపి నేత పర్వత సురేష్

**శంకవరంబీ అక్టోబరు,29: ప్రభాత వార్త**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టు చేసీ 52 రోజులు గా అక్రమంగా జైలులో నిర్బందించినందుకు నిరసనగా "జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం" అనే కార్యక్రమము మండల కేంద్రమైన శంకవరంలో నిర్వహించారు. టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలనీ, "నిజం గెలవాలని" నినాదాలు చేస్తు నిరసన తెలియజేయటమైనది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూటీడీపీ, జనసేన పార్టీ లు కలిసి పనిచేసి వైయస్సార్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి, సంక్షేమం లేదన్నారు. ఎక్కడ చూసినా విధ్వంసం, భూకబ్జాలు మద్యం మాఫియా, అక్రమ అరెస్టులు రాజ్యమేలు తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు



# అల్లూరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణోత్సవ వేడుకల సమావేశం

**రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త**

ఆదివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్న పాఠశాల స్వర్ణోత్సవాలు వేడుకల నాల్గవ సమావేశం దంతులూరి శివాజీరాజు, చీడిపల్లి అప్పారావు, వేటూరి సత్య ప్రభాకర్, లూధర్ బాబు, కింద్ర సూరిబాబు మాష్టారు అధ్యక్షతన నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్టాట్యూ నిర్మాణం, పైలాన్ నిర్మాణం, కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ వసతి, భోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, షీల్డ్,మెమెంటోలు, పాఠశాల ప్రహరీ గోడ మరమత్తులు వంటి పలు అంశాలపై కమిటీ చర్చించారు. లూధర్ బాబు సారథ్యంలో సన్మానాల ఏర్పాట్లపై ఆమోదం తెలిపారు అలాగే స్వర్ణోత్సవ కార్యక్రమానికి సంబంధించి పూర్వవిద్యార్థులు కాని, ఎవరైనా వస్తు, ,ధన రూపంలో సహాయం అందించేవారు కమిటీ సభ్యులకు తెలపాలని కోరుతున్నారు. ప్రహరీ గోడ మరమత్తులు దాత పెదిరెడ్ల రాఘవ ముందుకు వచ్చారన్నారు. ఇదే పాఠశాలలో చదివి కార్యక్రమాల్లో తమవంతు సహాయాన్ని అందిస్తున్న విషయాన్ని కమిటీ వెల్లడించారు.1989 సం. లో చదివిన విద్యార్థులు రూ.1,01,989 లు, 1991 సం.విద్యార్థులు రూ.1,01,010 రూపాయలు 1997 సం.విద్యార్థులు రూ.60, వేలును విరాళాలుగా స్వర్ణోత్సవ ఫైనాన్స్ కమిటీ సభ్యులకు అందజేశారన్నారు.



# ప్రతీ ఒక్కరిలోనూ హిందూతత్వం పెంపొందించాలి

## ఆధ్యాత్మిక దాత కంబాల శ్రీనివాస్

**గోకవరం అక్టోబర్ 29ప్రభాత వార్త**

ప్రతి ఒక్కరిలోనూ హిందూ తత్వం పెంపొందించే విధంగా, ఆలయాల వద్ద హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కంబాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హిందూ ధర్మ అభివృద్ధికి చేస్తున్న కృషికి గుమ్మళ్ళదొడ్డి శ్రీ వల్మీక వెంకటేశ్వర ఆలయ భక్తులు కంబాల శ్రీనివాస్ ని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మారుముల పల్లెటూరు అయిన గుమ్మళ్ళదొడ్డి లో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం , ప్రతీ శనివారం అన్నసమారాధన వంటి కార్యక్రమాలు నిర్వహణ స్వామి వారి ఆశీస్సులుతోనే చేయగలుగుతున్నారని అన్నారు. అదే విధంగా వల్మీక వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఉంటాయాని తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయ భక్తులు కంబాల శ్రీనివాసుని జ్ఞాపికతో సత్కరించారు.



# టీడీపీ బాబు తో నేను

**అమలాపురం,అక్టోబరు29,ప్రభాతవార్త.**

టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా యూనిట్ ఇంచార్జ్ చిక్కాల రాంబాబు ఆధ్వర్యంలో"ఇంటింటికి బాబుతో నేను కార్యక్రమంలో 21 వ వార్డ్ లో పాల్గొని కరపత్రాలు పంపిణీ జరిగింది.టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో హామీలను ఇంటింటికి ప్రచారం చేశారు.రాష్ట్ర భవిష్యత్తుకి టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధే నిదర్శనం అని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్,వార్డ్ కౌన్సిలర్ అబ్బిరెడ్డి చంటి,సుంకర కన్నయ్య,అబ్బిరెడ్డి నానాజీ, దేసినిడి శ్రీనివాస్, భాస్కర్ల రామ కృష్ణ, వలవల శివరావు,అంకం సత్యనారాయణ, అబ్బిరెడి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే సాయంత్రం నిజం గెలవాలి అంటూ స్థానిక గడియార స్థంభం సెంటర్ లో కళ్ళకు గంతలు కట్టుకుని తెలుగుదేశం నేతలు నినాదాలు ఇచ్చారు.అమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడస్వామి నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, మాజీ ఎం పి పి బొర్రా చిట్టి బాబు,తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయ లక్ష్మీ, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, తిక్కిరెడ్డి నేతాజీ, గంపల దుర్గా ప్రసాద్, బత్తుల ప్రసాద్, ఆశెట్టి అదిబాబు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ పై దాడికి నిరసనగా ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన

**రావులపాలెం, అక్టోబర్ 29 (ప్రభాతవార్త) :**

బెంగుళూరు నుంచి విజయవాడ వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు డ్రైవరు బలరాం సింగ్ పై కావలి సమీపంలో కొందరు ఆకతాయిలు మూకుమ్మడిగా దాడి చేయడాన్ని ఖండిస్తూ రావులపాలెం ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద ఆదివారం ఏపి పీటీడీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. దాడిని నిరసిస్తూ ఉద్యోగులు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవరుపై అమానుషంగా దాడి చేసిన అల్లరి మూకలను పోలీసులు గుర్తించి అరెస్టు చేయడం సంతోషం అని, అలాగే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల క్షేమమే తమ ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు.



# కళ్ళు తెరిపిద్దాం " నల్ల బ్యాడ్జీలతో నిరసన

**గోకవరం అక్టోబర్ 29 ప్రభాత వార్త**

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చన్నాయుడు పిలుపుతో, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాలతో నారా చంద్రబాబు నాయుడు అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ గోకవరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో " కళ్లు తెరిపిద్దాం " అనే పేరుతో మరొక నిరసన కార్యక్రమంతో ఆదివారం మెయిన్ రోడ్ లో రాత్రి 7 గంటల నుండి 7 ఐదు నిమిషాల వరకు "కళ్ళ తెరిపిద్దాం" అనే ఫ్లెక్సీలతో, ప్లే కార్డ్స్ తో, కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని వినూత్న పద్ధతిలో తీవ్ర నిరసన తెలిపినారు . జగనా సుర చీకటి పాలన అంతమొందాలని, సైకో పోవాలని, న్యాయం గెలవాలని నినాదాలు చేసినారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. గుండే ఆగి మరణించినారు. ఆయనను జైల్లోనే అంతం చేయుటకు కుట్ర జరుగుతుంది. చంద్రబాబు తప్పు చేసినట్లు ఇంతవరకు ఏ విధమైన ఆధారాలు చూపించలేకపోయారు. చంద్రబాబు గాని ఆయన కుటుంబం గాని బంధువులు గాని ఏ విధమైన తప్పు చేయలేదని ఏపీ ప్రజలకు అర్థమైంది, చంద్రబాబు పై రాజకీయ కక్షతోనే జగన్ తప్పుడు కేసులు పెట్టించడాన్ని ప్రజలు గమనించారు. అవినీతి ఆరోపణలు ఉన్న ప్రజాప్రతినిధుల కేసుల విచారణను ఏడాదిలోపే పూర్తి చేయాలని సుప్రీంకోర్టు చెప్పినా సరే జగన్ కేసులో ఇంతవరకు ఎందుకు లేట్ అయ్యింది? సి.బి.ఐ కుండ బద్దలు కొట్టి అవినాష్ రెడ్డి ద్వారానే వివేకానంద రెడ్డి హత్య జరిగిందని చెప్పినా సరే అతన్ని ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని? మరి భాస్కర్ రెడ్డికి బెయిల్ ఎలా వచ్చిందని? చంద్రబాబుకి ఇంతవరకు ఎందుకు బెయిల్ రాలేదు? అంటే జగన్ వ్యవస్థలను మేనేజ్ చేశాడనే కదా! స్కిల్ కేసులో చంద్రబాబు చేసిన నేరం ఏమిటి? అవినీతి చేసినట్లు ఆధారాలు ఉన్నాయా? ఆయనకు కమీషన్లు ముట్టాయని సి.ఐ.డి గాని, ఫోరెన్సిక్ ఆడిట్లో గాని ,ఈడీ గాని రుజువు చేయలేదు, కనీసం ప్రాథమిక ఆధారాలు కూడా చూపలేదు. మరి ఆయనకు జ్యూడిషియల్ రిమాండ్ ఎందుకు ? వీటన్నిటికీ 2024లో చంద్రబాబు సీఎం గా సంతకం పెట్టిన మొదటి రోజు నుండే మా స్టైల్ లో ట్రీట్మెంట్ ప్రారంభం అవుతుందని, టి.డి.పి, జనసేన పొత్తుతో ప్రభుత్వ పాలన సాగిస్తామని, చంద్రబాబు విడుదలయ్యే వరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎవ్వరు నిద్రపోరని, అధిష్టానం పిలుపుమేరకు రకరకాల వినూత్న పద్ధతిలో తీవ్రమైన నిరసనలు తెలియపరుస్తామని, త్వరలోనే ఆయన విడుదల అవుతారని తరువాత " వార్ వన్ సైడ్ " అని నాయకులు మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ. మాజీ జెడ్పీటీసీ పాలూరి బోసుబాబు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్. గోకవరం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ పోసిన ప్రసాద్ . పులపర్తి బుజ్జి. ఆచంట రాజు. గంర్రెడ్డి సన్యాసిరావు. పైలా శ్రీనివాసరావు. గునిపే భీమరాజు.చీకట్ల రాజు.చోడిశెట్టి గోపినాద్ గుప్తా. తేగల దావీదు .మేడిశెట్టి వీరబాబు .ఇజ్జిన బుజ్జి. మెప్పె ల్లి జయరాజు . వడ్లపాటి పవన్ జక్కల రమేష్ .నందికాళ్ళ చిట్టిబాబు. కొల్లపు సురేష్. కొల్లపు చందు . వల్లూరి ప్రసాద్. వర్రే రాజు. కోరిమెల్లి హరీష్ . కొల్లి సురేష్. మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికార మదంతో కక్ష సాధింపు పాలన

## - కొత్తపేట టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు

## - సిఎం జగన్ కళ్ళు తెరిపించే విధంగా పోరాటం చేయాలి

**రావులపాలెం, అక్టోబరు 29 (ప్రభాతవార్త) :**

అధికార మదంతో కక్ష సాధింపు పాలన సాగిస్తున్న సిఎం జగన్ కళ్ళు తెరిపించే విధంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పోరాటం చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ? ఆదివారం రాత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద కళ్ళకు బండారు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయన సతీమని భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమానికి అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఎటువంటి అవినీతి మరక లేకుండా త్వరలోనే చంద్రబాబు విడుదల అవుతారని ఆకాంక్షించారు. కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, పార్టీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, జక్కంపూడి వెంకటస్వామి, పడాల బులి కొండారెడ్డి, కోనాల అంబేద్కర్, గుర్రాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




# నిజం గెలవాలి కళ్ళకు గంతలతో

## - టిడిపి నిరసన

**ఆమలాపురం టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త.**

స్టానిక గడియార స్థంభం సెంటర్ లో కళ్ళకు గంతలు కట్టుకుని తెలుగుదేశలు ఆదివారం సాయింత్రం నిజం గెలవాలి అంటూ నినాదాలు చేశారు. ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ పాలన పై సైకో పోవాలి - సైకిల్ రావాలి నినాదాలు చేశారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు కార్యనిర్వ కార్యదర్శి మెట్ల రమణబాబు ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి అల్లాడస్వామి నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, మాజీ ఎం పి పి బొర్రా చిట్టి బాబు,తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయ లక్ష్మీ, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, గంపల దుర్గా ప్రసాద్, బత్తుల ప్రసాద్, ఆశెట్టి అదిబాబు తదితరులు పాల్గొన్నారు.



# పురందేశ్వరి ని విమర్శించే స్థాయి నీది కాదు విజయ సాయి రెడ్డి

## -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి

**కొత్తపేట రూరల్ అక్టోబర్ 29 (ప్రభాతవార్త):**



కొత్తపేట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీవితం అంతా అక్రమ,అన్యైతిక మార్గంలో నడిచే విజయసాయిరెడ్డికి రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు దగ్గుబటి పురందేశ్వరి ని విమర్శించే అర్హత లేదని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం విమర్శించారు. మద్యం కుంభకోణంలో వచ్చిన ఆరోపణలకు మేము భహిరంగ చర్చకు మేము సిద్ధం.మీరూ మీ నాయకుడు సిద్ధమా సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలిసి వస్తుందని సత్యానందం హెచ్చరించారు. అధికారం తో అక్రమ మద్యం సొమ్ముతో వచ్చిన మత్తు తలకెక్కి మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి. పురందేశ్వరిగారి మీద మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలి. విజయసాయిరెడ్డికి కనీస పరిజ్ఞానం లేదు. గౌరవ రాజ్యసభ సభ్యుడిగా ఉండి మహిళలకు ఏ మాత్రం గౌరవం ఇవ్వడం లేదు. %ూ%2 గా 16 నెలలు జైల్లో ఉన్నావు. సాధారణం గా ఖైదీలకు జైల్లో ఉంటే మార్పు వస్తుంది. కాని నీలో మార్పురాలేదు. అధికారంలో ఉన్నాం అని అహంకారం పెరిగింది.లిక్కర్ స్కాం ను అడ్డంపెట్టుకుని రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని కుంభకోణాన్ని పురందేశ్వరి అన్ని ఆధారాలతో బయటపెట్టారు. దానిపై సమాధానం చెప్పు. అంతేకాని మహిళల పట్ల అనుచ్చితంగా అగౌరవంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే 24 గంటలల్లో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని విజయసాయిరెడ్డిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం డిమాండ్ చేశారు.

# ఉప్పలపాడు లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మహాశక్తి ప్రచారం

## -టిడిపి, జనసేన సంయుక్తంగా ఇంటింట ప్రచారం

**గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త):**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పిలుపుమేరకు గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో గండేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు, డాక్టర్ పాలూరి బోసు బాబు, ముఖ్య అతిథిలుగా పాల్గొని తెలుగుదేశం జనసేన, పార్టీల కలయికతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల మోహన్ రావు మాట్లాడుతూ రెండు నెలల గా నియోజవర్గంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకు, జ్యోతుల నెహ్రూ మద్దతు కూడగడుతూ కష్టపడుతున్న మహిళలను గౌరవించడం వారికి చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందదాయకం అన్నారు. తెలుగుదేశం, జనసేన కలయికతో రాష్ట్రంలో వైసిపి భూస్థాపితం అవుతుందని తెలుగుదేశం జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. మహాశక్తి చైతన్య రథయాత్ర కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని తెలియజేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి గాను, జ్యోతుల నెహ్రూను ఎమ్మెల్యే గాను ఆశీర్వధించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు తమటం వీరభద్రరావు, ఉప్పలపాడు గ్రామ జనసేన అధ్యక్షులు తమటం నాగేంద్రబాబు, చావా నరసింహమూర్తి, చావా సూర్యనారాయణ, అడబాల సత్తిబాబు, బోండా శీను బాబు, కంటిపూడి సత్యనారాయణ ఉప్పలపాడు గ్రామ టిడిపి అధ్యక్షురాలు పిల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్ క్యాంప్ క్లర్క్ అనుమానాస్పద మృతి

**సంగారెడ్డి టౌన్, కొండాపూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి వద్ద సిసి (క్యాంప్ క్లర్క్)గా విధులు



అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన అదనపు కలెక్టర్ క్యాంప్ క్లర్క్ విష్ణువర్ధన్ (ఫైల్)

నిర్వహిస్తున్న గడీల విష్ణువర్ధన్ (44) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం జిల్లాలోని కొండాపూర్ మండలం మల్కాపూర్ పరిధిలో గల తెలంగాణ టౌన్‌షిప్ రాఘవేంద్ర కాలనీకి చెందిన గడీల హర్షవర్ధన్ పూర్తిగా కాలిపోయిన స్థితిలో మల్కాపూర్ శివారులో పట్లోళ్ల మనోజ్‌రెడ్డికి చెందిన బీడు భూమిలో పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ సంగారెడ్డి జిల్లా జాయిం ట్ కలెక్టర్ వద్ద పిఏగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. శనివారం మధ్యాహ్నం నుంచి విష్ణువర్ధన్ ఇంటికి వెళ్లలేదు. విష్ణువర్ధన్‌కు భార్య శివ కృష్ణకుమారి, కుమార్తె వైష్ణవి (18), కుమారుడు హర్షవర్ధన్ (16)లు ఉన్నారు. రాత్రికి భార్య ఫోన్‌చేస్తే విష్ణువర్ధన్ మాట్లాడినట్లు సమా చారం. అనారోగ్య (గుండె ఆపరేషన్) కారణాలతో గత నెల రోజులుగా సెల వుపై ఉన్నట్లు కలెక్టరేట్ కార్యాలయ వర్గాల ద్వార తెలసింది. ఈ నెల 28న మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో తన కారు (ఎపి 10 బిఏ 3205)పై బయటకు వెళ్లిన విష్ణువర్ధన్ రాత్రికి ఇంటికి రాలేదన్నారు. విష్ణువర్ధన్‌ది హత్యా, ఆత్మహత్యనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలా, అనారోగ్యమంతోనే మృతి చెందాడా అన్న అను మానాలు వ్యక్తం చేస్తూ విచారణ చేపడుతున్నారు. మృతుడి తండ్రి నారాయణరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని దేవర్ పసల్వాద్ గ్రామంలో పొలంలో ఈ సంఘటన జరిగింది. నట్ట మొగులప్ప (54) అనే రైతు తన పొలంలోని పంటలకు నీటిని పెట్టేందుకు వెళ్లారు. పొలంలోని మోటార్‌ను ఆన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్ తగిలి కిందపడిపోయారు. అయితే అతన్ని కాపాడేందుకని ఎల్జీ తండాకు చెందిన గోబ్యా నాయక్ వెళ్లగా ఆయనకు కూడా కరెంట్ షాక్ తగిలింది. దీంతో ఆయన కూడా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

# ఘాటెక్కిన ఉల్లి

## రాష్ట్రంలో కిలో రూ.80కు చేరిన ధర

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉల్లిగడ్డల ధర ఘాటెక్కింది. మొన్నటి వరకూ కిలో 50 రూపాయలకు అమ్ముతుండగా, ప్రస్తుతం 60 రూపాయల నుండి 80 రూపాయలకు పెరిగింది. అగస్టులో 100 రూపాయలకు 6 కేజీలు, కొన్ని చోట్ల 7 కేజీలు ఇవ్వగా, సెప్టెంబరు నెలకు వచ్చేసరికి 4 కేజీలకు చేరింది. ఇక మొన్నటి వరకూ ఉల్లి ధర కిలో 50 రూపాయల వరకూ విక్రయించారు. ఇప్పుడు ఏకంగా రాష్ట్రంలోని నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో 80 రూపాయల వరకూ పెరిగింది. అగస్టు నెలలో కిలో 16 నుండి 18 రూపాయల వరకూ ఉన్న ధర ఇప్పుడు 80 రూపాయలకు చేరడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌కు 80 నుండి 100 లారీల ఉల్లి పంట రావాల్సి ఉండగా, ప్రస్తుతం 29 లారీల ఉల్లి మాత్రమే వచ్చాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# మంత్రి హరీశ్‌రావు మాటలు అభ్యంతరకరం

## ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలి

## బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్‌ఎస్ అధికారంలోకి రాకపోతే హైదరాబాద్ సంకనాకి పోతుందంటూ మంత్రి హరీశ్‌రావు మాట్లాడిన మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని వ్యాఖ్యానించడం సరి కాదని బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధరావు అన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ దృష్టిసారించాలని అన్నారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డిలతో కలిసి మాట్లాడారు. బిఆర్ ఎస్ ఓడిపోతుందన్నప్పుడు బూతులు మాట్లాడటం బిఆర్‌ఎస్ నాయకులకు అలవాటేనని, హరీష్‌రావు ఆయన మామ పుట్టుక ముందు నుంచే హైదరాబాద్ నగరం ఉందని చురకలు అంటించారు.

నిజాం కంటే ముందు కూడా హైదరాబాద్ ఉందన్నారు. అనేక సాంస్కృతిక, సాంప్రదయాలకు హైదరాబాద్ కేంద్రమన్నారు. దీనిపై చర్చకు బిఆర్‌ఎస్ నేతలు రావాలంటూ సవాల్ విసిరారు. హైదరాబాద్ పేరు ప్రతిష్టను బిఆర్‌ఎస్ దొంగిలిస్తామంటే ప్రజలు ఒప్పుకోరు అన్నారు. తెలంగాణ ప్రజలు కష్టపడితే నగరం ఈ స్థాయికి చేరుకుందన్నారు. టాలివుడ్ సినిమాలకు కేరాఫ్ హైదరాబాద్ అన్నారు. ముంబై కంటే దీటుగా అతి తక్కువ రోజుల్లో సినిమాలకు నిర్మించగలిగే సత్తా టాలివుడ్ ఇండ్రస్టీకి ఉందన్నారు. దీనికి బిఆర్‌ఎస్‌కు ఏం సంబంధం అన్నారు. జనరిక్ మెడిసిన్ ఉత్పత్తిలో భారతదేశంలో అతి ముఖ్యమైన నగరం హైదరాబాద్ అన్నారు. ఇందులో బిఆర్‌ఎస్ పాత్ర ఏమిటన్నారు. విశ్వవిద్యాలయాల హబ్‌గా ఉన్న నగరం హైదరాబాద్ మారడంలో బిఆర్‌ఎసన పాత్రం ఏమిటన్నారు. హమాస్‌కు మద్దతు ఇస్తామంటే భారతదేశంలో అసుదుద్దిన్‌కు స్థానం లేదన్నారు. అసుదుద్దిన్ పాలస్తీనాకు వెళ్లి మద్దతు ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌లో హమాస్ ఉగ్ర సంస్తకు మద్దతుగా ర్యాలీలు తీస్తుంటే కెసిఆర్ ప్రభుత్వం ఆ ర్యాలీలను ప్రోత్సహిస్తోందన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ రెండు పార్టీలు హమాస్‌కు



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధరావు

మద్దతిస్తున్న మజ్లీస్ రాజకీయాలకు మద్దతిస్తున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే హమాస్‌కు మద్దతుగా ర్యాలీలు ఉండవన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుట్రపూరితంగా చేసుకుంటున్న పొత్తులు తెలంగాణాకు నష్టం అన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. భారతదేశ చరిత్రలో ఈ స్థాయి వెనుకబడిన వర్గాలకు చెందిన నేతలు కేంద్ర మంత్రులుగా లేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలకు చేయూత నిచ్చేందుకు నరేంద్రమోడి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

# నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహనగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా వాటర్ సరఫరా ఫథకం రెండవ దశలో పటాన్‌చెరువు నుంచి హైదర్‌నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం దయా పిఎస్‌పి పంపింగ్ మెయిన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీ అరికట్టేందుకు మరమత్తు పనులు చేపట్టనున్నారు. ఈపనులు నవంబరు 1వ తేది ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు నవంబరు 2వ తేది ఉదయం 6గంటల వరకు జరగనున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి పరిధిలోని పలు డివిజన్‌లలో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు ప్రకటించారు.

1.ఓ అండ్ ఎం డివిజన్.6 ఎర్రగడ్డ, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట్ ప్రాంతాలలో లో ప్రెజర్‌తో నీటి సరఫరా జరుగుతుంది. 2. ఓ అండ్ ఎం డివిజన్ 8 హాఫ్ టేక్ పాయింట్లు, బల్క్ కనెక్షన్‌లు. 3. ఓ అండ్ ఎం డివిజన్.9 కెపిహెచ్‌బి కాలనీ, కుకట్‌పల్లి, భాగ్యనగర్ కాలనీ, వసంత్‌నగర్. 4. ఓ అండ్ ఎం డివిజన్. 15 ఆర్సీ పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, దీప్తిశ్రీనగర్, మదీనాగూడ, మియాపూర్. 5. ఓ అండ్ ఎం డివిజన్.24 బీరంగూడ, అమీన్‌పూర్, బొల్లారం.

# ఎసిబి వలలో మామడ ఎస్ఐ రాజు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా మామడ మండల పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ ఓ.రాజు పదివేల రూపాయల లంచం తీసు కుంటూ ఏసీబీకి చిక్కాడు. వివరాల్లోకి వెళితే మామడ మండలంలోని అనంతపేట్ గ్రామానికి చెందిన సల్కం సతీష్ అనే యువకుడికి అదే గ్రామంలో మరొకరితో గొడవ జరిగింది. 323, 341,291 సెక్షన్లతో ఎఫ్ఐఆర్ చేశారు. రిమాండ్ చేస్తామని చెప్పడంతో స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఎస్ఐ పదివేల రూపాయల లంచం డిమాండ్ చేయగా ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. బాధితుడి తమ్ముడు ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. లంచం తీసుకుం టుండగా అధికారులు వలపన్ని ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# టిఎస్‌ఆర్టీసి విలీనం సరే.. పెండింగ్ డిమాండ్ల పరిస్థితి ఏమిటి?

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త :** టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తయినప్పటికీ అంతకంటే ముందు పెండింగ్ డిమాండ్ల పరిస్థితి ఏమిటని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తయింది. అయితే, దీనికి సంబంధించి విధి విధానాలు, ఉద్యోగులకు వేతనాలు ఎంత పెంచాలి ? ప్రమోషన్లు ఏ విధంగా ఉండాలి? అనే విషయంపై విధివిధానాలు ఖరారు చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఇదిలా ఉండగా, ఎప్పటి నుంచో పరిష్కారం కాకుండా ఎన్నో డిమాండ్లు ఉన్నాయి. 2017 నుంచి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రావాల్సిన వేతన సవరణ అప్పటి బేసిక్ పేకు 31.1 డిఏ కలుపుతూ 4 ఏళ్ల ఏరియర్స్ చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 2013 వేతన సవరణ ఏరియర్స్ 50 శాతానికి సంబంధించి బాండ్ల డబ్బులు ఇప్పటి వరకు 8.75 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలి. ఇక ఆర్టీసీ కార్మికులకు సంబంధించి సీసీఎస్‌కు యాజమాన్యం చెల్లించాల్సిన అసలు వడ్డీతో కలిపి రూ.1078 కోట్లు చెల్లించాలనీ, ప్రతీ నెల రికవరీ చేసిన డబ్బులు అదే నెల చెల్లించాలని కార్మికులు ఎప్పటి నుంచో ప్రభుత్వం, యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సార్‌బీఎస్ రూ.540 కోట్లు పీఎఫ్ రూ.1270 కోట్లు, ఎస్బీటీకి రూ.140 కోట్లు చెల్లించాలి. దీంతో పాటు రిటైర్ అయిన కార్మికులకు చెల్లించాల్సిన టెర్మినల్ బిల్స్ కూడా వెంటనే చెల్లించాని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతల డిమాండ్లుగా ఉన్నాయి. సుదీర్ఘకాలంగా పరిష్కరించకుండా ఉన్న ఈ డిమాండ్లు నెరవేర్చకుండా విలీనం జరిగితే 43000 వేల మంది కార్మికులు తీవ్రంగా నష్టపోతారని కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనానికి ముందుగా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో నగరంలోని పలుచోట్ల కేంద్ర బలగాలతో కలిసి ఆయా ప్రాంతాల పోలీసులు ఆదివారం నాడు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

దక్షిణ, పశ్చిమ, మధ్య మండలంతో పాటు దక్షిణ, తూర్పు, దక్షిణ, పశ్చిమ మండలాలలో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. పదుల సంఖ్యలో పోలీసులు ఆయుధాలు ధరించి ఆయా ప్రాం తాలలో గల బస్తీల గుండా నడుచుకుంటూ వెళ్లి ప్రజలకు భరోసా కల్పించారు. ఇదే సమయంలో ఆయా జోన్ల డిసిపిలు, ఇతర అధికారులు ప్రజలతో మాట్లాడి శాంతి భద్రతల గురించి, ఇతర సమస్యల గురించి కొద్దిసేపు అడిగి తెలుసుకున్నారు.



ఎన్నికల నేపథ్యంలో పాతబస్తీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

# సాగర్ ఆయకట్టులో ఎండుతున్న పంటలు

## నీటి విడుదలకు రైతాంగం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. వానాకాలం సాగు నిమిత్తం సాగర్ నుండి పది రోజుల పాటు అధికారులు నీటిని విడుదల చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం వరి పంట అత్యధిక శాతం పొట్ట దశలో ఉంది. భూగర్భ జలాలు అంతంత మాత్రంగానే ఉండగా, మరో వైపు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీనికి తగినట్లుగా ఇప్పుడు సాగర్ నీటి విడుదలను కూడా నిలిపేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాల్వ కింద దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఇందులో ముందస్తుగా దాదాపు 80 వేల ఎకరాల్లో నాట్లు వేయగా, అవి వరి ఈత, గింజ పోసుకునే దశలో ఉన్నాయి. మరో 1.20 లక్షల ఎకరాల్లో ఆలస్యంగా నాట్లు వేయడంతో అవి చిరు పొట్ట దశలో ఉన్నాయి. వీటికి దాదాపు నవంబరు మొదటి వారం వరకూ నీరు అవసరం ఉంటుంది. అయితే దాదాపు పది రోజులుగా నీటి సరఫరాను నిలిపివేయడంతో పంటలు ఎండిపోయి దిగుబడులు రావని రైతులు చెబుతున్నారు. ఒక్క ఎకరంకు 20 నుండి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న వరి పంట ఎండిపోతోందని కన్నీటి పర్యాంత మవుతున్నారు. చేతికి వచ్చే సమయంలో నీటిని విడుదల చేయకపోయినట్లయితే ఆరుగాలం పడిన కష్టం, పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందని రైతులు వాపోతున్నారు.

## హైదరాబాద్ నగరంలో ఓటింగ్ శాతం పెంపునకు

# వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. నామినేషన్ పర్వం ముగిసిన తరువాత ఓటింగ్ తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో ఓటర్లకు ముందస్తుగా ఓటింగ్‌లో పాల్గొనేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేసేందుకు బూత్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో ఓటరుగా నమోదు అయిన వారు తప్పనిసరిగా ఓటు వేసేందుకు అవగాహన కార్యక్రమంలో భాగంగా బూత్‌స్థాయి అధికారి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్ అతికించడంతో పాటు కరపత్రాన్ని కూడా అందిస్తునన్నఖనమన్నారు. ఆ స్టిక్కర్‌లో ఒక ఓటరుగా గర్వపడుతున్నాను అనే అంశంపై ఆ ఇంటిలో ఓటరుగా ఉన్న వారు ఓటింగ్ రోజుతో పాటు పోలింగ్ స్టేషన్ వివరించే స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అంతికించి కరపత్రాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రీ చెక్ యువర్ ఓటు, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా చెక్ చేసుకోండని అదే కరపత్రంలో నవంబరు 30వ తేదిన పోలింగ్ తేదిని సూచిస్తూ ఆ కరపత్రంలో ముద్రించి ఇవ్వడం జరుగుతుంద న్నారు. బిఎల్ఓ తమ పరిధిలో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్, కరపత్రాలను పంపిణీ చేసిన వివరాలు రోజువారీగా రిటర్నింగ్ అధికారులకు పంపిస్తున్నామన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఓటరు జాబితాలో పేరుందో లేదో తెలుసుకోవడంతో పాటుగా పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవచ్చునన్నారు.

### ఓటరు హెల్ప్‌లైన్ యాప్

ఎఇన్నకల సందర్భంగా ప్రజలకు వివిద రకాల సదుపాయాలు పొందవచ్చు. 18 సంవత్సరాల వయస్సు నిండి వారు ఓటరుగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొనుటకు, ఓటరు జాబితాలో పేరుతో ఉందో లేదో తెలుసుకునేందుకు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. ఓటరు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, ఓటరు కార్డులో సవరణల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, అసెంబ్లీ నియోజకవర్గం వివరాలను తెలుసుకోచ్చునన్నారు. బూత్‌స్థాయి అధికారి, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సంప్రదింపు వివరాలు ఈ యాప్‌లో ఉంటాయన్నారు.

### రూ.7,50,000 నగదు సీజ్

ఎన్నికల ప్రవర్తన నియామవళిలో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆదివారం రూ.7,50,000 నగదును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఇప్పటి వరకు రూ.1,71,59,790 నగదు సీజ్ చేశామని, పోలీసుల అథారిటీగా రూ.50,56,252 సీజ్ చేసినట్లు మొత్తం రూ.43,42,91,814 సీజ్ చేసినట్లు తెలిపార. ఎఫ్ఐఆర్‌లు 26 నమోదు కాగా మొత్తం 423 నమోదు చేయడం జరిగిందన్నారు.

# ఈ ఖరీఫ్‌లో తగ్గనున్న బియ్యం ఉత్పత్తి

## 106.31 మిలియన్ టన్నులకు పరిమితం

## కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఖరీఫ్ సీజనులో దేశంలో బియ్యం ఉత్పత్తి గత ఏడాది కంటే 3.79 శాతం తగ్గే ,అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే 106.31 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి అయ్యే వీలుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తాజాగా వేసిన అంచనాల్లో పేర్కొంది. గత ఏడాది ఇదే సీజనులో 110.5 మిలియన్ టన్నుల మేర బియ్యం ఉత్పత్తి జరిగింది.

వ్యవసాయ మంత్రిత్వ శాఖ ముందస్తు అంచనాల ప్రకారం ఖరీఫ్ సీజనులో మొక్కజొనన ఉత్పత్తి 22.48 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గత ఏడాది 23.6 మిలియన్ టన్నులుగా నమోదైంది. అలాగే పప్పు ధాన్యాలు, తుర్రు ఉత్పత్తి 3.42 మిలియన్ టన్నులకు పెరుగుతుందని, నూనె గింజల ఉత్పత్తి 26.15 మిలియన్ టన్నులు నుండి 21.53 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది. ఇక వాణిజ్య పంటల విషయానికి వస్తే చెరుకు ఉత్పత్తి గత ఏడాదితో పోలిస్తే తగ్గనుంది. ఇది 490.53 మిలియన్ టన్నుల నుండి 434.7 మిలియన్ టన్నులకు తగ్గుదల ఉంటుందని అంచనా వేసింది.

అదేవిధంగా పత్తి ఉత్పత్తి 33.6 మిలియన్ బేళ్ల నుండి 31.65 మిలియన్ బేళ్లకు, జనపనార 9.39 మిలియన్ బేళ్ల నుండి 9.19 మిలియన్ బేళ్లకు తగ్గుతుందని పేర్కొంది. గత ఏడాది ఖరీఫ్ సీజనులో ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తి 155.7 మిలియన్ టన్నులు కాగా, ఈ ఖరీఫ్‌లో అది 148.56 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని వ్యవసాయ మంత్రితన శాఖ అంచనాలో పేర్కొంది.

# ఎన్టీపిసికి రూ.3,885 కోట్ల లాభం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు (ఎన్టీపీసీ) ఈ ఏడాది సెప్టెంబరు నెలతో ముగిసిన రెండో క్వార్టర్‌లో నికర లాభం 16.6 శాతం పెరిగింది. దీంతో 3,885 కోట్ల రూపాయల మేర నికర లాభం వచ్చింది. గత ఏడాది ఇదే కాలంలో 3,331 కోట్లనరూపాయలు రాగా, ఈ సారి దాని కంటే మించి రావడం విశేషం. తాజా క్వార్టర్‌లో కార్యకలాపాల ద్వారా 40,875 కోట్ల రూపాయలు సమకూరాయి. ఇది గత ఏడాది రెండో క్వార్టర్‌లో 41,015 కోట్ల రూపాయలుగా ఉంది.

సెప్టెంబరు క్వార్టర్‌లో కంపెనీ మొత్తం ఆదాయం గత ఏడాది ఇదే కాలంలో 44,681 కోట్ల రూపాయలతో పోల్చితే 45,384.64 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ లేదా బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల సమార్థ్య వినియోగం ఏడాది క్రితం 74.08 శాతం నుండి ఈ కార్వర్‌లో 75.83 శాతానికి మెరుగుపడింది.

# బిఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

## మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 29, ప్రభాతవార్త:** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఎట్టకేలకు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని టీఆర్‌ఎస్ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు కేటీఆర్ కండువా కప్పి ఎర్రశేఖర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. గత కొన్ని రోజులుగా జడ్చర్ల అసెంబ్లీ టికెట్ వస్తుందని ఆశించిన ఎర్రశేఖర్‌కు నిరాశ మిగిలింది. నారాయణపేట టికెట్ ఇస్తారని ప్రచారం జరిగినా అక్కడా మొండి చేయి చూపించడంతో శనివారం మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ రెబె ల్‌గా జడ్చర్ల నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటిం చారు.

ఈ క్రమంలో ఆదివారం కేటీఆర్ సమ క్షంలో పార్టీలో చేరడంతో ఒక్కసారిగా జడ్చర్ల ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎర్రశేఖర్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిం దన్నారు. అనంతరం సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

# కాంగ్రెస్‌కు అధికారమిస్తే తెలంగాణ అంధకారమే

## డికె విమర్శలపై ట్విట్టర్ ద్వారా కెటిఆర్ కౌంటర్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ వికారాబాద్ కాంగ్రెస్ రోడ్‌షోలో చేసిన విమర్శలపై మంత్రి కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. డికె గారూ కాంగ్రెస్ అధికారమిస్తే అంధకారమే అని కర్ణాటక దుస్థితిని చూసిన తెలంగాణ ప్రజలందరికి అర్థమైపోయిం దన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్న మా రాష్ట్రానికి వచ్చి కర్ణాటక ఐదు గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పగా చెప్పు కోవడం సిగ్గుచేటు అన్నారు. మీ రైతులు ఇక్కడికి వచ్చి అన్యాయం వివరిస్తున్నారు. ఓవైపు కర్ణాటక ప్రజలు పుట్టెడు కష్టాలతో పడరాని పాట్లు పడుతుంటే పట్టించుకోకుండా మా దగ్గరికి ఓట్ల వేటకొచ్చారా? కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవడానికి మా ప్రజలు సిద్దంగా లేరు. ఎందుకంటే ఇది తెలంగాణ గడ్డ చైతన్యానికి అడ్డా అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# పెరిక సామాజిక వర్గానికి బిజెపి పెద్దపీట

## బిజెపి ఒబిసి మోర్చా జాతీయ సభ్యుడు పెరిక సురేష్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ పార్టీ పెరిక సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, కేవలం బిజెపి మాత్రమే పెద్ద పీట వేసిందని బిజెపి ఓబిసి మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ భారత ప్రధాని చేయని విధంగా మోడి బిసి కమిషన్‌ను రాజ్యాంబద్ధంగా ఏర్పాటు చేశారన్నారు. పెరిక సామాజిక వర్గానికి రెండు సీట్లు ఇచ్చిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. పాయల్‌శంకర్, సంధ్యారాణికి టికెట్లు ఇచ్చారన్నారు. బిజెపి పెరిక సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిందన్నారు. పెరిక సామాజిక వర్గం బిజెపికి మద్దతుగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎలంగాణలో బిసి సిఎం నిర్ణయం హర్షణీయమన్నారు. కల్వకుంట్ల కుటుంబం కబంద హస్తాల్లో నుంచి తెలంగాణను కాపాడే సత్తా బిజెపికి మాత్రమే ఉందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నా మన్నారు.



ఆలయాధికారులకు 113 గ్రాముల బంగారు హారాన్ని, అన్నదాన పథకానికి విరాళమందిస్తున్న దాతలు

# ఆలయ కవాట ఉద్ఘాటనతో భక్తుల రద్దీ

## దుర్గమ్మకు 113 గ్రాముల బంగారు ముత్యాలహారం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ప్రధాన మరియు ఉపాలయాల కవాట ఉద్ఘాటన గావించి దేవతామూర్తులకు స్నపనాది కార్యక్రమాలు నిర్వర్తించి ఉదయం 9 గంటల నుండి భక్తులనుదర్శనానికి అనుమతించారు. ఆదివారం లోక కళ్యాణార్థం ఆలయార్చకులు సూర్యోపాసన సేవ నిర్వర్తింపచేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతోఆలయాధికారులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**అన్నదాన పథకానికి విరాళాలు :** హైదరబాద్ జూబ్లీహిల్స్ కు చెందిన బి.సతీష్‌కుమార్ కుటుంబ సభ్యులతో సహా అమ్మవారి అలంకార నిమిత్తం 113గ్రాముల బంగారు ముత్యాలహారాన్ని ఆలయాధికారులకు విరాళముగా అందచేశారు. అదే క్రమంలో మాచవరానికి చెందిన రావినూతన భవానీచౌదరి రూ.1,16,116/-లు మరియు అయ్యప్పనగర్‌కు చెందిన ఎన్.ప్రవీణ్ కుమార్ రూ.1,00,001/-లు విరాళాన్ని ఆలయాధికారులకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం,వేదపండితులుఆశీర్వచనం చేసి, శేషవస్త్రము, అమ్మఎరిచిత్రపటం అందచేశారు.

# అండర్-16 సెంట్రల్ జోన్ క్రికెట్ జట్టుకు జగ్గయ్యపేట క్రీడాకారులు రాజేష్, చరణ్ ఎంపిక

**జగ్గయ్యపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఎన్ రాజేష్, జి చరణ్ అండర్-16 సెంట్రల్ జోన్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. బిరుదుగడ్డ విద్యాసాగర్ (బివి సాగర్) స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ శిక్షణ పొందిన రాజేష్ స్థానిక అమ్మాణి కాలేజీలో ప్రథమ ఇంటర్ చదువుతుండగా, శ్రీనాగార్జున హైస్కూలులో 9వ తరగతి చదువుతున్న జి చరణ్ వికెట్ కీపర్, బ్యాట్స్ మెన్‌గా ఎంపికైనట్లు కోచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరు నవంబర్ 1 నుండి 10వ తేదీ వరకు నెల్లూరులో జరుగనున్న ఇంటర్ జోనల్




మ్యాచ్‌లలో నార్త్‌జోన్, సౌత్‌జోన్ జట్లతో తలపడనున్నట్లు వివరించారు.

# యువత సాంస్కృతిక, క్రీడారంగాల్లో రాణించాలి

## ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను



కూచిపూడి నాట్య ప్రదర్శనలో ప్రపంచ రికార్డు సాధించిన చిన్నారులను అభినందిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** యువతకు రాబోవు రోజుల్లో మరింతగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటూ సాంస్కృతిక క్రీడా రంగాల్లో రాణించి ఖ్యాతి గడించాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఆదివారం కలుసుకున్న ఇంటర్నేషనల్ క్లాసికల్ డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమి నిర్వహించిన కూచిపూడి నాట్యవిభాగంలో విజేతలుగా నిలిచిన చిన్నారులను ఆయన అభినందించారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన త్రినేత్ర ఆర్ట్స్ అకాడమికి చెందిన విద్యార్థులు ఐసిఎండిఏ వారు కురాలు, నృత్య శిక్షణ ఉపాధ్యాయిని భారతీదేవి తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు:** యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. పెనుగంచిప్రోలు కెవిఆర్ జెడ్‌పిహెచ్‌ఎస్ లో సామినేని విశ్వనాథం-పద్మావతిల జ్ఞాపకార్థ పిసిసి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుండి నిర్వహిస్తున్న జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో విజేతలకు ఆదివారం ఉదయభాను బహుమతి ప్రదానంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత



పెనుగంచిప్రోలులో క్రికెట్ టోర్నమెంట్స్ విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

కర్నాటకలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన కూచిపూడి నాట్యవిభాగంలో అయిగిరినందిని అనే గీతానికి అత్యద్భుతంగా నృత్యంచేశారు. పది మంది విద్యార్థులు పాల్గొని ప్రపంచ రికార్డు సాధించారు. అశ్రిత, భవ్యశ్రీ, కుందన ప్రియ, దక్షిణ్య, పర్మిక, చరణి ఆన్‌లైన్ నృత్య తరగతుల్లో ప్రతిభ కనపర్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు, త్రినేత్ర ఆర్ట్స్ అకాడమి నిర్వాహ దేశంలోని ఏరాష్ట్రంలో కూడా లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు, పెను గంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపిపి అధ్యక్షులు మార్కపూడి గాంధీ, జెడ్‌పిటిసి వూట్ల నాగమణి, నాయకులు కనకపూడి భాస్కరరావు, వేల్పుల రవికుమార్, బత్తుల రామారావు, గుంటుపల్లి వాసు, గింజుపల్లి నరసయ్య, కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు మద్దతిచ్చే పార్టీలకే మా మద్దతు

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపే పార్టీలకే తమమద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్పష్టం చేశారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 18న, హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభ దేశంలోనే గుర్తుండిపోయేలా నిర్వహిస్తామని అన్నారు.

దేశంలోని ఎస్సీ ఉపకులాల వారందరు హాజరవుతారని అన్నారు. తమ మహాసభలోపు రాజకీయపార్టీలు ఎస్సీ వర్గీకరణ ఆమలుపై తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తమ వైఖరి తెలియజేస్తామని అన్నారు.

ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్‌లు స్వయంగా ఇచ్చిన హామీల అమలులో శ్రద్ధ చూపడం లేదని ఆదారలను చూపిం చారు.

# తెలంగాణను అప్పులపాలు చేసిన ఘనత సిఎందే

● రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్ (వనస్థలిపురం), అక్టోబరు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అండదం డలతో రెండుసార్లు ఎమ్మెల్యేగా పదవులు అనుభవించి, తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన మనస్త త్వం బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కిగౌడ్ విమర్శించారు. వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికత గురించి మాట్లాడే కేటీఆర్, సుధీర్‌రెడ్డిలు ఎక్కడినుంచి వచ్చి పోటీ చేస్తున్నారో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఎల్బీనగర్ నియోజక వర్గంలోని హాయత్‌నగర్ గడ్డపై పుట్టి పెరిగిన తన గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు కానీ సుధీర్‌రెడ్డికిగానీ లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసినప్పుడు కేటీఆర్, సుధీర్‌రెడ్డి ఎక్కడ ఉన్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటుకు తన వంతు కృషి చేశానని తల్లి సోనియా గాంధీకి కల్వకుంట్ల కుటుంబం రుణపడి ఉందన్నారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ నుండి, కేటీఆర్ సిరిసిల్లనుండి పోటీ చేసినప్పుడు స్థానికత గుర్తు రాలేదా అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య దేశంలో పుట్టిన వ్యక్తి ఎక్కడినుండి అయినా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని జ్ఞానం మంత్రికి తెలియదా అని విమర్శించారు. ఎల్బీనగర్లో దౌర్జన్యా లకు, భూకబ్జాలకు, అవినీతికి పాల్పడే సుధీర్‌రెడ్డికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రాష్ట్రాన్ని అవినీతిమయంగా మార్చి కోట్లాది రూపా యల అప్పుల ఊబిలోకి తెచ్చిన కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు నిలదీసే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. తెలంగాణకు ముందు జనం మనం అన్న వీరు గెలిచాక ధనం మనం అంటు న్నారు. ప్రజల గుండెల్లో ఎన్ని బాధలు ఉన్న, ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేద్దామన్నా... ఎవరికీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కిగౌడ్

చెప్పుకోవాలో తెలియని స్థితిలో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఉన్నారని అన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కల్వకుంట్ల అవినీతిని బట్టబయలు చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రాంత బిడ్డగా మీలో ఒకడిగా ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉంటానని, ప్రజల ఆశీర్వదించి అవకాశం ఇస్తే అవినీతిలేని నియో జకవర్గంగా ఎల్బీనగర్‌ను తీర్చిదిద్దుతానన్నారు. ఈ సమావేశంలో లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, నాయ కులు శేఖర్‌గౌడ్, కళ్లెం సుజాతరెడ్డి, వెదిరె యోగేశ్వం రెడ్డి, మకుటం సదాశివుడు, సామ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో జగ్గారెడ్డిది కీలక పాత్ర

● టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాబోయో అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఏర్పాటు కాబోయో కాంగ్రేస్ ప్రభుత్వంలో జగ్గారెడ్డి కీలక పాత్ర పోషించే నాయకుడని తెలంగాణపిసిసి అధ్యక్షులు రెవంత్‌రెడ్డి పెర్కొన్నారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రేస్ విజయబేరి యాత్ర సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఆమలవుతున్న పథకాలపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కిరాయి పనుషలతో దుష్ప్రచారం చేస్తూందని, స్థానికులు నిలదీయడంతో అసలు విషయ బయటపడిందని అన్నారు. సిఎం కెసిఆర్‌కు సూటిగా సవాల విసురు తున్న మా కర్ణాటక ఉపముఖ్యమంత్రి విసిరిన సవాల్‌కు సిద్దామా అని ప్రశ్నిం చారు. కెసిఆర్ అవినీతిపై విచార జరిపితే కెసిఆర్‌కు కుక్కకూడే గతి అవుతుందని రెవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

లక్ష కోట్లతో నిర్మాణం చేసిన మెడిగడ్డ ప్రభుత్వ అవినీతికి నిదర్శనంగా నిలిచిందని గుర్తుచేశారు.కర్ణాటక గ్యారంటి స్కీమ్‌ల అమలును పరిశీలించడానికి, కాంగ్రేస్‌పార్టీ బస్సు సిద్ధంగా ఉందని, తీసు కొని ప్రగతిభవన్‌కు రవాల్నా, ఫామ్‌హౌజ్‌కు రావాల్నా అంటూ ప్రశ్నించారు.అదే బస్సులో మేడిగడ్డ బ్యారేజిని పరిశీలించి,



ఆదివారం సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి


కర్ణాటకకు పోదామని సవాల్ విసిరారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు గడిచినా, తెలంగాణ ప్రజా ఆకాంక్షలు నెరవేరలేదని రెవంత్‌రెడ్డి ఆరోపించారు.

నిరుద్యోగులకు నిరేద్యోగబృతి, దళీతులకు 3ఎకరాలు భూమి, మహిళా సంఘాలకు పావాల వడ్డీకాలేదని, డబుల్‌బెడ్‌రూమ్‌లు, లక్ష ఎకరాలకు సాగునీరు, 12శాతం రిజర్వేషన్లు ఆమలు చేయలేదని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఆరు గ్యారంటీ స్కీమ్‌లు ఖచ్చితంగా ఆమలుచేస్తామని హామీ ఇచ్చారు. జగ్గారెడ్డిని యాబైవేల మెజారిటితో గెలిపించాలని కోరారు. సమావేశానికి ముందు మల్లికార్జునఖర్గేను హెలిప్యాడ్ నుండి పాతబస్టాండ్ గంజీమైదాన్ వరకు బైకుర్యాలీతో స్వాగతం పలికారు.

# జై సిబిఎన్ నినాదాలతో మార్మోగిన గచ్చిబౌలి స్టేడియం

## ఆకట్టుకున్న రాక్‌బ్యాండ్ మ్యూజిక్



చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 29, ప్రభాతవార్త:** జై సిబిఎన్ అంటూ ఆది వారం గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియం మారుమ్రోగింది. చంద్ర బాబుకు మద్దతుగా, హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ సిబిఎన్ గ్రాటి ట్యూడ్ పేరిట గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడు అభిమానులు, ఐటి ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐ యామ్ విత్ సిబిఎన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాక్‌బ్యాండ్ మ్యూజిక్ సంగీత విభావరి ఆలరించింది. అంతకుముందు ఐయామ్ విత్ సిబిఎన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తు గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియం ట్రాక్ మీద మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. హైటెక్‌సిటీ సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఐటిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్ర మానికి పార్లమెంటు సభ్యుడు రఘురామక్రిష్ణం రాజు, మాజీ ఎంపి, నటుడు మురళీమోహన్, శేరి లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరి లింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, మాజీ ఇంటలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, సినీ నిర్మాత బండ్ల గణేష్, టిడిపి నాయకులు మహాసేన రాజేష్, నటుడు, ఎమ్మెల్యే బాలక్రిష్ణ సతీమణి వసుందర, కుమార్తె తేజస్వీని, బాలక్రిష్ణ కుటుంబ సభ్యులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులు విజన్ 2020తో హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టినందుకు కృతజ్ఞత తెలుపుతూ ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సైబరాబాద్ నిర్మాణంలో చంద్రబాబు నాయుడు పాత్రను వివరిస్తూ రాక్ బ్యాండ్‌లు ప్రదర్శించిన సంగీత విభావరీ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న నటుడు, మాజీ ఎంపి మురళీమోహన్ మాట్లాడుతూ హైటెక్‌సిటీ నిర్మాణంతో ఎంతోమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడిదని అన్నారు.

సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా చంద్రబాబుకు కృతజ్ఞత తెలుపాల్సింది పోయి, ఆయనను ఎటువంటి ఆధారాలు లేకుండా జైలులో పెట్టడం హేయమన్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన నాయకుడిని ఎటువంటి వసతులు లేకుండా జైలులో పెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తెలియజేస్తుందన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు ఎటువంటి మచ్చ లేకుండా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐటి ఉద్యోగులు మరోసారి ఇటువంటి కార్యక్రమం నిర్వహించుకోవాలని అభిలాషిం చారు. పలువురు ఐటి ఉద్యోగులు మాట్లాడుతూ నేడు తాము చేస్తున్న ఐటి ఉద్యోగాలు చంద్రబాబు నాయుడు కారణంగానే వచ్చాయని, హైదరాబాద్‌ను ఐటి నగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదని అన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఫార్మా రంగం అభివ ృద్ధికి ఎంతో కృషి చేశారని, సిబిఎన్ కృషి కారణంగానే నేడు హైదరాబాద్ కోవిడ్ వ్యాక్సిన్‌ను తయారుచేసే విధంగా అభివృద్ధి చెందిందని అన్నారు.

# రెండో రోజు టిఎస్ సెట్ పరీక్షల్లో 76 శాతం హాజరు

**నేడు ముగియనున్న పరీక్షలు**

**40,838 మంది దరఖాస్తు**

**సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ**

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం ప్రారంభమైన పరీక్షలు నేటి(సోమవారం)తో ముగియనున్నాయి. రెండో రోజైన ఆదివారం కామర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, సోషియాలజీ మరియు ఉర్దూ విభాగాల్లో మొదటి సెషన్‌లో పరీక్షలు జరిగినట్టు అధికారులు తెలిపారు.

ఉదయం 33 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఉదయం సెషన్‌కు 77.66 శాతం విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ పరీఓలు 32 పరీక్షా కేంద్రాల్లఓ జరిగాయని టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సెషన్ పరీక్షకు 75.80 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రోజుకు 2 సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు.


# కాంగ్రెస్ విజయభేరి బస్సుయాత్రకు బ్రేక్

**హైదరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న విజయభేరి బస్సుయాత్ర తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోమవారం భువనగిరి పార్లమెంటు పరిధిలో జనగామ, ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర నిర్వహించాల్సి వుంది. అనివార్య కారణాలతో యాత్రను వాయిదా వేస్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామన్న విషయం తరువాత తెలియజేస్తామని వివరించారు. అయితే అనివార్యకారణాల వల్లనే యాత్ర వాయిదా వేసినట్లు చెబుతున్నప్పటికి టికెట్టురాని నాయకులు తీవ్రంగా స్పందిస్తుండడం,కొందరు రాజీనామాలు చేస్తుండటంతో ముందుగా వాటిని నివారించాలని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది.

# బిజెపి అభ్యర్థి ఈటల ఎంట్రీతో గజ్వేల్‌లో మొదలైన ఎన్నికల వార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీమంత్రి, ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ గజ్వేల్ నియోజకవర్గంలో ఎంట్రీతో ఎన్నికల వార్ మొదలైంది. బిఆర్ ఎస్‌లో ఉన్నంత కాలం సిఎం కెసిఆర్‌తో సన్నిహితంగా ఉన్న ఈటల రాజేందర్ నాడు అదే సిఎంకు పోటీ దారుడుగా బరిలోకి దిగుతున్నారు. ఈటల రాకతో ఈ సారి గజ్వేల్ నియోజకవర్గం నీదా..నాదా అన్న రీతిలో పోరు రసవత్తరంగా సాగే పరిస్థితులు కనబడుతున్నా యని ప్రజలు చర్చించుకుం టున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో గజ్వేల్ నుంచి కెసిఆర్ మొదటిసారి పోటీ చేసి విజయం సాధించి సిఎం అయ్యారు. తిరిగి 2018లో జరిగిన ఎన్నికల్లో సైతం సిఎం కెసిఆర్ గజ్వేల్ నుంచి రెండోసారి పోటీచేసి గెలుపొంది సిఎంగా బాధ్యతలు స్వీకరించారు. మూడోసారి ముచ్చటగా సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల సిఎం కెసిఆర్ శామీర్‌పేటలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి మీ అందరీ అశీర్వాదం మరో సారి అందించాలని కోరిన విషయం తెలిసిందే. గజ్వేల్‌ని ఎంతో అభివృద్ధి చేశా..మరింత అభివృద్ధి చేయడంతోపాటు ప్రతి నెలకొమారు మీతో కలిసి సాదక బాదకలు తెలుసు కుంటానని ప్రజాప్రతినిధుల్లో, పార్టీ శ్రేణుల్లో సిఎం కెసిఆర్ కొత్త జోస్ నింపారు. కాగా ఈటల రాజేందర్ మాత్రం తనకు గజ్వేల్ నుంచి చాల యేండ్ల నుంచి అభినవభావ సంబంధాలు ఉన్నాయని..తన వ్యాపారాలు ఇక్కడ నుంచి ప్రారం భించానని ఈసారి నన్ను గెలిపించాలని పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు పిలుపునిస్తున్నారు. మొత్తం మీద ఈటెల రాజేందర్ ఎంట్రీతో గజ్వేల్ నియోజకవర్గంలో ఎన్ని కల వార్ వేడెక్కుతుంది. గజ్వేల్ నియోజక వర్గంలోని పలువురు బిఆర్ఎస్ మాజీ ప్రతినిధులు గాడిపల్లి భాస్కర్, సత్తయ్య, సురేష్‌గౌడ్, రాంరెడ్డి, సుభాష్‌చంద్ర బోస్, రాంచంద్రాచారిలు అ పార్టీకి రాజీనామా చేసి ఈటెల సమక్షంలో కాషాయపు కండువాలు కప్పుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు జశ్వంత్‌రెడ్డి సైతం అ పార్టీకి రాజీనామా చేసి కాషాయపు తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బిఆర్ఎస్‌కు కొంత మేరకు దెబ్బ తగిలిందని చెప్పక తప్పదు. కాగా కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సా రెడ్డిని అపార్టీ అధిష్టానం బరిలోకి దింపింది. నర్సా రెడ్డి సైతం తానేమి తక్కువ కాదన్న రీతిలో ఎన్నికల వార్‌లోకి వెళ్తున్నారు. మొత్తం మీద గజ్వేల్‌లో గతంలో ఎన్నాడు లేనివిధంగా పోరు రసవత్తరంగా సాగే పరిస్థితులునెలకొన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మొటిమలకు కారణం



అద్దంలో చూసుకున్నప్పుడు ఓ మొటిమ కనిపిస్తే చాలు.. విలవిల్లాడిపోతాం. తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తాం. అయితే వయసు, హార్మోన్ల ప్రభావంతో పాటు మొటిమలు రావడానికి ఇతరత్రా వివిధ కారణాలు ఉండచ్చంటున్నారు నిపుణులు.

- అదే పనిగా ఫోన్‌ని మనం చెంపలకు ఆనించి మాట్లాడుతున్నప్పుడు ఫోన్ తెరపై ఉండే బ్యాక్టీరియా ముఖ చర్మంలోకి చేరుతుందట. దాంతో కూడా మొటిమలు వచ్చే అవకాశం ఉందట. కాబట్టి తరచూ ఫోన్ తెరను శుభ్రం చేస్తూ ఉండాలి. అలాగే ఎక్కువసార్లు మాట్లాడాల్సి వస్తే.. ఇయర్ ఫోన్లు వాడడం మంచిది.
- విటమిన్‘డి’ లోపం ఉన్నా కూడా మొటిమల సమస్య మొదలు కావచ్చు. అందుకే వైద్యుల సలహా మేరకు తగినన్ని పోషకాలు, సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా ఈ సమస్యని అదుపులో ఉంచుకోవచ్చు.
- కాఫీ.. చర్మంలోని పిహెచ్ సమతుల్యతని దెబ్బతీస్తుంది. అందుకే దీనికి బదులుగా గ్రీన్ టీ, మంచి నీళ్లు ఎక్కువగా తాగడం ఉత్తమం.
- మనం వాడే కొన్ని రకాల క్రీమ్స్ చర్మంలో జిడ్డును ఇంకా పెంచుతాయి. క్రమంగా అది మొటిమలకు దారితీస్తుందని మరవకూడదు.
- బలంగా రుద్దితే చర్మంపై చేరిన మృతకణాలు పోయి.. ముఖం బాగా శుభ్రపడుతుందనుకుంటారు కొందరు. కానీ అది పొరపాటు. చర్మాన్ని ఎప్పుడూ సున్నితంగా రుద్ది, కడగాల్సి ఉంటుంది. ❑

# దేశంలోనే తొలి బధిర మహిళా అడ్వకేట్ !



భారతదేశ తొలి బధిర మహిళా అడ్వకేట్ సారా సన్నీ తాజాగా సుప్రీం కోర్టులో సైన్ లాంగ్వేజ్‌లో వాదన వినిపించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎదుట ఇంటర్‌ప్రెటర్ సహాయంతో ఆమె తన వాదనలు వినిపించి ప్రశంసలు పొందింది. ఇలాంటిది చాలా మునుపే జరగాలి. ఆలస్యం చేశాం అని జస్టిస్ చంద్రచూడ్ సారా సన్నీని ఉద్దేశించి అన్నారు. సారా పరిచయం.

సెప్టెంబర్ 22 సుప్రీం కోర్టు కేసు నంబర్ పిలువగానే నల్లగౌనులో అడ్వకేట్ సారా సన్ని తన ఇంట్రప్రేటర్ సౌరవ్ రాయ్ చౌదరితో కోర్టు హాల్లోకి ప్రవేశించింది. ధర్మాసన్నంలో సాక్షాత్తు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఉన్నారు. దివ్యాంగుల హక్కుల కోసం జావేద్ ఆబిది ఫౌండేషన్ వారు వేసిన ఆ కేసులో ఫౌండేషన్ తరఫున సారా వాదనలు మొదలెట్టింది. వెంటనే కోర్టు హాలు సైలెంట్ అయ్యింది. ఎందుకంటే సారా సైన్ లాంగ్వేజ్ ద్వారా తన వాదనలు వినిపిస్తుంటే వాటిని అంతే వేగంగా ఇంట్రప్రేటర్ కోర్టుకు విన్నవిస్తున్నాడు. అలాగే కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ను సైన్ లాంగ్వేజ్ ద్వారా సారాకు తెలియచేసి బదులుగా సారా సమాధానాన్ని కోర్టుకు చెబుతున్నాడు. సుప్రీంకోర్టులో మొదటిసారిగా ఇలా ఒక ఒక బధిర అడ్వకేట్ మౌన వాదన వినిపించింది. దీనిని చూసిన జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికైనా ఇది సాధ్యమైంది.. ఎప్పుడో జరగాల్సింది అన్నారు. కోర్టులో ఉన్న అడ్వకేట్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సారాను, ఇంట్ర ప్రెటర్‌ను మెచ్చుకున్నారు. కేసు తదుపరి విచారణకు వాయిదా పడింది. ఒక గొప్ప అనుభూతితో సారా సన్నికోర్టు బయటకు నడిచింది. ఇలాంటి ఘనతను సాధించిన మొదటి మహిళా బధిర అడ్వకేట్ కదా మరి.

**కేరళ అమ్మాయి ...** సారా సన్ని స్వస్థలం కొట్టాయం. ఆమె తండ్రి సన్ని కురువిల్లా చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి బెట్టి గృహిణి. ఈ దంపతులకు పుట్టిన అబ్బాయి ప్రతీక్ బధిరుడు. ఆ తర్వాత ఎనిమిదేళ్లకు కవల ఆడపిల్లలు పుట్టారు. ఇద్దరూ మళ్లీ బధిరులే. వారిలో ఒకరు సారా మరొకరు మారియా, ముగ్గురు సంతానం బధిరులే అయినా తల్లిదండ్రులు ఆ లోటు వారికి తెలియనివ్వకుండా పెంచారు. కొడుకు అమెరికాలో బధిరుల స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా, మారియా చార్టర్డ్ అకౌంటెంట్‌గా స్థిరపడ్డారు. సారా మన దేశంలో మొదటి బధిర అడ్వకేట్ అయ్యింది.

**వాదనలు చేస్తూ....** సారా బాల్యం నుంచి అందరితో తెగ వాదించేది. అమెకు చెవుడు ఉండటం వల్ల మాటలు రాలేదు. కాని సైన్ లాంగ్వేజ్‌తో అందరితో తెగ వాదనలు చేసేది. పెద్దయ్యి లాయర్ అవుతుందేమో అని సరదాగా తల్లిదండ్రులు అనుకునేవారు. అన్నట్టుగానే జరిగింది. సారా, మారియా ఇద్దరూ బెంగళూరులో చదువుకున్నారు. అక్కడే బి.కాం. చేసి ఒకరు లా వైపు మరొకరు చార్టెర్డ్ ఇంట్రప్రెటర్‌లకు అనుమతి ఇవ్వలేదు. దానికి కారణం–కోర్టు పరిభాష ఇంట్రప్రెటర్‌లకు తెలియదని కోర్టు భావించడమే. అయితే సారా తన వాదనలను కాగితం మీద రాసి జడ్జికి ఇచ్చేది. ఈ విధానాన్ని జడ్జి ఆశ్చర్యంగా చేసేవారు. మెచ్చుకునేవారు కూడా.

**సుప్రీం కల.....** ఏరోజైనా నేను సుప్రీం కోర్టులో వాదించాలని అనుకున్నాను’ అంటుంది సారా. ఆమె కల ఎట్టకేలకు నెరవేరింది. ప్రతిభావంతంగా వాదనలు చేయగలిగింది. దివ్యాంగులు దేనినీ వెలితిగా భావించకూడదు. సాధించాలి. నేను వారికి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నాను. బధిరులు అడ్వకేట్‌లుగా రాణించగలరు. కాకపోతే వారి కోసం ఇంట్రప్రెటర్‌ల వ్యవస్థను ప్రభుత్వం తయారు చేయాలి. అంతేకాదు ఇంట్రప్రెటర్‌ల ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తే బాగుంటుంది అని కోరుతోంది సారా. ❑

## చెలి చిట్కా

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# బీట్‌రూట్ పకోడా..



**కావలసినవి :** బీట్‌రూట్ 2 (మీడియం సైజ్, సన్నగా తురుముకోవాలి), అల్లం–వెల్లుల్లి పేస్ట్–1 టీస్పూన్, శనగపిండి–3 టేబుల్‌స్పూన్లు, బియ్యపిండి–1 టేవుల్ స్పూన్, మొక్కజొన్న పిండి– 1 టేబుల్ స్పూన్, కారం – 1 టీ స్పూన్, ఉల్లిపాయలు–2 (చిన్నగా కట్ చేసుకోవాలి), కొత్తిమీర తురుము– కొద్దిగా, ఉప్పు– తగినంత, నూనె– డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో బీట్‌రూట్ తురుము, అల్లం వెల్లుల్లి పేస్ట్, శనగపిండి, బియ్యపిండి, మొక్కజొన్న పిండి, కారం, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని ఒకసారి గరిటెతో బాగా కలుపుకోవాలి. దాంట్లో తగినంత ఉప్పు, కొత్తిమీర తురుము వేసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టవ్ ఆన్ చేసుకుని నూనె బాగా కాగిన తర్వాత ఆ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని పకోడాలు వేసుకోవాలి. ❑

# పార్లర్లో హెయిర్ వాష్ జాగ్రత్త

**ఈ తరహా సిండ్రోమ్** పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునేటప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం– హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటున్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు.



అవేంటంటే..
- మెడను ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఉండడం మంచిది.
- ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు మంచాల్సి వస్తే.. దాన్ని సౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్సవడం.. వంటివి చేయడం తప్పనిసరి.
- తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి.
- పైనపేర్కొన్న అనారోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑

# పిల్లలకు చక్కని ‘బొమ్మ’ బ్యాగులు







పిల్లలకు నచ్చిన బొమ్మలు, ఆటవస్తువులు ఉంటే చాలు చుట్టూ ఉన్న వారిని మర్చిపోతారు. వాటిని రోజూ కిందేసి, పైనేసి ఇష్టం వచ్చినట్లు ఆడుకుంటారు. ఆటలయ్యాక ఆ వస్తువులన్నింటినీ దచి పెట్టడానికి, అందమైన ఆకర్షణీయమైన, ప్రత్యేకమైన బొమ్మల బ్యాగులను చూస్తే చిన్నారులే వాళ్ల బొమ్మలన్నింటినీ వీటిలో వేసేస్తారు. మరి ఆ బ్యాగులను మీరూ చూసేయండి.









# నిత్యాగ్నిహోత్రం

**హోమం, యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాట కలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞయాగాదులు, హోమాలు నిర్వహించ డం చాలా తక్కువై పోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినా ల్లోనే చేయడం చూస్తు న్నాము. హోమాలు, యజ్ఞయాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిడు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అనా ర్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞయాగాదులు చేసినదానితో సగం పుణ్య కార్థం, అందుకే ‘అన్నం పరబ్రహ్మస్వరూ పం’ అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూటకాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించినట్లే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞయాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లూ ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిధులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞయాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శూచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు. ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్ఠ సమయాల్లో చేయరాదు. చేసినప్ప టికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. అయితే ఇప్పుడూ పరిస్థితుల్లో నూటికి అరవై నుండి డబ్బై శాతం మందికి వంట చేయడం తప్పడంలేదు. ఇప్పటికీ ఉమ్మడి కుటుంబాల్లో పెద్దవారు బహిష్ఠ వచ్చిన స్త్రీలను వంట చేయనివ్వరు. అలా చేయడం కాస్త యిబ్బందిగానే ఉంటుంది. కానీ ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదా యాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారత దేశంలో హిందూ మతానకి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేరితత్వన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑

ఆధ్యాత్మికం

# ఇది చర్మానికి రక్షణ కవచం..




చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం.. **టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవి యాడ్స్ లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కీ సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని ఆస్ట్రేలియాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీ ఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది. ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్ల సూచనల్ని పాటించాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లుప్రపంచమంతా ఉన్నారు. ❑

పిల్లలు పాఠాలు నేర్చు కోవడంలో వెనుకబడతే ప్రత్యేక తరగతుల్లో చేర్పిస్తాం. ఒకవేళ అక్కడా అర్థం కావడం లేదంటే.. ట్యూషన్లు, పెట్టిస్తాం. మరి హోం వర్క్‌లూ, ప్రాజెక్టులూ, అసైన్‌మెంట్‌ల పరిస్థితో అని అడిగితే.. అమ్మో అది మాత్రం మాకు పెద్ద సమస్యే అనే తల్లిదండ్రులే ఎక్కువ. ఇక ఈ ఇబ్బంది మీకు అక్కర్లేదు, మేం అవన్నీ చేయిస్తా అంటున్నారు హోంవర్క్ ట్యూటర్లు. ఒక్కో సబ్జెక్టుకీ ఒక్కో ట్యూటర్ ఉండటం తెలి సిందే.. కానీ ఇలా హోంప్రాజెక్టు వర్కులూ చేయించే ట్యూటర్లు ఎవరో తెలుసుకుందాం.

# మీ పిల్లల హోంవర్క్ మేం చేయిస్తాం..

వెకటి రోజుల్లో పిల్లల చదువులకు సంబంధించి ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా, తల్లిదండ్రుల పాత్ర తక్కువగా ఉండేది. కానీ ఇప్పటి పరిస్థితి వేరు. మార్కులకూ, ర్యాంకులకూ ప్రాధాన్యం పెరగడంతో, ఇప్పుడు అందరూ తమ పిల్లలకు కెజి నుంచే ఐఐటి చదువులకు పునాదులు వేయాలను కుంటూన్నరు. ఎంత కష్టమైనా సరే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. మరో వైపు బడికెళ్లిన పిల్లలు అక్కడ ఏం నేర్చుకుంటున్నారో తెలియదు కానీ.. ఇళ్లకు మాత్రం ప్రాజెక్టులంటూ..



వర్క్‌షీట్లంటూ బోలెడు హోం వర్క్‌ను వెంట తెస్తున్నారు. ఇక, స్కూళ్లేమో రోజుకో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. దాంతో ఇపల్లల రైస్‌డే, రోజ్‌డే, మిల్క్‌డే, హ్యాండ్‌లూమ్ డే, గ్రాండ్‌పేరెంట్స్ డే.. అంటూ ప్రత్యేక దినోత్స వాలెన్నో జరిపే సైకుంటు న్నారు. టీచర్లేమో సంబరాలతో సరిపెట్టకుండా ఆయా అంశాల ప్రత్యేకత˘లూ తెలిపే వివిధ ప్రాజెక్టులను హోం వర్క్‌గా ఇచ్చేస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ.. సాదాసీతా చదువులు చదివిన కొందరు పేరెంట్స్ ఈ అసైన్‌మెంట్లను ఏదోలా పూర్తి చేయించాలనుకున్నా, సామర్థ్యం చాలక తంటాలు పడితే, ఉద్యోగస్తులైన తల్లిదండ్రులేమో ఇవన్నీ చేయించే తీరిక మాకెక్కడిది అని వాపోతున్నారు. పాఠాలైతే ఏదోలా చెప్పి చదివించొచ్చు. కానీ, రోజూ ఇలా చిన్నారులతో హోంవర్క్ చేయించడం మాత్రం కష్టమే. అందులోనూ కాస్త పెద్ద క్లాసు పిల్లలతో చేయంచడం మరింత ఇబ్బంది. ఆ హోంవర్క్‌లూ, ప్రాజెక్టులూ సరిగా చేయకపోతేనేమో మార్కులతో పాటు అవార్డులూ, రివార్డులూ కోల్పోవాల్సి రావొచ్చు. అందుకే తల్లిదండ్రులకు ఈ విషయంలో అంత దిగులు. ఈ ఇబ్బందులను గుర్తించిన బ్యూటర్ సంస్థలు. హోంవర్క్ చేయించేందుకు కూడా ఇప్పుడు ట్యూటర్లను ఇంటికి పంపిస్తు న్నాయి. టీచరాన్, లెర్న్ పిక్, ఆర్బన్‌ప్రొ, సూపర్ ప్రొప్, హోం శిక్ష వంటి సంస్థలన్నీ ఈ తరహా సేవలు అందిస్తునత్నవే. వీటిల్లో కొన్ని హోంవర్క్ చేయంచడంతోపాటు, ప్రాజెక్టులనూ, వర్క్‌షీట్లనూ కూడా సృజనాత్మకంగా నేర్చుకోగలగడంతోపాటు తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తప్పుతోంది. అందుకే ఈ ట్యూటర్లకు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోంది. ❑



# నీకునచ్చిన కారు ఎంచుకో 'బంగారు' తల్లీ

## ఆర్చర్ శీతల్‌దేవికి ఆనంద్ మహీంద్ర ఆఫర్

**ముంబాయి:** ప్రతిభనుగుర్తించడంతో మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహేంద్ర ముందుంటారు. గతంలో ఆయన పలుసార్లు క్రీడాకారులు, సామాన్యుల్లో ప్రతిభను గుర్తించి బహుమానాలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ముగిసిన పారా ఆసియాక్రీడల్లో తనదైన ప్రతిభతో సత్తాచాటిన అర్చర్ శీతల్‌దేవికి సైతం ప్రత్యేక కారును బహుకరిస్తామని మాటిచ్చారు. తమకంపెనీ అందిస్తున్న కార్లలో దేన్నైనా ఎంచుకోమని చెప్పారు.దాన్ని ఆమె ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా శీతల్‌దేవీ పారా ఆసియా క్రీడలు అర్చరీలో పలువిభాగాల్లో భారత్‌కు మూడు పతకాలు (2స్వర్ణం, 1రజతం ) సాధించి పెట్టింది. ఆమె స్ఫూర్తి, ప్రతిభకు మంత్రముగ్దుడైన ఆనంద్ మహీంద్ర ప్రశంసలు కురిపిస్తూ ..శీతల్ జీవిత కథను చెప్పే ఒక ప్రత్యేక వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశాడు. ఆమె ప్రతిఒక్కరికీ ఒక టీచర్ అని వ్యాఖ్యానించాడు. ఇకపై తాను చిన్నచిన్న సమస్యలపై ఫిర్యాదు చేయబోనని.. పరోక్షంగా ఆమెకు ఉన్న అవరోధాల ముందు మనసమస్యలు చాలా చిన్నవని చెప్పకనే చెప్పారు. వాటన్నింటినీ సునాయసంగా అధిగమించి పతకాలు నెగ్గిన తీరుకి ఆయన మంత్ర ముగ్దులయ్యారు.

## ఆ ముగ్గురు బ్యాట్స్‌మెన్ నాకిష్టం

### పరిస్థితులకు అనుగుణంగా రాణిస్తారు: బాబర్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌కు ప్రస్తుత తరం క్రికెటర్లలో ముగ్గురు బ్యాట్స్ మెన్స్ అంటే ఇష్టమట. వారిలో ఇద్దరు భారతస్టార్లే కావడం గమనార్హం. మరొకరు కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అని బాబర్ అజామ్ వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై పోరాడి ఓడినపాక్‌సెమీస్ అవకాశాలను దాదాపు చేజార్చుకుంది. దీంతోబాబర్ అజామ్‌పై విమర్శలు తీవ్రంగా వచ్చాయి. తాజాగా బాబర్ మాట్లాడిన వీడియోను స్టార్‌స్పోర్ట్స్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు చేసింది. విరాట్,రోహిత్, కేన్ బ్యాటింగ్‌ను ఇష్టపడటానికి కారణం ఉందని బాబర్ తెలిపాడు. "ప్రస్తుతం ప్రంచక క్రికెటర్లలో ముగ్గురు బ్యాటర్లు నాఫేవరేట్. విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ, కేన్ విలియమ్సన్ , ఎందుకంటే వారి ఆటతీరు ఆస్థాయిలో ఉంటుంది. వీరు టాప్‌ప్లేయర్లు. పరిస్థితులను అంచనా వేసి ఆడటంతో వీరి తర్వాతే ఎవరైనా అనేది నాఅభిప్రాయం. వారి ఆటను ఆరాధిస్తా. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ పరుగులు ఎలా చేయడమనేది వారి ఆటను చూస్తే చాలు. కష్టాల్లో నుంచి జట్టును బయటపడేయగలన్న ధైర్యం వస్తుంది. నేను కూడా ఇలాంటి విషయాలను వారి నుంచి నేర్చుకుంటా "అని బాబర్ వ్యాఖ్యానించారు.

### ఇంగ్లండ్‌పై ఇండియా

# సూపర్ విక్టరీ



## సెమీస్ బెర్తు ఖాయం!

**లక్నో:** నిన్నటిదాకా ఓ లెక్క, ఇవాళ మరో లెక్క. ప్రపంచకప్ టోర్నీలో టీమిండియా వరుసగా అయిదు విజయాలు సాధించినా ఎక్కడో ఏదో అనుమానం. గెలిచిన అయిదు మ్యాచ్‌లలోనూ ఛేజింగ్‌లే. మరి ఫస్ట్ బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఏంటి పరిస్థితి అని. కానీ ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల ప్రదర్శనతో అనుమానాలన్నీ పటాపంచలు అయ్యాయి. లక్నో వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సత్తా చాటింది. వంద పరుగుల తేడాతో గెలుపొంది టోర్నీలో వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేసుకుంది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌట్ అయింది. మరోవైపు ఈ విజయంతో టీమిండియా సెమీస్ బెర్తు దాదాపుగా ఖాయంకాగా టోర్నీలో అయిదో ఓటమిని చవిచూసిన ఇంగ్లండ్ సెమీస్ అవకాశాలు దాదాపుగా మూసుకుపోయాయి. ఈ మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో టోర్నమెంట్‌లో తొలిసారి ఫస్టు బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి229 పరుగులు చేయగలిగింది. బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్ మీద టీమిండియా బ్యాటర్లు తడబడ్డారు. రోహిత్ శర్మ (87), సూర్యకుమార్ యాదవ్ (49) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. శుభ్‌మన్‌గిల్ 9 పరుగులు చేయగా, కోహ్లి డకౌట్ అయ్యాడు. అయ్యర్ నాలుగు పరుగులకే వెనుదిరిగాడు. ఈ సమయంలో రాహుల్‌తో కలిసి రోహిత్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సెంచరీకి కాస్త దూరంలో రోహిత్ శర్మ (87) అవుటైనప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ (49), బుమ్రా (16) పోరాడటంతో టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 229 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లీ 3 వికెట్లు, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

230 పరుగుల స్వల్ప లక్ష్యం, ఎదురుగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ పైపెచ్చు ఎనిమిదో నవంబర్ వరకూ బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉన్న జట్టు. దీంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియాకు తొలిదెబ్బ తప్పదా అని ఇండియన్ ఫ్యాన్స్ భయపడిన సమయం అది. భారత అభిమానులు భయపడినట్లుగానే ఇంగ్లండ్‌కు అదిరే ఆరంభం లభించింది. ఇద్దరు ఓపెనర్లు జోరు ప్రదర్శించడంతో 5 ఓవర్లలోపే ఇంగ్లండ్ స్కోరు బోర్డులో 30 పరుగులు వచ్చి చేరాయి. కానీ ఆ తర్వాతే అసలు మజా ప్రారంభమైంది. ఓ చక్కటి డెలివరితో మలన్‌ను (16) బౌల్డ్ చేసిన పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా ఆ తర్వాతి బంతికే జో రూట్‌ను (0) ఎల్బీడబ్ల్యు చేసి ఇంగ్లండ్‌కు డబుల్ షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత భారతల బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్‌కు పరుగులు చేయడం కష్టంగా మారింది. ఇక సీన్లోకి షమీ ఎంటరయ్యాక ఇంగ్లండ్ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఎనిమిదో ఓవర్లో ఓ చక్కటి డెలివరీతో డేంజరస్ బెన్ స్టోక్స్‌ను (0) క్లీన్ బౌల్డ్ చేసిన షమీ ఆ తర్వాతి ఓవర్లో బెయిర్‌స్టోను (14) కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో 39 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. అయితే ఆ తర్వాత ఏడు ఓవర్లపాటు ఇంగ్లండ్ బ్యాటర్లు వికెట్ల పతనాన్ని అడ్డుకోగలిగారు. కానీ ఇన్నింగ్స్ 16 ఓవర్లో కుల్‌దీప్ యాదవ్ వేసిన ఓ సూపర్ డెలివరీకి కెప్టెన్ జోస్ బట్లర్ (10) క్లీన్ బౌల్డ్ కావడంతో 52 పరుగులకే ఇంగ్లండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత లివింగ్ స్టోన్ (27), మెయిన్ అలీ (15) పోరాడినా భారత బౌలర్లు పట్టువిడువలేదు. 23వ ఓవర్లో మరోసారి బౌలింగ్‌కు వచ్చిన షమీ మెయిన్ అలీని అవుట్ చేయడంతో ఇంగ్లండ్ ఓటమి దాదాపుగా ఖాయమైపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ బ్యాటర్లు పోరాడినప్పటికీ అది ఓటమి అంతరాన్ని తగ్గించేందుకు ఉపయోగపడింది. 34.5 ఓవర్లలో ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో మహ్మద్ షమీ సూపర్ స్పెల్‌తో ఇంగ్లండ్ వెన్ను విరిచాడు. షమీ 22 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా 3, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# నేను వందశాతం కివీస్ ఆటగాడినే..



## కానీ భారతీయ వారసత్వం పట్ల గర్వపడుతున్నా

### న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర

**న్యూఢిల్లీ :** భారత మూలాలు కలిగిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. తాజాగా వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించాడు. ఈమ్యాచ్‌లో అసీస్‌చేతిలో కివీస్‌త్రుటిలో ఓడినా ..రచిన్ ఆటతీరు మాత్రం ఆకట్టుకుంది. సచిన్, రాహుల్ ద్రవిడ్ ఆటతీరు లక్షణాలను అందిపుచ్చుకుని మరీ చెలరేగుతున్నాడు. ఈవరల్డ్‌కప్‌లో రెండు సెంచరీలు చేసి జోరుమీదున్నాడు. అసీస్‌తో మ్యాచ్ అనంతరం ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో రచిన్ మాట్లాడాడు. భారత మూలాలు కలిగి కివీస్ తరపున భారీ టోర్నీలో ఆడేటప్పుడు తీవ్ర ఒత్తిడికి గురి కావడం సహజమేనని వ్యాఖ్యానించారు. అయితే,కీలక ఇన్నింగ్స్‌లు ఆడటం మరింత గర్వకారణంగానూ ఉందన్నారు. "భారత్‌లో ఆడేటప్పుడు ఒత్తిడి గురించి ఇప్పటికే చాలాసార్లు నన్ను అడిగారు. నేనుకూడా సమాధానం ఇచ్చా. మరోసారి చెబుతున్నా నేను వందశాతం కివీస్ ఆటగాడినే..అయితే నాభారతీయ వారసత్వం పట్ల గర్వంగానూ ఉంది. నాతల్లిదండ్రులు పుట్టిపెరిగిన దేశం. కుటుంబసభ్యులు సైతం ఉన్న భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్‌లో ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం మరింత ఆనందంగా ఉంది. ఇక ఆటతీరు విషయానికివస్తే ..భారత్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. గతంలో నేను ఇక్కడ పర్యటించినప్పుడు గొప్ప ప్రదర్శన చేయలేదు. ఎంతో మెరుగుపడేందుకు తీవ్రంగా ప్రయత్నించా. ఇప్పుడది ఈటోర్నీలో సాయపడుతుంది. ధర్మశాలలో అభిమానుల మద్దతు అద్భుతంగా ఉంది. భారత్‌లో ఎక్కడ ఆడినా ఫ్యాన్స్ ఉత్సాహపరుస్తున్న తీరు బాగుంది. మైదానంలో అభిమానుల అరుపులు, సందడి ఎప్పుడూ బాగుంటాయి. క్రికెట్ ఆడేవారికి స్టేడియంలో మనపేరును ఫ్యాన్స్ హోరెత్తిస్తుంటే కలిగే అనుభూతి ఆస్వాధించడం ఒక అద్భుతం "అని రచిన్ రవిచంద్ర వెల్లడించారు.

# ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధభయాలు ఉన్నా, ఇతర మిడిల్ ఈస్ట్ దేశాల జోక్యం చేసుకోనంత వరకు




మార్కెట్లపై పెద్దగా ప్రభావం ఉండదు. యుద్ధానికి సంబంధించి వేరే దేశాలు నిర్ణయాలు తీసుకున్నా, వాటి విధానాలు మార్చుకున్నా మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికే చమురు ధరలు పెరిగాయి. రూపాయితో పోలిస్తే డాలర్ ఇంకా బలపడుతుంది. దాంతో ఆర్‌బిఐ విదేశీ రిజర్వ్‌లను విక్రయించి రూపాయి ఇంకా పడిపోకుండా చేసే వీలుంది. కానీ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరింత ప్రమాదం పొంచి ఉంటుంది. యుఎస్ ట్రేజరీలు అనిశ్చితిలో ఉన్నాయి. భవిష్యత్తులో మార్కెట్ సంక్షోభానికి సంబంధించి పెట్టుబడిదారులు ఎలా స్పందిస్తారనే అంశాన్ని గమనించాలి.

ఇటీవల ఫెడ్‌చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యల ద్వారా అమెరికాలో రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందని స్పష్టం అవుతుంది. అమెరికా వడ్డీరేట్లు పెంచడంతో ఇన్వెస్టర్లు తమ సొమ్మును భద్రంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నారు. దాంతో దేశీయ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలి పోయే అవకాశం ఉంది. అయితే కేంద్రం అదిస్తున్న ప్రయోజనాల మూలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కావడంతో తాత్కాలికంగా కొంత ఒడుదుడుకులు నెలకున్నా దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుంది. గత వారం మార్కెట్లు పతనం తర్వాత ఓవర్‌సోల్డ్ జోన్ లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న జోన్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంది. కానీ అంతర్జాతీయ అనిశ్చితులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అది నిత్యం మారుతూ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థను మరింత తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దాంతో మార్కెట్లు ఒడుదుడుకులకు లోనవుతుంటాయి. పెట్టుబడిదారులు తమ నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఫండమెంటల్స్‌పై దృష్టిపెట్టాలి. మార్కెట్ కదలికలను అంచనా వేయడానికి బదులుగా ప్రాథమికంగా బలమైన కంపెనీలను విశ్లేషించాలి. మంచి ఫండమెంటల్ కంపెనీలను ప్రతి మార్కెట్ డిప్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుంది.


## ఐపిఒలతో రూ.15వేల కోట్లు సమీకరించే సంస్థలివే..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరులో దాదాపు 12 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రానున్నాయి. వీటి ద్వారా వచ్చే నెల రోజుల్లో దాదాపు రూ.15వేల కోట్ల సమీకరణకు సిద్ధమవుతున్నాయి. ఈ రూ.15వేల కోట్లు సమీకరించే వీలుంది. రూ.19వేల కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తో న్న సెల్లో వరల్డ్ ఐపిఒ అక్టోబరు 30న ప్రారంభమైన నవంబర్ 1 వరకు కొనసాగ నుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.617-648 గా నిర్ణయించింది. మరో వైపు ఇప్పటికే ప్రారంభమైన బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ అక్టోబరు 27 వరకు కొనసాగుతోంది. ఈ కంపెనీ రూ.840 కోట్లు సమీకరించనుంది. చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్న లోని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపిఒకు రానుంది. రూ.1,200 కోట్ల సమీకరణ లక్ష్యంతో ప్రోటీన్ ఇగవ్ టెక్, 000 కోట్ల రూపాయల సమీకరణ కోసం ఎఎస్‌కు ఆటో మోటావ్ కూడా నవంబర్‌లోనే ఐపిఒకి

డజన్ కంపెనీల్లో ఇప్పటికే బ్లూ జెట్ హెల్త్ కేర్ ఐపిఒ ప్రారంభం అయింది. సెల్లో వరల్డ్ ఇష్యూతేదీలను ప్రకటించింది. టాటా టెక్నాలజీస్, మామాఎర్త్, ఎఎస్‌కె ఆటోమెటివ్, ప్రోటీన్ ఈగవ్ టెక్, ఫెడ్‌బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇఎస్‌ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్, క్రెడో (బ్రాండ్స్ మార్కెటింగ్ పబ్లిక్ ఆఫర్లు నవంబరులో రానున్నాయి. వీటితో మొత్తం దాదాపు టాటా టెక్నాలజీస్ ఐపిఒ నవంబర్ రెండు లేదా మూడో వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 20యేళ్ల లో టాటా గ్రూప్ నుంచి వస్తున్న తొలి ఐపిఒ ఇది. దీని ఒక్కో షేరు ధరల శ్రేణి రూ.400 నుంచి రూ.500 మధ్య ఉండొచ్చని మార్కెట్ నిపుణుల అంచనా. చివరగా 2004లో టాటా సంస్థల నుంచి టిసిఎస్ ఐపిఒగా వచ్చింది. హోనాస కన్జూమర్ (మామాఎర్త్ మాతృసంస్థ) పబ్లిక్ ఇష్యూకు త్వరలో రాబోతోంది. ఈ యేడాది ఇప్పటి వరకు ఐపిఒకు వచ్చిన 36 కంపెనీలు దాదాపు రూ.28,330 కోట్లు సమీకరించాయి. ఫెడరల్ బ్యాంకు ఆధ్వర్యం రానున్నాయి. వచ్చే నెలలోనే 1400 కోట్ల రూపాయల సమీకరణ లక్ష్యంతో ఆ సంస్థ పబ్లిక్ ఇష్యూకి సిద్ధమవుతుంది. రూ.750 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు మరో 70.3 మిలియన్ల షేర్లు ఒఎఫ్ఎస్ కొంత జారీ చేయనున్నారు. గతేడాది మొత్తం 40 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. ఫలితంగా రూ.59 వేల కోట్ల నిధులు కూడగట్టాయి.

## ఈక్విటీలో పెట్టుబడులు సురక్షితమే!

**ముంబై, అక్టోబరు 29:** ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం కారణంగా పెట్టుబడిదారులు అయోమయంలో పడిపోయారు. బిఎస్ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ ఆరు వరుస సెషన్‌ల పతనం తర్వాత 3వేల పాయింట్లకుపైగా క్రాష్ అయింది. పెట్టుబడిదారులు ముఖ్యంగా 2020లో కొవిడ్-పతనం నుంచి మార్కెట్లు కోలుకున్న తర్వాత పెట్టుబడులు పెట్టడం ప్రారంభించిన వారు భయాందోళనలకు గురవుతున్నారు. మార్చి 2023, సెప్టెంబరు 2023 మధ్య ఈక్విటీ మార్కెట్ వేగవంతమైన వృద్ధిని సాధించింది. ప్రధానంగా స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్‌లలో ర్యాలీ కనిపించింది. ద్రవ్యోల్బణం, ఇటీవలి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల పరిస్థితుల కారణంగా మార్కెట్లో ఒడుదుడుకులు కొనసాగుతున్నాయి. 'ఈ ప్రపంచ స్థూల ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ, ఆదాయాల వృద్ధి స్థితిస్థాపకతను ప్రదర్శిస్తుందని భావిస్తున్నారు. గృహ నిర్మాణ రంగంలో పెరిగిన పెట్టుబడులు, బలమైన కార్పొరేట్, బ్యాంకు బ్యాలెన్స్ షీట్లు, సేవ మరియు తయారీ ఎగుమతులకు కొత్త అవకాశాలు, గ్రామీణఆర్థిక వ్యవస్థ



లో సంభావ్య మెరుగుదల ఉంది' అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. బహుశా ఈ క్లిష్ట వాతావరణం మరో రెండు-మూడు నెలల పాటు కొనసాగవచ్చు. ధర సవరణ చాలాకాలం పాటు ఉంటుందని నేను అనుకోను. అందువల్ల ఈ కాలంలో మీ పెట్టుబడులను అస్థిరపరచండి' అని నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్‌లోని సిఐఒ- ఈక్విటీ, శైలేష్ రాజ్ భాన్ అన్నారు. మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో నిర్ణీత మొత్తాన్ని క్రమ వ్యవధిలో పెట్టుబడి పెట్టగల సిప్‌లు, గత మూడు సంవత్సరాలలో భారతీయ మార్కెట్ల స్థితిస్థాపకతకు కీలకమైన కారణాలలో ఒకటిగా మారాయన్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం, సిప్‌ల ద్వారా పెట్టుబడి సెప్టెంబరు 2023లో మొదటిసారిగా రూ.16వేల కోట్ల మార్కును దాటింది. ప్రస్తుతం మార్కెట్లు సవాళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో ఈక్విటీలో పెట్టుబడులు తగ్గే అవకాశం ఉంది.

## దీపావళికి గంట ముహురత్ ట్రేడింగ్..

**ముంబై, అక్టోబరు 29:** ప్రతి యేడాది మాదిరిగానే దీపావళికి కేవలం గంట పాటు నిర్వహించేందుకు దేశీయ స్టాక్ మార్కెట్లు సిద్దమవుతున్నాయి. దీనిని ప్రత్యేకంగా ముహురత్ ట్రేడింగ్ అని పిలుస్తారు. ఈ ముహురత్ ట్రేడింగ్ సమయంలో ట్రేడింగ్ పెట్టుబడిదారులకు శ్రేయస్సును తెస్తుందని అనేకమంది నమ్ముతారు. ఈ సీజన్‌లో వ్యాపారం చేయడం వల్ల యేడాది పొడవునా లాభాలు వస్తాయని అనేక మందిట్రేడర్లు నమ్ముతారు. ఈ క్రమంలో నవంబరు 12న దీపావళి సందర్భంగా బిఎస్ఇ, ఎన్ఎస్ఇ స్టాక్‌మార్కెట్‌లో ప్రత్యేకంగా ఒక గంట 'ముహురత్ ట్రేడింగ్' సెషన్‌ను నిర్వహిస్తాయి. కేవలం గంట పాటు నిర్వహించే ముహురత్ ట్రేడింగ్ సెషన్ సాయంత్రం 6 గంటల నుంచి 7.15 గంటల వరకు మాత్రమే జరుగుతుందని స్టాక్ ఎక్ఛేంజీలు అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో 15 నిమిషాల ప్రీ-ట్రేడింగ్ సెషన్ కూడా ఉంటుంది. హిందూ కేలండర్ సంవత్సరం దీపావళి నుంచి ప్రారంభమవుతుంది. దీనిని సంవత్ అని పిలుస్తారు. ఏదైనా కొత్తగా ప్రారంభించేందుకు దీపావళి సరైన సమయమని మార్కెట్‌విశ్లేషకులు చెబుతుంటారు. దీపావళి బలిప్రతిపాదసందర్భంగా నవంబరు 14న స్టాక్‌మార్కెట్లు మూసివేయబడతాయి. గతేడాది ముహూర్తపు ట్రేడింగ్‌లో మార్కెట్ 26 అక్టోబరు 2022న నిర్వహించబడింది. ఈ ప్రత్యేక ట్రేడింగ్‌లో పెరుగుదలతో ముగిసాయి.


## వాణిజ్యం

## ఖరీఫ్‌లో తగ్గిన బియ్యం ఉత్పత్తి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో దేశంలో బియ్యం ఉత్పత్తి గత యేడాది కంటే 3.79 శాతం తగ్గి 106.31 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఇది గత యేడాది ఇదే సీజన్‌లో 110.5 మిలియన్ టన్నులుగా ఉంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా ముందస్తు అంచనాల ప్రకారం, ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న ఉత్పత్తి 22.48 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గతేడాది 23.6 మిలియన్ టన్నులుగా నమోదైంది. పప్పు ధాన్యాలు, తుర్రు ఉత్పత్తి 3.42 మిలియన్ టన్నులకు పెరుగుతుందని, నూనె గింజల ఉత్పత్తి 26.15 మిలియన్ టన్నుల నుంచి 21.53 మిలియన్ టన్నులకు తగ్గుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. వాణిజ్య పంటల విషయానికి వస్తే చెరకు ఉత్పత్తి గత యేడాదితో పోలిస్తే తగ్గనుంది. ఇది 490.53 మిలియన్ టన్నుల నుంచి 434.7 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా. అలాగే పత్తి ఉత్పత్తి 33.6 మిలియన్ బేళ్ల నుంచి 31.65 మిలియన్ బేళ్లకు, జనపనార 9.39 మిలియన్ బేళ్ల నుంచి 9.19 మిలియన్ బేళ్లకు తగ్గుతుందని అంచనా వేశారు. గత యేడాది ఖరీఫ్ సీజన్‌లో ఆహార్ ధాన్యాల మొత్తం ఉత్పత్తి 155.7 మిలియన్ టన్నులు కాగా, ఈ సారి అది 148.56 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

## బిఒబి 'లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్'

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా బిఒబి లైట్ సేవింగ్స్ అకౌంట్ పేరిట లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ను తీసుకొచ్చింది. బిఒబి పండుగ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ అకౌంట్‌ను ప్రకటించింది. మినిమమ్ బ్యాలెన్స్ అవసరం లేకుండానే ఈ ఖాతాతో బ్యాంకింగ్ సేవలను ఆనందించొచ్చని బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ అకౌంట్‌తో పాటు కస్టమర్లు లైఫ్‌టైమ్ ఉచిత రూపే ప్లాటినమ్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. దీనికి త్రైమాసికంలో సగటు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలి. అలాగే అర్హత ఆధారంగా లైఫ్‌టైమ్ ఫ్రీ క్రెడిట్ కార్డును కూడా జారీచేస్తారు. ఇప్పటికే వివిధ కన్జ్యూమర్ బ్రాండ్లతో ఒప్పందం చేసుకున్న బ్యాంకు ఆఫ్ బరోడా ఈ యేడాది డిసెంబరు 31 వరకు వివిధ బ్రాండ్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్, క్రోమా, మేక్ మై ట్రిప్, అమెజాన్, బుక్ మై షో, మింత్రా, స్విగ్గీ, జొమాటోలో కొనుగోళ్లపై స్పెషల్ ఆఫర్లు లభిస్తాయని బ్యాంకు ఆఫ్ బరోడా ఓ ప్రకటనలో తెలిపింది. ఇది లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ అకౌంట్ 10 యేళ్ల పైబడిన వారు మొదలుకొని భారతీయ పౌరులెవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. ఫ్రీ రూపే ప్లాటినమ్ డెబిట్‌కార్డు అందిస్తారు.



## డీఫాల్ట్ సెర్చింజన్‌కు 28 బిలియన్ డాలర్లు ఖర్చు

**ముంబై, అక్టోబరు 29:** సెర్చింజన్ మార్కెట్లో గూగుల్ ఆధిపత్యంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇదే విషయంపై యుఎస్ ప్రభుత్వం, గూగుల్ మధ్య యాంటీట్రస్ట్ కేసు కొనసాగుతోంది. తాజాగా జరిగిన ఈ కేసు విచారణలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా మొబైల్స్, వెబ్‌బ్రౌజర్లలో గూగుల్‌ను డీఫాల్ట్ సెర్చింజన్‌గా ఉంచేందుకు 2021లో ఆ సంస్థ పలు కంపెనీలకు 26.30 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు తెలుస్తోంది. ఒక నివేదిక ప్రకారం, డీఫాల్ట్ సెర్చింజన్ స్టేటస్ కోసం గూగుల్ చెల్లింపులు 2014 నుంచి మూడింతలు పెరిగాయని గూగుల్ సెర్చ్ అండ్ అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా ప్రభాకర్ రాఘవన్ ఇదే విషయాన్ని తెలిపారు. సెర్చ్ యాడ్స్ ద్వారా గూగుల్‌కి 2021లో 146.4 బిలియన్ డాలర్లు రెవెన్యూ వచ్చిందని, అందులో ఎక్కువ మొత్తం డీఫాల్ట్ సెట్టింగ్ కోసమే ఖర్చవుతున్నట్లు చెప్పాలంటూ నివేదించింది. అయితే ఈ విచారణ సందర్భంగా ఆదాయ వాటా, ఒప్పందాలు, చట్టబద్ధమైనవిగా గూగుల్ తెలిపింది. సెర్చింగ్, అడ్వటైజింగ్ విభాగంలో పెరిగిపోతున్న పోటీని తట్టుకునేలా పెట్టుబడి పెట్టినట్లు వాదించింది. ప్రజలు డిఫాల్ట్ సెర్చింజన్ పట్ల అసంతృప్తిగా ఉంటే, వారు మరొక సెర్చ్ ప్రొవైడర్ మార్చుకోవచ్చు అని విజ్ఞప్తిచేసింది. అదే సమయంలో ఇలా చెల్లింపులకు సంబంధించిన వివరాలు బహిర్గతం చేయడం వల్ల భవిష్యత్తులో తాము కుదుర్చుకునే కాంట్రాక్టులపై ప్రభావం చూపుతుందని గూగుల్ అభ్యంతరం వ్యక్తం చేయగా, కోర్టు మాత్రం ఆ వివరాలు వెల్లడించాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.